ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ  fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 137 పేజీలు: 10+4 వెల: 8.00

ఇరాన్‌కు జి-7 కూటమి దేశాల హెచ్చరిక

కేంద్రంలోని ఎన్డీయె సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు : ఖర్గే

5లో

# ఇక ప్రక్షాళన మొదలు



- అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించి చర్యలు
- పథకాలు, కట్టడాల అవినీతిపై విచారణ జరుపుతాం
- ప్రతిరోజు ఛాంబర్‌లో సాయంత్రం 6దాకా అందుబాటులో ఉంటా
- సిఎస్, డిజిపితో సిఎం చంద్రబాబు చర్చలు

**విజయవాడ,జూన్15,ప్రభాతవార్త ప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా గత ప్రభుత్వంలో వ్యవహరించిన ఐఎఎస్,ఐపిఎస్ అధికారులపై చర్యలు ఉంటాయని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఏ ఒక్క అధికారిపైన ఉద్దేశ పూర్వక కక్షసాధింపు చర్యల ఉండవన్నారు. ఏ అధికారులపై అభియోగాలు,ఆరోపణలున్న వారిపై విచారణానంతరమే చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నత అధికార యంత్రాంగం ప్రక్షాళన తప్పని సరి అన్నారు.గత ప్రభుత్వంలో వివిధ పథకాలు అమలు, కట్టడాలు విషయంలో జరిగిన అవినీతి. అవకతవకలపై దృష్టి పెడతామన్నారు.ఈ వ్యవహారాల్లో ఉన్నతాధికారుల పాత్రపైన విచారణ జరగాలన్నారు. ఏపీలో పాలనా బాధ్యతలను స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలో పలు ఆరోపణలను ఎదుర్కొన్న ఐఎఎస్,ఐపిఎస్ అధికారులపై దృష్టించారు. పరిపాలనలో ప్రక్షాళన చర్యలు చేపట్టారు.దాదాపు తామే ప్రభుత్వం అన్నట్లుగా వ్యవహరిస్తూ విపక్షాలను అవమాన పరిచిన అధికారులపై ఏ దిశలో చర్యలు తీసుకోవాలనే అంశంపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు కీలక సమాచారం.

శనివారం ఉండవల్లిలోని తన నివాస గృహంలోను శనివారం సిఎం చంద్రబాబు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా,ఇతర సిఎంవో అధికారులతో చంద్రబాబు బేటీ అయ్యారు. ఐఎఎస్.ఐపిఎస్ అధికారుల బదలీలపై కసరత్తు చేపట్టారు. గత ప్రభుత్వంలో నియమ నిబంధనలకు విరుద్దంగ వ్యవహరించిన అధికారుల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసింది. సమర్థులైన అధికారులకు, నిబంధనల ప్రకారం పనిచేసే వారికి కీలకపోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన ఐఎఎస్ అధికారులు ప్రవీణ్ ప్రకాశ్, శశి భూషణ్, అజయ్‌జైన్, వై.శ్రీలక్ష్మి,గోపాలకృష్ణ ద్వివేది, మురళీధర్‌రెడ్డి వంటి వారిని సాధారణ పరిపాలనా విభాగం(జిఏడి)కి రిపోర్టు చేసేలా ఆదేశాలిస్తారని చర్చ జరుగుతుంది. సీనియర్ ఐపిఎస్‌లు రాజేంద్రనాథ్‌రెడ్డి, పీఎస్సార్ ఆంజనేయులు, కొల్లి రఘురామిరెడ్డి,ఎన్.సంజయ్,సునీల్‌కుమార్ వంటి వారిపై బదిలీ వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే ఆలోచనలు కుడా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం.

చంద్రబాబు చేసిన 5 సంతకాలు అమలుపై ప్రణాళికతో, వేగంగా పనిచేయాలని ఉన్నతాధికారులకు సీఎంవో నుంచి ఆదేశాలు వెళ్ళాయి. నిర్ణయం వెలువడిన తరువాత జాప్యం ఉండకూడదని అధికారులకు స్పష్టం చేసారు.తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళనతో పనిమొదలు పెట్టిన చంద్రబాబు అక్కడి కార్యనిర్వాహణాధికారిని తప్పించి ఆ స్థానంలో ఐఎఎస్ అధికారి శ్యామలరావుకు పోస్టింగ్ ఇచ్చారు. అన్ని విభాగాల్లో మార్పులు,చేర్పులకు సిఎం చంద్రబాబు కసరత్తు కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వంలో అతిగా వ్యవహరించిన అధికారులపై ఆయా చట్టాల పరిధిలో చర్యలు తీసుకోవాలని, మిగిలిన వారిని అంతగా ప్రాధా >>2



సమస్యల పరిష్కారానికి

## 'ప్రజా దర్బార్'

మంత్రి లోకేష్ నిర్ణయం

ఉండవల్లి నివాసంలో స్థానికులతో భేటీ

**మంగళగిరి, జూన్ 15,ప్రభాతవార్త :** గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నా సేవా కార్యక్రమాలతో మంగళగిరి ప్రజల మనస్సు గెలిచిన యువనేత నారా లోకేష్ ఇటీవల ఎన్నికల్లో రికార్డుస్థాయి మెజార్టీతో ఘనవిజయం సాధించాక శాసనసభ్యుడిగా సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు.ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పిన లోకేష్...నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు "ప్రజాదర్బార్"ను నిర్వహించారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో యువనేత లోకేష్ స్థానిక ప్రజలను కలుసుకొని వారి సమస్యలు తెలుసుకున్నారు.నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికితెచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని సైతం ఏర్పాటుచేశారు. 2019ఎన్నికల సమయంలో లోకేష్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైఎస్సార్సీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి గతంలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పత్తా లేకుండా పోగా,యువనేత లోకేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ ప్రజలకు చేదోడువాదోడుగా నిలిచారు.సొంత నిధులతో 29సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసి మంగళగిరి ప్రజల మనస్సు గెలిచారు.ప్రజలకు మరింత చేరువగా వెళ్లేందుకు ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు.స్థానికేతర కార్యక్రమాలకు వెళ్లినప్పుడు మినహా ఉండవల్లిలో ఉన్నప్పుడు ప్రతిరోజు ఉదయం లోకేష్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు.ప్రజానేతగా లోకేష్ వేసిన ఈ తొలిఅడుగు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం కానుంది.శనివారం జరిగిన కార్యక్రమంలో మంగళగిరి ప్రజలు పలు సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని లోకేష్ వారికి హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## అమరావతి భూముల్లో ఇంత అరాచకమా?

ఐదేళ్ల విధ్వంసకర పాలనకు ప్రతీక.. ప్రజావేదిక కూల్చివేత

ప్రజల నుంచి నేరుగా వినతులు తీసుకుంటా

దానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నా

రాజధానిలో ప్రజలకు అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అంశాలపై తమ ప్రభుత్వ ఆలోచలనలను వెల్లడించారు. తమ ప్రభుత్వంలో సిఎం, సామాన్య ప్రజలను కలిసేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రజల నుంచి తానే నేరుగా వినతులు తీసుకునేందుకు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ పెద్దలతో చెప్పుకునే అవకాశం కల్పిస్తామని అన్నారు. దీని కోసం ఏ పద్ధతి అనుసరించారు?... ఎలా చేయాలి? అనే విషయాన్ని చర్చిస్తున్నామని సిఎం అన్నారు. సచివాలయంలోనే వినతులు స్వీకరణ కార్యక్రమం పెట్టవచ్చా? లేక ప్రజా వినతుల స్వీకరణకు మరేదైనా వేదికను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.వినతులు స్వీకరించే ప్రాంతంలో కనీస సౌకర్యాలు ఉంటేనే అక్కడికి సమస్యలపై వచ్చే వారికి ఇబ్బంది లేకుండా ఉంటుందని చంద్రబాబు తెలిపారు. నాడు ఉన్న ప్రజావేదిక ఉండి ఉంటే వినతులు స్వీకరణకు అనువుగా ఉంటుందన్నారు. కానీ గత ప్రభుత్వం ప్రజా వేదికను కూల్చి వేసిందన్నారు. ప్రజావేదిక ప్రాంతాన్ని ఏం చేశారని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ బాగా పెరుగుతోందని అన్నారు. ఇకపై రానున్న రోజుల్లో రాష్ట్ర సచివాలయంలో రాజధాని ప్రాంతంలో యాక్టివిటీ ప్రారంభానికి చర్యలు తీసుకుంటామన్నారు.

## నాకు నచ్చిన శాఖలే..

అవి జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణమైన మంత్రిత్వ శాఖలే

రాష్ట్ర ప్రజలకు మేలైన సేవలు అందించే భాగ్యం కలిగింది

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, మంచినీటి సౌకర్యంపై దృష్టి పెడతా: డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్15, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా తనకు మంత్రిత్వశాఖలు లభించాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఇందుకు తాను సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు.మొదటి నుంచి గ్రామీణ స్థాయి ప్రజలతో సన్నిహితంగా ఉండాలని,క్షేత్ర స్థాయిలో అభివృద్ధి సాధించే దిశలో వ్యవహరించాలని ఆశించినట్లు తెలిపారు.శనివారం జనసేన రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తనకు కేటాయించిన మంత్రిత్వశాఖల పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నానన్నారు.

తనకు కేటాయించే శాఖలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.మంత్రిగా ప్రజల దగ్గరగా వెళ్లి సేవలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. ఉపాధి హామీ నిధుల సద్వినియోగం,గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారస్తానని పవన్ వెల్లడించారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు మంచినీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రీన్ ఎనర్జీని ఉపయోగించుకునేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. అటవీ సంపదను కాపాడి,పచ్చదనాన్ని పెంచుతామని చెప్పారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.

తీర ప్రాంతాల్లో మడ అడవుల సంరక్షణకు ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్‌కు ప్రజా ప్రయోజన శాఖల బాధ్యతలు అప్పగించడం పట్ల డిప్యూటీ సిఎం పవన్ సంతృప్తి వ్యక్తం చేస్తామన్నారు. చలనచిత్ర రంగానికి రాష్ట్రంలో స్నేహపూరిత వాతావరణం నెలకొల్పుతామని వివరించారు.సిని పరిశ్రమకు కావాల్సి న మౌలిక వసతులను కల్పించడంతో పాటు, ఆ రంగంలో యువత ఉపాధి అవకాశాలు దక్కేలా చూస్తానని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హామీని ఇచ్చారు.విశాఖ ఎజెన్సీలో



మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.మంచి నీటి కొరత ఎక్కడా లేకుండా చర్యలు తీసుకుటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు.గ్రామీణ రహదారి వ్యవస్థకు మహార్దశను కల్పిస్తామన్నారు.

## సిఎంఒలోకి రాజమౌళి, కార్తికేయ మిశ్రా!

వారిద్దరిని పంపాలని కేంద్రానికి రాష్ట్రం లేఖ

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఒ)లోకి సీనియర్ ఐఎఎస్ అధికారులు ఎ.వి.రాజమౌళి, కార్తికేయ మిశ్రాలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎ.వి.రాజమౌళి 2003 బ్యాచ్ ఉత్తర ప్రదేశ్ క్యాడర్ ఐఎఎస్ అధికారి.ఉత్తర్‌ప్రదేశ్ హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇంటర్‌స్టేట్ క్యాడర్ డిప్యుటేషన్‌పై ఆయన్ను ఎపికి పంపించాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కార్తికేయ మిశ్రా 2009 బ్యాచ్ ఎపి క్యాడర్ ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం డిప్యుటేషన్‌పై కేంద్ర ఆర్థిక సేవల శాఖలో డిప్యూటీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన్ను రిలీవ్‌చేసి ఎపికి పంపించాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది.

## పలువురు అధికారుల బదలీలకు రంగం సిద్ధం

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాత్కాలిక బదిలీలు జరిపింది. గత ప్రభుత్వ హయాంలో పలు స్థానాల్లో ఉన్నవారిని మార్చింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున మార్పులు చేసేందుకు సన్నద్ధమయింది. వారం రోజుల్లో జిల్లా కలెక్టర్ల నుంచి సీనియర్ ఐఎఎస్‌ల వరకు స్థాన చలనాలు జరగనున్నాయి. పోలీసు శాఖలోనూ ఐపిఎస్‌ల బదిలీలకు ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. ఐఎఎస్, ఐపిఎస్ లకు >>2

## 'కూటమి' విజయం కార్యకర్తలకు అంకితం

- 20 యేళ్లలో గెలవని సీట్లు కూడా ఈసారి గెలిచాం
- 100 రోజుల్లో అన్నాక్యాంటీన్ల ఏర్పాటు
- ఐదేళ్లుగా మీరు పడ్డ కష్టాలు ఎపుడూ గుర్తుంటాయి
- తరచూ పార్టీ కేంద్రకార్యాలయానికి వస్తా

నాయకులు, కార్యకర్తల టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 'కూటమి' విజయం వెనుక నాయకులు, కార్యకర్తల కష్టం, కృషి ఎంతో ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 20 ఏళ్లలో గెలవని సీట్లు కూడా ఈసారి మనం గెలిచామని అన్నారు. శనివారం సాయంత్రం సిఎం హోదాలో తొలిసారిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేసిన చంద్రబాబుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు చంద్రబాబును కలిసి పలకరించి ఆయనతో ఫొటోలు దిగారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల నుద్దేశించి ధన్యవాదాలు తెలుపుతూ చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

ఈ విజయం కార్యకర్తలకు అంకితం చేస్తున్నానని అన్నారు. 'కూటమి' విజయం సాధారణమైంది కాదని, గాలివాటంగా వచ్చిన గెలుపు కాదన్నారు. ప్రజలు నమ్మకంతో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు. 'కూటమి' 90శాతం స్ట్రైక్‌రేట్‌తో 57 శాతం ఓట్ షేర్‌ను సాధించిందని తెలిపారు. 8 ఉమ్మడి జిల్లాల్లో 'కూటమి' క్లీన్ స్వీప్ చేసిందన్నారు. ఈ విజయం వెనుక నేతలు, కార్యకర్తలు నిలబడినతీరు, ఐదేళ్ల పడ్డకష్టం ఉందని అన్నారు. కార్యర్తలు, నేతలు పోటీ పడి పనిచేయటం వల్లే ఈ ఫలితాలు వచ్చాయని >>2

## రెండున్నరేళ్లలో అమరావతి పూర్తి

\- మంత్రి పి. నారాయణ




**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణ రెండున్నరేళ్లలో పూర్తయ్యేలా చూస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతుల త్యాగాల గొప్పవని..వారికి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం అమరావతి పరిస్థితిని అధ్యయనం చేయడానికి ఓ కమిటీని వేస్తామని,ఆ నివేదిక రావడానికి రెండు, మూడు నెలలు పడుతుందని తెలిపారు. "రాజధాని పరిధిలోని ప్రతి గ్రామంతో నాకు అనుబంధం ఉంది. 34 వేల ఎకరాల్ని కేవలం 58 రోజుల్లో రాజధాని నిర్మాణానికి రైతులు ఇచ్చారు. రూ.9వేల కోట్లు ఖర్చుపెట్టి రహదారుల నిర్మాణం తదితర మౌలిక వసతులు కల్పించాం. ఐఎఎస్‌లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, నాలుగో తరగతి ఉద్యోగుల వసతి భవనాలు..గత టిడిపి ప్రభుత్వంలోనే 70-90% పూర్తయ్యాయి. అభివృద్ధి పనుల్ని వైఎస్సార్సీ ప్రభుత్వం కొనసా >>2

## ఇటలీనుంచి తిరిగి వచ్చిన ప్రధాని

జి-7లో విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, జూన్ 15:** ఇటలీలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరయిన భారత ప్రధాని నరేంద్రమోడీ తన పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీపర్యటనలో జి7 దేశాల ఔట్‌రీచ్ సదస్సుకు హాజరయిన మోడీ వివిధ దేశాధినేతలతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తదితరులతో అనేక అంశాలపై చర్చలుజరిపారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధానిమోడీని ఆహ్వానించడం వేగంగా ఎదుగుతున్న >>2



లోయలో పడిన టెంపో

## లోయలోపడిన టెంపో

14 మంది మృతి, మరికొందరికి గాయాలు

**డెహ్రాడూన్, జూన్ 15:** ప్రయాణీకులను తీసుకువెళుతున్న టెంపోట్రావెలర్ అదుపు తప్పి లోయ దిగువన ఉన్న అలకనందా నదిలో పడిపోవడంతో కనీసం 14 మంది మృతిచెందగా మరో12మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లా రైతోలి గ్రామం వద్ద రిషీకేష్ బద్రీనాథ్ హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అలకనందా నదిలో మినిబస్సు లాంటి ట్రావెలర్ పడిపోవడంతో రాష్ట్ర ఉపద్రవ నివారణ ఫోర్స్, పోలీసులు వెంటనే ఆప్రాంతానికి చేరు >>2

## విజయవాడ-ముంబయి విమానసర్వీసు ప్రారంభం

**గన్నవరం, జూన్ 15, ప్రభాతవార్త :** విజయాడ-ముంబాయి మధ్య ఎయిరిండియా విమానసర్వీసు ప్రారంభమైంది. శనివారం సాయంత్రం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో బందరు యంపి వల్లభనేని బాలశౌరి, విజయవాడ యంపి కేశినేని చిన్నిలు జెండా ఊపి నూతన విమానసర్వీసును ప్రారంభించారు. ఈసందర్భంగా కేకుకోసి వేడుకలు నిర్వహించి, ప్రయాణికులకు బోర్డింగ్‌పాస్‌లు అందచేసారు. 180 సీట్ల సామర్థ్యం కల ఎయిరిండియా విమాన సర్వీసు ప్రతిరోజూ సాయంత్రం 5.45గంటలకు ఇక్కడకు చేరుకుని రాత్రి 7.10 గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి రాత్రి 9గంటలకు ముంబాయి చేరుకుంటుందని విమానశ్రయ అధికారులు తెలిపారు.

ఈసందర్భంగా విమానాశ్రయంలో యంపి బాలశౌరి మీడియాతో మాట్లాడుతూ ఈవిమాన సర్వీసు అందుబాటులోకి రావటం వల్ల వ్యాపారస్తులకు అనువుగా ఉంటుందన్నారు. దేశ ఆర్థికరాజధానికి ఇక్కడి నుండి కేవలం రెండుగంటల్లో చేరుకునే సౌలభ్యం కలుగుతుందన్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావటంతో >>2



శనివారం సచివాలయంలో సిఎం చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రజానీకం

# అందరికి న్యాయం చేస్తా

## -సిఎం చంద్రబాబు

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, బాధ్యతలు స్వీకరించాక మొదటిసారి సిఎం చంద్రబాబునాయుడు టిడిపి కేంద్ర కార్యాలయానికి శనివారం సాయంత్రం విచ్చేశారు. చంద్రబాబుకు పార్టీ నేతుల, కార్యకర్తలు పార్టీ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికారు. తనను కలవటానికి వచ్చిన సామాన్యులతో చంద్రబాబు ఫోటోలు దిగి ఆప్యాయంగా పలకరించారు. సమస్యలపై పలువరు వినతిపత్రాలు అందించారు. వాటిని స్వయంగా తానే స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చంద్రబాబు హామీనిచ్చారు. ప్రజలు నేరుగా తనను కలిసే అవకాశం ఇవ్వాలని, బారికేడ్లు కట్టవద్దని సెక్యూరిటీ సిబ్బందికి సిఎం చంద్రబాబు సూచించారు.. అనంతరం అందుబాటులో ఉన్ననేతలతో సిఎం చంద్రబాబు సమావేశమయ్యారు.. 5 హామీలపై సంతకాలు పెట్టిన అంశంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని నేతలు సిఎంకు వివరించారు. తర్వాత టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బందితో చంద్రబాబు భేటీ అయ్యారు. పార్టీ కార్యాలయంలో విభాగాల వారీగా వారి పనితీరును తెలుసుకుని 5ఏళ్ల ప్రతిపక్షంలో ఉన్న సమయంలో బాగా పనిచేశారని అభినందించారు. నాటి ప్రభుత్వం అరాచకాలను, అక్రమాలను వెలికి తీయడంలో వాటిని ఎక్స్‌పోజ్ చేయడంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణలో పార్టీ కార్యాలయంలో ఉన్న వివిధ విభాగాల పనితీరు మంచి ఫలితాన్ని ఇచ్చిందని ప్రశంసించారు. అయితే విజయంతో పని అయి పోయినట్టుకాదని, మరింత ఎఫెక్టివ్‌గా పనిచేయాలని చంద్రబాబుసూచించారు. పార్టీ పరంగా అందరికీ న్యాయంచేస్తానని, తాను అందుబాటులో ఉంటానని చంద్రబాబు తెలిపారు.

**దివ్యాంగునికి సిఎం చంద్రబాబు రూ.3లక్షల ఆర్థికసాయం**

కడప పట్టణం.. రాజారెడ్డి వీధికి చెందిన కనపర్తి మనోజ్ కుమార్ అనే దివ్యాంగునికి సిఎం చంద్రబాబు రూ.3లక్షల ఆర్థికసాయం ప్రకటించారు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానని, వైద్యం కోసం సాయం చేయాలని మనోజ్‌కుమార్ సిఎంకు విన్నవించారు. శనివారం పార్టీ కేంద్ర కార్యాయలంలో సిఎం చంద్రబాబును కలిసి మనోజ్ తన సమస్యను వివరించారు. వీల్‌చైర్‌కే పరిమితమైన మనోజ్‌కు సిఎం చంద్రబాబు రూ.3లక్షల సాయాన్ని ప్రకటించారు. తాను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానని, వైద్యం కోసం సాయం చేయాలని మనోజ్‌కుమార్ ఇబ్బందని సిఎంకు విన్నవించారు. వీల్‌చైర్‌కే పరిమితమైన మనోజ్ఞకు రూ.3లక్షల సాయం ప్రకటించారు.

# ఇక ప్రక్షాళన మొదలు

>> న్యత లేని లూప్ లైన్లలో పోస్టింగ్ ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు అరెస్ట్‌లోను, అనంతర పరిణామాల్లో వారి విధి బాధ్యతలను విస్మరించి అతిగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తప్పని సరిగా ఉంటాయంటున్నారు. వారికి పోస్టింగ్‌కుడా లభించని పరిస్థితి ఉండవచ్చునంటున్నారు. అటువంటి అధికారులు తనకు ఎదో అన్యాయం జరిగిందని నేను ఆలోచించలేదు. వారు ప్రజాస్వామ్యాన్ని కించపరిచే రీతిలో వ్యవహరించారు. పరిధికి మించి ప్రవర్తించారు. సామాన్యులు వారిని కలవడం ఎంతో కష్టంగా ఉండేది, ఈ పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, సిఎంఒ అధికారులతో సమావేశ అనంతరం ఈ రాత్రినుంచి సోమవారం లోపు పలువురు అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉందంటున్నారు.. ఇక చంద్రబాబు రాష్ట్ర సచివాలయంలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ప్రతి ఒక్కరు తమను కలుసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సమస్యను వివరంగా వింటాం,. సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ సమావేశం అనంతరం సిఎం చంద్రబాబు మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవనం చేరుకున్నారు. అక్కడ ఆయనకు భారీగా తెలుగుదేశం శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఆయనకు మంగళహారతులు పట్టారు. ప్రతి కార్యకర్తను ఆయన పలకరించారు. వారి నుంచి స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు. ఇకపై తాను, మంత్రులు ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి వస్తామని తెలిపారు. సిఎంగా బాధ్యతలు చేపట్టిన తరువాత చంద్రబాబు పార్టీ ఆ హోదాలో టిడిపి కార్యాలయానికి వెళ్లడం ఇదే మొదటిసారి.

# వాయువీరుల కదనోత్సాహం

## నీలాకాశంలో వాయు విహంగాల గర్జన

**హైదరాబాద్, జూన్ 15 ప్రభాతవార్త** :రేపటి ఘర్షణలను నిన్నటి మనస్తత్వంతో గెలవలేమని వాయుసేన సాంప్రదయాలను కాపాడుతూనే సైబర్ టెక్నాలజీ, డాటా ఎనాలిసిస్‌పై యువ అధికారులు మరింత లోతుగా దృష్టి సారించాలని ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పిలుపనిచ్చారు. శనివారం నగర శివారు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమిలో గ్రాడ్యుయేషన్ పరెడ్ అట్టహాసంగా జరిగింది. పరెడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన యువ అధికారులు నుంచి గౌరవ వందనం స్వీకరించడంతో పాటుగా వింగ్స్‌ను ప్రధానం చేశారు. 235 మంది ఫ్లైయింగ్ క్యాడెట్స్ శిక్షణ పూర్తి చేసుకోగా వారిలో 22 మంది మహిళలు ఉన్నారు. ఎయిర్ ఫోర్స్‌తో పాటుగా నేవి, కోస్ట్ గార్డ్‌లు నుంచి 18 మంది వియాత్నం దేశానికి ఒక అధికారి ఉండడం విశేషం. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి స్వోర్డ్ ఆఫ్ హానర్, ప్రెసిడెంట్ ఫ్లాగ్‌తో సత్కరించారు. గ్రాడ్యుయేషన్ పరడ్ సందర్భంగా భారతీయ వాయుసేనకు చెందిన యుద్ధ విమానాలు, హెలికాప్టర్‌లు నిర్వహించిన ఎయిర్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలలిచింది. పరెడ్ నందు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి ముఖ్య ఉపన్యాసం ఇచ్చారు. 2024 సంవత్సరాన్ని నైపుణ్య పరివర్తన సంవత్సరంగా ప్రకటించిన విషయాన్ని యువ అధికారులు గుర్తించాలని కోరారు. బహుళ సాధక నాయకులుగా ఎదగడానికి విభిన్న నైపుణ్యాలను అలవరుచుకోవవాలన్నారు. రేపటి యుద్దాలు, సంఘర్షలను నేటి మనస్తతత్వంతో గెలవలేమని స్పష్టం చేశారు. ఆధునిక వార్‌ఫేర్ దిశగా అడుగులు వేయాల్సిందే అని తెలిపారు. సంక్లిష్ట డేటా నెట్‌వర్క్‌లు, సైబర్ టెక్నాలజీలు ప్రభావవంతంగా నిలవనున్నాయని వివరించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన నాడే నాయకులుగా విజయం సాధిస్తారని చెప్పారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళకు ముందస్తు వ్యూహాలు అవసరమని ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆధునిక యుద్ధతంత్రం పూర్తిగా సాంకేతికత వైపు మళ్ళిన నేపథ్యంలో అందుకు తగ్గ విధంగా సంసిద్ధం కావాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఇటీవల కొంత కాలంగా జరుగుతున్న యుద్దాలు దీనినే సూచిస్తున్నాయని వివరించారు. సాంప్రదాయకమైన విధులను నిర్వహిస్తూనే వృత్తి నేపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని పేర్కొన్నారు.



ప్రయాణికులకు బోర్డింగ్‌పాస్‌లు అందచేస్తున్న యంపిలు చిన్ని, బాలశౌరిలు

# విమానసర్వీసు ప్రారంభం

>> అమరావతి అభివృద్ధి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని రాజధానికి విమానసర్వీసులు పెంచాల్సి ఉందన్నారు. విజయవాడ విమానాశ్రయానికి అంతర్జాతీయ సర్వీసులు పెంచేందుకు కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రపౌరవిమానయానశాఖా మంత్రిగా మన రాష్ట్రానికి చెందిన రామ్మోహన్ నాయుడు బాధ్యతలు తీసుకోవటం ఆనందకరమని, మన రాష్ట్రంలోని విమానాశ్రయాల అభివృద్ధికి ఆయన శక్తివంచన లేకుండా కృషిచేస్తారని బాలశౌరి ధీమా వ్యక్తం చేసారు. గన్నవరం విమానాశ్రయంలో నూతన టెర్మినల్ నిర్మాణాన్ని వేగవంతం చేసి తొమ్మిదినెలల్లో నిర్మాణం పూర్తిచేస్తామని విజయవాడ యంపి కేశినేనిచిన్ని తెలిపారు.

**ప్రోటోకాల్ వివాదం :**

గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో నూతన సర్వీసు ప్రారంభోత్సవానికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌ను ఆహ్వానించకపోవటంతో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. ఆహ్వానపత్రాల్లో సైతం బందరు, విజయావాడ యంపిల పేర్లు వేసిన అధికారులు స్థానిక ఎమ్మెల్యే పేరు వేయకుండా విస్మరించటం శోచనీయం. దీనిపై యార్లగడ్డ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఫిర్యాదు చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు సమాచారం.

# ఇటలీనుంచి తిరిగి వచ్చిన ప్రధాని

>> చైనాను ఎదుర్కొనడానికి పశ్చిమదేశాల ప్రణాళికల్లో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తున్నదనడానికి సూచనగా ఉంది. భారత్‌తోపాటు 11 అభివృద్ధిచెందుతున్న దేశాధినేతలను కూడా జి7 కూటమి సదస్సుకు ఆహ్వానించారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీచేపట్టిన మొదటి విదేశీ పర్యటనకాగా ఇటలీమూడోసారి ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన మొదటివిదేశీ పర్యటన కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు అభినందించారు. అపులియాలో జరిగిన జి7 శిఖరాగ్రసమావేశం చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రపంచనేతలతో కలిసి మాట్లాడి చాలా అంశాలపై చర్చలు జరిపాం. గ్లోబల్ కమ్యూనిటీకిప్రయోజనం చేకూర్చే ప్రభావవంతమైన పనరిష్కారాలు రూపొందించుకోవడం, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపంచాన్ని నిర్మించడం మా లక్ష్యం అన్నారు. ఇటలీ ప్రజలు ప్రభుత్వం సాదర ఆతిథ్యానికి ధన్యవాదాలు అన్నారు.

# లోయలోపడిన టెంపో

>> కుని సహాయక చర్యలు ముమ్మరంచేసారు. రోడ్డుపక్కన నిలుచుని ఉన్నవారికి కూడా ఈ ప్రమాదంలో గాయాలయినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి మాట్లాడుతూ ఇది అత్యంత విచారకరమని, జిల్లామేజిస్ట్రేట్‌ను విచారణకు ఆదేశించామన్నారు.

# అమరావతి పూర్తి

>> గిస్తే అమరావతి పూర్తయ్యేది. రీ టెండర్లు పిలవడమా.. ఉన్నవారిని కొనసాగించడమా అనే దాని గురించి ఆలోచిస్తున్నాం ఆరేడు నెలల్లో వసతిభవనాల్ని పూర్తిచేస్తాం. అమరావతి పనుల ప్రారంభంపై పదిరోజుల్లో స్పష్టత రానుంది అని నారాయణ తెలిపారు. "సీఎం చంద్రబాబుతో మాట్లాడి త్వరలోనే చెత్తపన్ను రద్దుపై నిర్ణయం తీసుకుంటా మన్నారు.

# బోరుబావి నుంచి ఎగిసిపడుతున్న నీటితో కూడిన గ్యాస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం ములికిపల్లి గ్రామంలో ఆక్వా చెరువుల వద్ద గతంలో వేసిన బోరు బావి నుంచి నీటితో కూడిన గ్యాస్ ఎగసి పడుతోంది. సుమారు 15 మీటర్ల ఎత్తున గ్యాస్ ఎగజిమ్ముతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది అగ్నిమాపక వాహనాలతో సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 491701
2nd Prize Rs.7000/- 99798
3rd Prize Rs.3500/-
00684 12504 22348 24511 25602
54824 71313 76122 78397 89902
4th Prize Rs.200/-
0186 0386 1547 1637 2978 3030 3109
7519 8847 9443
5th Prize Rs.100/-
0361 3710 3731 4746 4891 6000 6283
6314 6445 8905
6th Prize Rs.50/-
0415 1761 3170 5055 6105 7497 8997
0441 1853 3396 5088 6192 7536 9041
0530 1890 3400 5099 6218 7567 9095
0585 1910 3408 5120 6279 7569 9099
0607 1960 3454 5347 6305 7586 9191
0720 2080 3767 5362 6421 7946 9395
0876 2243 3836 5381 6524 8198 9516
1114 2560 4232 5645 6553 8404 9768
1265 2608 4348 5699 6571 8634 9786
1358 2618 4502 5764 6654 8652 9840
1389 2926 4518 5820 6790 8773
1561 2927 4599 5943 6905 8846
1605 2969 4689 5958 6917 8850
1627 3127 4833 5993 7165 8852
1664 3143 4994 6022 7218 8958

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 454205
2nd Prize Rs.7000/- 18076
3rd Prize Rs.3500/-
02439 27446 32648 43002 44012
46800 53571 73672 76957 99713
4th Prize Rs.200/-
0145 2292 4396 6685 6872 7143 7833
8078 9754 9825
5th Prize Rs.100/-
0083 1557 2722 5628 6560 6924 7785
8728 9094 9380
6th Prize Rs.50/-
0023 1376 2673 4164 5571 6689 8562
0124 1607 2725 4166 5603 6827 8581
0178 1635 2811 4352 5657 6895 8892
0269 1788 2968 4391 5688 7083 8947
0372 1888 2979 4400 5729 7113 8951
0395 1890 3010 4449 5733 7134 9006
0587 1924 3028 4683 5826 7273 9106
0625 2079 3266 4704 5896 7339 9240
0657 2089 3310 4735 5980 7615 9275
0749 2191 3501 4795 6076 7663 9983
0765 2194 3559 4894 6167 7947
0864 2272 3603 4984 6250 8044
0906 2471 3646 5251 6254 8112
1172 2479 3716 5332 6342 8328
1290 2599 3918 5549 6561 8516

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 136929
2nd Prize Rs.7000/- 23118
3rd Prize Rs.3500/-
05510 15258 20350 22051 43540
58250 68763 72522 78052 89393
4th Prize Rs.200/-
0627 1274 3089 3513 4938 5163 7365
7664 8364 8469
5th Prize Rs.100/-
1516 1966 2681 3099 4919 5246 6193
7001 7846 7954
6th Prize Rs.50/-
0272 1263 2538 4378 6214 7853 9207
0338 1292 2619 4437 6368 7927 9224
0345 1303 2958 4443 6729 8101 9306
0407 1416 3067 4459 6752 8195 9328
0409 1476 3182 4594 6877 8221 9394
0439 1520 3228 4662 7017 8283 9490
0467 1688 3305 5159 7143 8462 9613
0531 1818 3395 5284 7205 8637 9735
0587 1836 3446 5356 7232 8652 9750
0626 2106 3465 5384 7292 8660 9893
0859 2146 3575 5502 7391 8770
0871 2213 3750 5919 7394 8866
1055 2433 3826 6006 7572 8886
1213 2441 3897 6156 7575 9019
1241 2530 4052 6200 7713 9183

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 169493
2nd Prize Rs.7000/- 11683
3rd Prize Rs.3500/-
17175 21602 24711 29846 40237
51679 61278 87357 89983 99097
4th Prize Rs.200/-
0738 0743 1029 3518 6437 7244 7640
8003 8097 8282
5th Prize Rs.100/-
4638 6006 6047 6443 7326 7724 8349
9273 9583 9819
6th Prize Rs.50/-
0115 0974 2735 4518 6111 7638 9049
0173 0990 2884 4521 6116 7717 9087
0350 1294 3060 4568 6157 7903 9094
0396 1541 3445 4579 6455 8016 9166
0437 1790 3450 4668 6539 8058 9198
0438 1814 3499 4978 6737 8143 9458
0473 1816 3707 4980 6792 8227 9477
0511 1912 3896 5092 6867 8256 9667
0517 1997 3931 5321 6947 8262 9759
0599 2125 3991 5393 6993 8267 9905
0652 2174 4020 5439 7004 8552
0673 2353 4185 5444 7256 8722
0742 2405 4375 5921 7334 8842
0760 2511 4390 5951 7380 8983
0957 2624 4406 6021 7610 9031

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 242136
2nd Prize Rs.7000/- 74113
3rd Prize Rs.3500/-
06543 11572 17249 17480 38953
47796 64395 66650 67636 83832
4th Prize Rs.200/-
0512 0599 0610 1480 2649 2735 4305
4721 6116 6968
5th Prize Rs.100/-
0845 1495 1680 1687 1767 2312 2397
6271 8519 9138
6th Prize Rs.50/-
0097 1150 2476 3813 6263 7564 8807
0127 1362 2613 4261 6404 7590 9064
0240 1450 2823 4370 6507 7694 9116
0285 1563 2849 4434 6508 7704 9131
0598 1610 2862 4518 6594 7840 9212
0649 1619 2865 4534 6612 7991 9259
0673 1746 2879 4543 6647 8199 9373
0685 1830 2981 4700 6774 8314 9427
0777 1834 3247 4734 6789 8337 9476
0902 1918 3390 4827 7023 8412 9656
0923 1937 3435 4839 7118 8567
0943 2070 3475 4983 7272 8580
0970 2224 3480 5078 7398 8597
1061 2233 3516 5081 7508 8607
1096 2280 3677 5594 7527 8699

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 351857
2nd Prize Rs.7000/- 56766
3rd Prize Rs.3500/-
18966 37326 37796 60400 71382
72852 78672 81540 96009 99695
4th Prize Rs.200/-
0283 3566 3645 4256 5085 6316 6950
6979 7820 8048
5th Prize Rs.100/-
1360 4012 4319 4573 5261 6042 6283
7264 8522 9148
6th Prize Rs.50/-
0040 2142 3292 5118 6104 7428 8789
0053 2218 3308 5218 6133 7607 8827
0113 2305 3316 5236 6189 7729 8911
0199 2338 3429 5281 6210 7788 9026
0517 2351 3495 5467 6213 7879 9058
0690 2415 3580 5637 6294 7931 9162
1096 2721 3671 5659 6486 7962 9191
1116 2792 3697 5771 6570 7970 9590
1560 2823 4342 5829 6658 8045 9639
1588 2924 4432 5842 6688 8221 9729
1612 2938 4551 5896 6936 8409
1692 2963 4584 5904 7048 8412
1699 3026 4630 5911 7056 8476
1826 3037 4707 5969 7062 8576
1829 3108 4967 6073 7122 8758

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 898242
2nd Prize Rs.7000/- 49746
3rd Prize Rs.3500/-
04636 05400 11394 28740 28867
36203 71611 89466 90122 97057
4th Prize Rs.200/-
0497 1615 3694 5188 6252 7112 8032
8171 8245 9881
5th Prize Rs.100/-
0862 1610 1842 4657 8244 8987 9173
9360 9809 9849
6th Prize Rs.50/-
0007 1796 2915 4271 5747 7355 8811
0092 1896 2976 4298 5835 7376 8906
0186 1945 3063 4339 5912 7405 9120
0423 1975 3134 4422 5956 7700 9167
0456 1980 3163 4446 5959 7707 9183
0766 2034 3173 4519 6140 7907 9193
0867 2200 3204 4587 6145 7965 9398
0877 2223 3240 5030 6243 8067 9531
0959 2361 3460 5051 6245 8167 9589
0967 2421 3464 5062 6692 8399 9600
0977 2531 3545 5304 6820 8414
1047 2680 3591 5313 6865 8428
1342 2751 3646 5335 6923 8624
1357 2754 3917 5477 6977 8631
1385 2901 3936 5603 7347 8771

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 527945
2nd Prize Rs.7000/- 09315
3rd Prize Rs.3500/-
28911 39602 46641 48860 50765
67385 75025 77837 83139 90989
4th Prize Rs.200/-
0273 0461 0803 1251 2131 2419 4882
7672 8700 9660
5th Prize Rs.100/-
2568 4069 5105 5290 5507 5750 7791
8224 8260 8976
6th Prize Rs.50/-
0344 1198 2687 4415 6496 7733 9359
0360 1334 3202 4443 6525 7952 9360
0464 1545 3475 4975 6568 8045 9563
0491 1561 3561 5037 6619 8096 9645
0565 1652 3615 5044 6621 8319 9668
0609 1682 3622 5135 6721 8334 9670
0614 1690 3637 5276 6883 8424 9769
0640 2095 3884 5528 6900 8490 9834
0751 2099 3907 5742 7402 8507 9841
0754 2132 3917 5937 7425 8666 9950
0969 2200 3975 6100 7463 8670
0979 2444 3986 6190 7505 8798
1133 2534 4037 6206 7550 8895
1156 2538 4133 6334 7645 8945
1183 2652 4362 6450 7667 9336

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 639939
2nd Prize Rs.7000/- 75912
3rd Prize Rs.3500/-
03102 19073 23587 28168 34295
34386 58380 61912 66174 81469
4th Prize Rs.200/-
0026 1850 2230 2423 4422 6516 6712
7712 8973 9911
5th Prize Rs.100/-
0737 2663 3011 4689 5212 9036 9277
9487 9570 9746
6th Prize Rs.50/-
0049 1738 3351 4744 6214 8134 9501
0112 1782 3404 4757 6366 8336 9525
0227 1830 3471 5104 6459 8343 9696
0346 1887 3512 5107 6519 8364 9774
0468 2007 3521 5201 6598 8509 9833
0494 2086 3564 5251 6708 8624 9849
0593 2278 3857 5299 6848 8869 9858
0601 2453 3908 5323 7116 8994 9885
0618 2497 4136 5605 7170 9111 9961
1035 2636 4139 5624 7348 9118 9984
1168 2660 4407 5653 7378 9121
1233 2670 4460 5833 7824 9208
1236 2808 4489 5868 7892 9215
1381 3089 4591 5954 8047 9240
1448 3260 4702 5973 8093 9262

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 336844
2nd Prize Rs.7000/- 67571
3rd Prize Rs.3500/-
03194 07292 28371 30684 32720
34972 56653 69475 92829 94621
4th Prize Rs.200/-
0010 0666 3275 4466 5046 6541 9346
9664 9719 9845
5th Prize Rs.100/-
0468 0942 1353 1786 1812 3516 6831
7386 9201 9508
6th Prize Rs.50/-
0634 1861 3608 5326 7038 7747 9035
0636 1874 3645 5352 7117 7874 9149
0644 1929 3688 5364 7154 7953 9283
0760 1973 3829 5389 7186 7980 9299
0795 1995 4040 5505 7298 8064 9323
0860 2017 4100 5524 7429 8318 9454
0998 2136 4188 5579 7448 8358 9490
1042 2168 4412 5758 7493 8494 9748
1223 2357 4445 5760 7603 8740 9944
1492 2473 4646 6044 7607 8759 9958
1512 2551 5178 6355 7619 8760
1599 2619 5223 6633 7626 8841
1631 2896 5261 6753 7645 8886
1655 3068 5295 6860 7659 8953
1692 3210 5322 6992 7746 8975

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 574533
2nd Prize Rs.7000/- 96213
3rd Prize Rs.3500/-
17273 28284 39358 39574 41875
52996 63212 74887 85593 96825
4th Prize Rs.200/-
0121 1543 4967 5282 5404 5467 5843
5989 6718 9952
5th Prize Rs.100/-
0192 0707 2058 3116 4182 4491 5834
6917 8263 9654
6th Prize Rs.50/-
0075 1469 2658 4422 5924 7335 9071
0190 1542 2711 4453 6262 7342 9159
0207 1585 2750 4625 6350 7406 9195
0213 1604 2849 4644 6415 7492 9243
0241 1619 2983 4719 6500 7606 9457
0361 1729 3063 4834 6592 7800 9515
0362 1738 3064 4907 6614 7968 9572
0776 1770 3065 5193 6615 8438 9638
0829 1938 3182 5223 6645 8449 9792
0846 2046 3191 5259 6911 8492 9821
0905 2278 3386 5265 7049 8642
1050 2376 3402 5716 7101 8648
1226 2398 3415 5786 7133 8751
1276 2399 3593 5820 7158 8813
1425 2642 3865 5832 7326 8848

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 449632
2nd Prize Rs.7000/- 84324
3rd Prize Rs.3500/-
16385 27105 38482 49515 49821
51129 62809 73431 84861 95968
4th Prize Rs.200/-
0039 1225 2537 5117 5177 7045 7289
7312 8677 8763
5th Prize Rs.100/-
0288 0934 1165 1858 4126 4193 6269
7302 7583 9813
6th Prize Rs.50/-
0009 1342 3092 4417 5823 7397 9004
0145 1446 3159 4703 5990 7530 9071
0320 1478 3269 4746 5995 7531 9093
0357 1579 3490 5024 6037 7532 9245
0368 1652 3494 5047 6344 7534 9355
0380 1772 3552 5063 6400 7603 9526
0429 1875 3632 5069 6508 7606 9947
0453 2136 3680 5127 6510 7812 9963
0789 2167 3853 5167 6541 7855 9983
0859 2475 3878 5168 6896 8000 9995
0967 2545 3987 5219 6976 8201
1182 2642 4049 5339 7145 8503
1232 2791 4113 5394 7187 8516
1239 2931 4396 5486 7259 8833
1272 3033 4402 5752 7379 8922

# బదలీలకు రంగం సిద్ధం

>> ధించి కీలక స్థానాల్లో దీర్ఘకాలికంగా ఉన్నవారిని మార్చే అవకాశం ఉంది. పరితీరు ప్రాతిపదికన పలువురిపై బదిలీ వేటు పడనున్నట్లు సమాచారం. మరోవైపు అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఎన్నికలకు ముందు బదిలీ అయిన వారిని పాత ప్రాంతాలకు బదలీ చేయడంతో పాటు శాఖా పరంగా పనితీరు ఆధారంగా మార్పులు చేపట్టాలని నిర్దేశించింది.

సచివాలయంలో ఆరుగురికి పదోన్నతులు రాష్ట్ర సచివాలయంలో ఆరుగురు సహాయ కార్యదర్శులకు (అసిస్టెంట్ సెక్రటరీలకు) ఉప కార్యదర్శకులు (డిఎస్‌లు)గా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. వారిని పురపాలక, విద్య, గిరిజన సంక్షేమం, రోడ్లు, భవనాలు, స్త్రీశిశు సంక్షేమ శాఖల్లో నియమించారు. పశు సంవర్ధక శాఖా పరమైన పదోన్నతుల కమిటీ సమావేశం నిర్వహించి డైరెక్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం ఈ శాఖలో డైరెక్టర్‌గా శాఖ ముఖ్య కార్యదిర్శ సబ్యసాచి ఘోష్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఇద్దరు అదనపు సంచాలకులు సుబ్బరాయుడు, మల్లేశ్వరి గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య ఎండీ, పశు గణాభివృద్ధి సంస్థ సిఇఒ పోస్టులకు ఇన్‌చార్జులుగా ఉన్నారు. ఈ ఇద్దరికీ పదోన్నతులు కల్పించి డైరెక్టర్ల స్థాయిలో మూడు పోస్టుల బాధ్యతలు అప్పగించనున్నారు.

# కార్యకర్తలకు అంకితం

>> అన్నారు.

**ఐదేళ్లుగా మీరు పడ్డ కష్టాలు గుర్తుంటాయి:**

గత ఐదేళ్ల మీరు పడ్డ కష్టాలునాకు ఎపుడూ గుర్తుంటాయని, ఎన్నికల్లో కార్యకర్తల పాత్ర మర్చిపోలేనని చంద్రబాబు అన్నారు. పసుపుజెండా పట్టుకుంటే చెయ్యి విరగ్గొట్టారని, జై తెలుగుదేశం అంటే గొంతు కోశారని అన్నారు. అయినా కార్యకర్తలు ప్రాణాలు త్యాగం చేసి పార్టీ కోసం పనిచేశారని అన్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు ఆస్తులు కోల్పోయారని, ఇంకొందరు జైలుపాలయ్యారని అన్నారు. కార్యకర్తల కష్టాలు నాపై వేధింపులు, అక్రమ కేసులు, హత్యలు, అరెస్టులు చూసి నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. క్రిందిస్థాయి నుంచి ఎవరు.. ఎక్కడ పనిచేశారో..అధ్యయనం చేస్తున్నామని అన్నారు. నాయకులు, కార్యకర్తలు సాధికారత సాధిస్తే, పార్టీ పునాదులు కూడా బలంగా ఉంటాయన్నారు. ఎలా చేయాలి?..వారికి ఏం చేయాలి? అనే విషయంలోఆలోచనలు చేస్తున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మెజారిటీని మనం కాపాడుకోవాలని, రాష్ట్రచరిత్రలోఎపుడూ ఇంత పొలిటికల్ వేవ్ లేదన్నారు. కూటమి విజయానికి సహకరించిన ప్రజలను మనం ఆదుకోవాలన్నారు.

**ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తాం:**

ఎన్నికల ముందు 'సూపర్ 6', 'ప్రజాగళం', మేనిఫెస్టో ప్రకటించామని, ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. ఇటీవల మెగాడిఎస్సీ ఫైలుపై సంతకం చేసి 16,347 ఉద్యోగాల భర్తీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్ రూ.4వేలకు పెంపుపై మూడో సంతకం, స్కిల్ గణనపై నాలుగో సంతకం , అన్నా క్యాంటీన్ పునరుద్ధరణపై ఐదో సంతకం చేశామని తెలిపారు. యువతలో నైపుణ్యం ఏ మేరకు ఉందో గణన చేసి అవసరమైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు వెల్లడించారు. నైపుణ్య గణనతో జీవన ప్రమాణాలను మార్చటానికి కూడా అవకాశం ఉంటుందని అన్నారు.

**100 రోజుల్లో అన్నాక్యాంటీన్ల ఏర్పాటు:**

2014-2019 మధ్య ఎక్కడెక్కడ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశామో.. వాటన్నింటినీ వందరోజుల్లోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చేలా పథకాలు అమలు చేస్తామని సిఎం చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి మన దేశం ఉన్నతస్థాయిలో ఉండాలని, అందులో తెలుగువారు నెంబర్ 1గా ఉండాలనేద నా ఆకాంక్ష అని, దాని కోసం కష్టపడతానని చంద్రబాబు వెల్లడించారు. పార్టీ కార్యర్తలకు గౌరవం, ప్రాధాన్యత ఉండేలా నేతలు నడుచుకోవాలని అన్నారు. కష్టపడి పనిచేసినవారికి నామినేటెడ్ పోస్టులు కూడా త్వరలో భర్తీ చేస్తామని చెప్పారు.

**తరచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్తా:**

తాను తరచూ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళతానని, జిల్లాలకు వెళ్లినపుడు కూడా జిల్లా పార్టీ కార్యాలయాలకు వెళతానని అన్నారు. నేతలు కూడా జిల్లాలో పార్టీ కార్యాలయానికి వెళ్లాలని అన్నారు. ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడపటంతోపాటు పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి ఇబ్బందులు పరిష్కరిస్తేనే వారిలో మనోబలం పెరుగుందన్నారు. గతంలోనే కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి సాయం అందించామని, ఇకముందు కూడా ఆదుకుంటామని అన్నారు. ఇప్పటికే ప్రజాపాలనకు శ్రీకారం చుట్టామని, పాజిటివ్ గవర్నెన్స్‌ను తీసుకొస్తున్నామని చెప్పారు. పవన్‌కళ్యాణ్ కూడా ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండేందుకు ప్రయత్నం చేశారన్నారు. అందరం కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని బిజెపి కూడా ముందుకు వచ్చిందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు అద్భుతమైన సమన్వయంతో పనిచేశారని చంద్రబాబు ప్రశంసించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే కృషిచేయాలని, ప్రజలతో మమేకమైతే ఇదే ఫలితాలు 2029లో వస్తాయన్నారు. అహంకారానికి దూరంగా, బాధ్యతగా , చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజలు ఆదరిస్తామని చంద్రబాబు అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తామని, మన విజయానికి కారణమైన కార్యకర్తలను మర్చిపోనని అన్నారు. ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా ..అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. టెలికాన్ఫరెన్స్‌లో పార్టీ ఎంపిలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, బూత్‌స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 16-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి తె.4.44,
హస్త ఉ.11.12,
వర్జ్యం రా.8.04-9.51.
దు.సా.5.01-5.54,
శుభ సమయం : ఉ.8.00-8.30,
సా.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఋణవత్తిడులు తొలగి ప్రశాంతత పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు.

**మిథునం:** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**కర్కాటకం :** ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆరోగ్య సమస్యలు చికాకు పరుస్తాయి.

**సింహం:** పాతమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** బంధువుల నుండి ధనలాభం పొందుతారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**తుల :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**వృశ్చికం:** భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. శ్రమధికం. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు. దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**కుంభం:** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోటి, హైదరాబాద్



# పోలీసుల దుర్మార్గం మరువలేను..

## అప్పుడు అడ్డగించి, ఇప్పుడు ప్రోటోకాల్‌తో ఆహ్వానించారు : హోంమంత్రి అనిత

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులు గత ప్రభుత్వ హయంలో రాజ్యాంగ విలువలు కోల్పోయి వ్యవహరించారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఒక మహిళా నేత,అకాడమిషన్‌గా తాను డీజీపీ కార్యాలయానికి వెళ్ళితే కనీస అనుమతి లభించలేదన్నారు.'మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై డీజీపీకి వినతిపత్రం ఇద్దామని వెళ్తే కార్యాలయం గేటు లోపలకు కూడా అనుమతించకుండా రోడ్డుపైనే అడ్డగించారు. హెడ్‌కానిస్టేబుల్‌కకు ఇచ్చి వెళ్లిపోవాలంటూ జులుం చూపారు. ఇదే డిజిపి కార్యాలయం లోపలకు ప్రోటోకాల్‌తో నన్ను తీసుకెళ్లే రోజు ఒకటి వస్తుందని అప్పుడే వారికి చెప్పా. చంద్రబాబు ఆశీర్వాదంతో ఇప్పుడు అదే జరిగింది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నన్ను అవమానించిన చోట.నన్ను అధికారిక మర్యాదలతో తీసుకెళ్లే రోజు వచ్చింది" అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు హోంమంత్రిగా నియమితులైన సందర్భంగా మీడియాతో మాట్లాడారు .గత ఐదేళ్లుగా వైకాపాతో అంటకాగిన పోలీసులు..తీరు మార్చుకోకపోతే వారినే మర్చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. నేరాల రేటు తగ్గిస్తామని, గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడాలనే ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి తీసుకొస్తామని వివరించారు. "వైకాపా ప్రభుత్వ అక్రమాలు, అరాచకాలపై పోరాడుతన్నందుకు సామాజిక మాధ్యమాల్లో అత్యంత హేయమైన భాషలో నాపై ట్రోలింగ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టారు. వాటన్నింటినీ తట్టుకుని నిలబడ్డా జై తెలుగుదేశం, జై చంద్రబాబు అన్నందుకు తోట చంద్రయ్యను హత్య చేశారు. అలాంటి వారందరికీ శిక్షలు పడేలా చేస్తాం. మహిళలపై జరిగిన అఘాయిత్యాల్లో నిందితులకు శిక్ష పడేలా చేస్తాం. పోలీసులకు ఉన్న బకాయిలను చెల్లిస్తాం" అని చెప్పారు.

# పాఠశాలలోకి ప్రవేశించిన చిరుత

## - బంధించిన అటవీ సిబ్బంది - కుప్పం సరిహద్దు తిరుపత్తూరులో ఘటన

**కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త** పట్టపగలే ఓ పాఠశాలలోకి ఓ చిరుతపులి ప్రవేశించి హల్‌చల్ చేసిన సంఘటన కుప్పం సరిహద్దుల్లోని తిరుపత్తూరులో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. తిరుపత్తూరు పట్టణంలోని సిఎస్ఐ హయ్యర్ సెకండరీ స్కూల్‌లోకి శుక్రవారం ఓ చిరుతపులి ప్రవేశించింది. అక్కడున్న ఇద్దరు వ్యక్తులపై దాడికి దిగగా వారు బ్రతుకుజీవుడా అంటూ ప్రాణాలు కాపాడుకుని పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను చికిత్స నిమిత్తం కృష్ణగిరి ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా పాఠశాలలో చిరుతను చూసిన బాలికలు పరుగులు తీశారు. అనంతరం చిరుత పులి పాఠశాల నుంచి పక్కనే ఉన్న కాలనీలోని జనావాసాల్లో ప్రవేశించింది. దీంతో కాలనీ వాసులు హడలెత్తిపోయారు. విషయాన్ని తమిళనాడు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం కాలనీలో దాక్కుని ఉన్న చిరుతను ఎట్టకేలకు అటవీ సిబ్బంది బంధించారు. దీంతో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

# నాపై నమ్మకంతో కీలక శాఖలు కేటాయించిన సిఎంకు కృతజ్ఞతలు: మంత్రి నారా లోకేష్

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టీజీ శాఖలను నాపై నమ్మకం ఉంచి కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అంటూ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టారు ఏపీ మంత్రి నారా లోకేష్ అయితే, తాను మంద్రిగా 2019లో పనిని ఎక్కడ ఆపానో,అక్కడి నుండే తిరిగా ప్రారంభిస్తాను అన్నారు. వచ్చే 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చడానికి ప్రతి అవకాశాన్ని చేజిక్కించుకుంటా..ఈసారి, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగాల కల్పనలో ఇతర రాష్ట్రాలకు తీవ్రమైన పోటీ ఇస్తుందన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్ కంపెనీలను ఆకర్షించడానికి, రాష్ట్రం నుంచి వలస వెళ్లాల్సి వచ్చిన మన యువతకు ఉద్యోగాలు కల్పించడానికి నేను 2019లో వదిలిపెట్టిన చోటు నుండే పనిని తిరిగి పునఃప్రారంభిస్తాను..నాపై నమ్మకం ఉంచి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్‌టీజీ శాఖలు



కేటాయించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు అని పేర్కొన్నారు లోకేష్. పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా చేసిన నా గత అనుభవం ఇప్పుడు జీవనోపాధి విద్యను రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని నమ్ముతున్నాను అని పేర్కొన్నారు మంత్రి లోకేష్..మన యువతకు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమల్లో ఉద్యోగాలు నైపుణ్యం కల్పించడానికి నా తాజా ప్రయాణాన్ని ప్రారంభిస్తా..నాడు పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చాను. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాను. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇప్పుడు మరింత సమర్థవంతంగా పని చేస్తాను. యువగళం పాదయాత్రలో కేజీ నుండి పీజీ వరకూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తానని హామి ఇచ్చాను. స్టాన్‌ఫోర్డ్ లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నాను. రాష్ట్రానికి ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు తెచ్చి పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తాను అని మంత్రి నారా లోకేష్.ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# పుంగనూరులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి, ఎంపి మిథున్‌లకు నిరసన సెగ

**పుంగనూరు,జూన్ 15 ప్రభాతవార్త** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో సిఎం తరువాత అంతా తనే అయి నడిపించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆయన స్వంత నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిరసన సెగ తగిలింది. వేలాదిగా చేరిన తెలుగుదేశం శ్రేణులు పెద్దిరెడ్డి గో బ్యాక్ అంటూ రోడ్లపైకి రావడంతో పట్టణంలో ఉద్రిక్తత నెలకొంది. ఈవిషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి తిరుపతి నుంచినే తన పుంగనూరు పర్యటనను రద్దుచేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్నికలలో చాలా తక్కువ తేడాతో పుంగనూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం తన కుమారుడు, రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డితో పాటూ పుంగనూరు పర్యటన ఖరారుచేసుకున్నారు. ఈమేరకు శనివారం ఉదయం పట్టణంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడానికి నిర్ణయించుకున్నారు. అయితే, ఈవిషయం తెలియడంతో తెలుగుదేశం పార్టీశ్రేణులు పెద్దఎత్తున పట్టణానికి చేరుకున్నాయి. గతంలో తమ నాయకుడు చంద్రబాబునాయుడు ప్రతిపక్ష నాయకుడి హోదాలో పుంగనూరు బైపాస్‌లో వెడుతుండగా రాళ్ళతో కొట్టించారని,కుప్పంలో ఆయన నియోజకవర్గంలోనే రానివ్వలేదనే ఆగ్రహంతో పెద్దిరెడ్డి గోబ్యాక్ అంటూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లో బైటాయించి ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో పిఎంకే ఉడా మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్ ఇంటి వద్ద కూడా ఆందోళనాకారులు గుమికూడారు. వేలాదిగా తెలుగుదేశం కార్యకర్తలు ఆగ్రహావేశాలతో రగలిపోయాయి. పిఎంకే మాజీ ఛైర్మన్ వెంకటరెడ్డి ఇంటి వద్ద ఆందోళనా కారుల గుంపును పోలీసులు చెదరగొట్టారు. ఈసందర్భంగా తెలుగుదేశం నాయకులు శ్రీకాంత్,సివిరెడ్డిలు మాట్లాడుతూ వైకాపా నేతల అనుచరులు అంబేద్కర్ విగ్రహం వద్దచేరుకుని మా పెద్దాయన వస్తున్నాడు, మీ అంతు చూస్తాడని రెచ్చగొట్టేలా చర్యలు చేపట్టారని,దీని పర్యవసనంగానే తెలుగుదేశం కార్యకర్తలు రోడ్డుపైకి రావాల్సి వచ్చిందన్నారు. పుంగనూరు పట్టణంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిథున్‌రెడ్డిలు తమ పర్యటనలను వాయిదా వేసుకున్నారు. ఈవిషయం తెలియడంతో ఆందోళనాకారులు వెనక్కు తగ్గారు.



## కువైట్ అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా

**శ్రీకాకుళం, జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** కువైట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం జింకిభద్రకు చెందిన తామాడ లోకనాథం (31) మృతి చెందారు. నెల రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చి గత నెల 11న కువైట్ వెళ్లారు. ఎన్‌బిపిసి కంపెనీ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు మృత్యువాత పడ్డారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరి 5లక్షల రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. శనివారం ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్ జింకిభద్ర వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి 5లక్షల రూపాయల చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. మృతుడికి తల్లిదండ్రులు చిరంజీవి, నారాయణమ్మ ఉన్నారు.

# శ్రీకృష్ణతేజ సేవలు ఉద్యోగులు, యువతకు స్ఫూర్తి

## - డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభినందన



**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ బాలల హక్కుల కమిషన్ పురస్కారానికి ఎంపికైన ఐఎఎస్ అధికారి ఎంవిఆర్ శ్రీకృష్ణ తేజకు అభినందనలు అని రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన శ్రీకృష్ణతేజ కేరళ రాష్ట్రంలోబాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజా సంక్షేమం, పేదల అభ్యున్నతికి కృషిచేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం త్రిసూర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతల్లో ఉన్న ఆయన ఆ జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు ఉత్తమ విధానాలు అనుసరించారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో కేరళ వరదల విపత్తు సమయంలో శ్రీకృష్ణతేజ విధి నిర్వహణలోచూపిన అంకితభావాన్ని ఆ రాష్ట్ర ప్రజలు మరిచిపోలేదన్నారు. ఆయన మరింతగా సేవలు అందిస్తూ, ఉద్యోగులకు, యువతకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నట్టు డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు.



## కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన 'పెమ్మసాని'

**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డి నిబద్ధత, అనుభవం కలిగిన నాయకుడు..అలాంటి నాయకుడితో కలిసి పనిచేయటం గర్వంగా ఉంది..అంటూ పెమ్మసాని పేర్కొన్నారు. కాగా తెలంగాణ నుంచి కిషన్‌రెడ్డి, ఎపి నుంచి పెమ్మసాని చంద్రశేఖర్‌లకు కేంద్ర కేబినేట్‌లో చోటు దక్కిన సంగతి విదితమే.

# దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శ్రీనివాస్

**ఇంద్రకీలాద్రి, జూన్ 15, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి శ్రీనివాస్ తమ కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఏలూరుకు చెందిన నక్కా వరప్రసాద్, ఆయనకుటుంబ సభ్యులు రు.1,00,116ల విరాళాన్ని శనివారం విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శనివారం బెంగుళూరుకి చెందిన నాట్యాచారిణి స్మితా శ్రీపతి నేతృత్వంలో ఆమె శిష్యబృందం భరతనాట్య ప్రదర్శనతో భక్తులను అలరించారు. తీర్థ, షాహాలియా, గేయామృత, చాందిని, కష్వి, భవ్య, నిర్విఘ్న, లాలిత్య, అదితి, లోచన, శ్రద్ధ తదితర కళాకారులు నవదుర్గావైభవం, పుష్పాంజలి, నాగపథం, దేవిస్తుతి (గిరిజాకళ్యాణం) బ్రహ్మామొక్కటే, తిరుతిరు, త్రిమాత స్తుతి తదితర కీర్తనలకనుగుణంగా భరతనాట్య ప్రదర్శనతో భక్తులను సమ్మోహితులను చేశారు.



నిత్యాన్నదాన పథకానికి దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేత

# తిరుమల సమాచారం

## వరుస సెలవులు.. - వెంకన్న భక్తులకు దర్శన కష్టాలు



**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా మూడురోజులు సెలవులు రావడం...వారాంతం కావడంతో శనివారం ఉదయానికి తిరుమలలో భక్తులు భారీగా పెరిగారు. ఉదయం 5గంటలకే వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్ లోని కంపార్టుమెంట్లు అన్నీ నిండిపోయి భక్తుల లైన్లు రెండుకిలోమీటర్లు వెలుపలకు చేరాయి. భక్తుల రద్దీ విపరీతంగా కొనసాగుతోంది. సామాన్య భక్తులు తిరుమలలో స్వామివారి దర్శనానికి 24గంటలుపాటు నిరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. తిరుమలకు చేరుకున్న భక్తులకు వెలుపల క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తులకు 18గంటలు సమయం పడుతుండటంతో ఇబ్బందులకు గురవుతున్నారు. శనివారం స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. శనివారం సాయంత్రానికి సర్వదర్శనం కోసం భక్తులు కల్యాణ వేదిక వద్దకు బారులుతీరారు. తిరుమలలో వున్నభక్తులకు క్యూలైన్లలో అన్నప్రసాదాలు, టీ,మజ్జిగ పంపిణీచేస్తున్నారు. సాయంత్రంవరకు 50వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ 17వతేదీ సోమవారం వరకు కొనసాగుతుంది. భక్తుల రద్దీ క్యూలైన్లను ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

## కూటమిలో పవన్ నాయకత్వం కీలకం

### - ఉపముఖ్యమంత్రిగా ఉన్నతమైన సేవలందించాలి - తిరుమలలో నటుడు ధరమ్‌తేజ్

**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్నీ మంచి చేస్తుందని, పవన్ నాయకత్వంలో ప్రభుత్వం మరింత హుందాగా ఉంటూ సుపరిపాలన సాగిస్తుందని సినీనటుడు, పవన్‌కల్యాణ్ మేనల్లుడు ధరమ్‌తేజ్ తెలిపారు. ఎంతో అనుభవం ఉన్న ,పరిపాలన దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కల్యాణ్ పనిచేయడం ప్రజలకు మంచిజరుగుతుందన్నారు. ఇటీవల ఎన్నికల్లో పవన్‌కల్యాణ్ గెలుపుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని మొక్కుకున్నానని, మేనమామ గెలవడంతో తన కోరిక తీరిందని, మొక్కులు తీర్చుకున్నానన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ధరమ్‌తేజ్ అనుచరులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు.



టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కాగా పవన్‌కల్యాన్ గెలుపుతో ఆయన శుక్రవారం రాత్రి కాలినడకన అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు చేరుకున్నారు.

## అమరావతి కాస్మోపాలిటిన్ సిటీగా రూపుదిద్దుకుంటుంది

### - కూటమి విజయంతో ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతుంది :సినీనటుడు సుమన్



**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంద్రప్రదేశ్‌లో రాష్ట్రప్రజలు ఇచ్చిన మంచి తీర్పుతో రాజధానిగా అమరావతిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని, రాబోయే రోజుల్లో అమరావతి కాస్మోపాలిటిన్ సిటీగా రూపుదిదుకుంటుందని సినీనటుడు సుమన్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అనుభవంతో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాలకు మంచి చేసేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సుమన్ ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మంచులక్ష్మి, ప్రగ్యాజైస్వాల్

**తిరుమల,జూన్ 15 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు సినీనటులు మంచు లక్ష్మి, ప్రగ్నాజైస్వాల్ తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వైకుంఠంలో భక్తుల మొర వినేవారేరి?

## - కనిపించని ఉచిత టెలిఫోన్‌లు, ఫిర్యాదు బాక్సులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు త్వరితగతిన సంతృప్తికర దర్శనమ్ చేయించడమే ధ్యేయమని చెబుతున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ఆచరణలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణరోజుల్లోనే గాక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు వంటి రద్దీరోజుల్లో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తుల సౌకర్యాలు, కష్టాలు వినేనాధుడే కనిపించడు. ఇదేమని అడిగినా భక్తులకు సరైన సమాధానం మాత్రం దొరకదు. ఇదీ గత కొంతకాలంగా తిరుమలలో సామాన్యభక్తులు ఎదుర్కొంటున్న వెంకన్న దర్శన కష్టాలు. పైకి మాత్రం అధికారులు అంతా బాగానే ఉందని ప్రకటనలు చేస్తున్నా ప్రత్యక్షంగా భక్తులు పడతున్న ఇబ్బందులు మాత్రం వినేవాడే లేకపోతున్నాడు. తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి.ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 400మంది భక్తులు. ప్రతినెలా శుక్రవారం టిటిడి నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమంలోనూ భక్తులు తమకు ఎదురైన కష్టాలు మొరపెట్టుకుంటుండటం విశేషం. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం గత రెండేళ్ళుగా తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అశేషంగా రెట్టింపవుతోంది. ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. సరాసరి రోజుకు సాధారణ రోజుల్లో 80వేలమంది నుండి 90వేలమంది వరకు భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు.ఇంతమంది భక్తులు గంటల తరబడి నిరీక్షించి ,అసహనం వ్యక్తం చేయడం తప్ప మార్పు లేకపోతోందని ఆవేదన వెలిబుచ్చిన సందర్భాలు అనేకం. కొన్నినెలల క్రిందట తిరుమలలో వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులకు అన్నప్రసాదాలు కూడా సక్రమంగా పంపిణీచేయడంలేదని పలువురు భక్తులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అంతేగాక తిరుమలేశుని దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వస్తున్న సామాన్యభక్తులకు దర్శనం,కంపార్టుమెంట్లలో సదుపాయాలు గురించి ఫిర్యాదు చేయడానికి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఫిర్యాదు బాక్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కంపార్టుమెంట్లలో వేచివుండే సమయంలో భక్తులకు కలిగే అసౌకర్యంపై పరిష్కారానికి సూచనలు, సలహాలతో బాటు ఫిర్యాదు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గంటల తరబడి వేచిఉండే భక్తులను కలసి సమస్యలు తెలుసుకునేందుకు వీలుగా సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేయాలని సూచించారు.అయితే ఇదీ ఇంతవరకు అమలుకాలేదు. పైగా నిరీక్షిస్తున్న భక్తులకు దర్శనం కోసం వదిలే సమయం కూడా చెప్పేవారు లేకపోతున్నారనేది పలువురు భక్తులు వ్యక్తం చేసే ఆవేదన. -టైమ్‌స్లాట్, ఆన్‌లైన్ భక్తులకూ తిప్పలే!: కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు పలు రకాలుగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ అమలుచేస్తోంది. ఇందులో ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లతో బాటు ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లు 90రోజుల ముందుగానే విడుదల చేసి ,అందుకున్న భక్తులు తమకు ఇష్టమైన రోజు తిరుమలకు వస్తుంటారు. వీరితోబాటు తిరుపతిలో ఏరోజుకారోజు జారీ అవుతున్న ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు, కాలినడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు అందుకున్న భక్తులు తిరుమలకు చేరుకుంటే వీరికి క్యూలైన్లలోనికి ప్రవేశించే సమయంలోనే కష్టాలు చవిచూస్తున్నారు. నిర్దేశించిన సమయంలో క్యూలైన్లలోనికి చేరుకుంటే అక్కడ విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది ఈ భక్తుల పట్ల వ్యవహరిస్తున్న తీరు ఆవేదనగా మారింది. తీరా కిలోమీటర్లుకు దూరం ఉన్న క్యూలైన్ల నుండి వైకుంఠమ్ కంపార్టుమెంట్లలోనికి చేరుకుంటే అక్కడ భక్తుల సహనాన్ని పరీక్షిస్తుంటారు. రద్దీరోజుల్లో ఆన్‌లైన్ భక్తులకు గంటలుగంటలు సమయం నిరీక్షణ తప్పడంలేదు.

## చంద్రబాబు, లోకేష్‌లపై తప్పుడు వ్యాఖ్యలు చేసిన 'పొన్నవోలు'పై కేసు నమోదుచేయాలి

### - టిడిపి పరిశోధన, సమాచార కమిటీ సభ్యుడు తోపూరి గంగాధర్ డిమాండ్, పోలీసులకు ఫిర్యాదు

**అమరావతి, జూన్15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి యూట్యూబ్‌లో విడుదల చేసిన వీడియోల్లోఅనుచిత వ్యాఖ్యలు చేశారంటూ, పొన్నవోలుపై కేసు నమోదుచేసి తగు చర్యలు చేపట్టాలని మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకే టిడిపి పరిశోధన, సమాచార కమిటీ సభ్యుడు తోపూరి గంగాధర్ ఫిర్యాదు చేశారు. జనన్నను వేటాడారని, జగన్‌ను చంపేస్తే ఏందని చంద్రబాబు అన్నట్టు 'పొన్నవోలు' తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని గంగాధర్‌ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాల్లో 35 ఇంచులు కూడా తను, అప్పటి మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి టిడిపి నాయకులను టచ్ కూడా చేయనీయలేదని గప్పాలు కొట్టుకున్నారని అన్నారు. పొన్నవోలుకు, ఆర్కేకు రూ.150 కోట్లు ఆఫర్ ఇచ్చారని 'పొన్నవోలు' చెప్పారని, రూ.150 కోట్లు ఆఫర్ ఎవరిస్తానన్నారో, అందుకు ఆధారాలేంటో పొన్నవోలు బయటపెట్టాలన్నారు. పొన్నవోలు అదనపు అడ్వకేట్ జనరల్‌గా వైఎస్సార్సీ కార్యకర్తలా జగన్‌రెడ్డికి కొమ్ముకాశారన్నారు.

RailTel Corporation of India Limited
(A Govt. of India Undertaking)
CIN No. L64202DL2000GOI107905
VACANCY NOTICE
No. RCIL/2024/P&A/02/SR Dt:14.06.2024
RailTel, Southern Region invites applications from eligible candidates for "Engagement on Contractual Basis for Signaling & Ground Infra work for 4G-LTE Projects of RailTel". Detailed "Eligibility Criteria for Each Post given at Vacancy Notice" published at RailTel Website www.railtelindia.com. Addition/ Modification of Posts, Eligibility, If any will be updated at RailTel website only. Further, applicants are requested to check regular updates against this vacancy at RailTel website only.
Regional Office:1-10-39 to 44, 6A, 6th Floor, Gumidelli Towers, Begumpet Airport Road, Begumpet, Hyderabad – 500016

ఫోన్ ట్యాపింగ్, గొర్రెల స్కాం విషయం అలావుంచితే కాళేశ్వం ప్రాజెక్టుతోపాటు బిఆర్‌ఎస్ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్‌ప్లాంట్ల నిర్మాణాలలోనూ భారీగా అక్రమాలు జరిగాయని ఫిర్యాదులు రావడంతో వాటిపైనా సర్కారు విచారణకు ఆదేశించింది. ఇందులో కాళేశ్వరం ప్రాజెక్టుపై జుడిషియల్ విచారణసాగుతోంది. ఈ విచారణలో భాగంగా అప్పట్లో ఈప్రాజెక్టులో పనిచేసిన ఇంజినీర్లందరిని విచారణ కమిషన్ వరుసగా విచారిస్తోంది. ఈ క్రమంలోనే అనేకమంది ఇంజినీర్లు గతప్రభుత్వం ఒత్తిడిమేరకు తాము అనేక తప్పిదాలకు పాల్పడినట్లుఅంగీకరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్‌లోని కొన్ని పిల్లర్లుకుంగిపోవడం, మరికొన్ని కూలేందుకు సిద్ధంగావుండడం జరిగిందని ఈప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లు వెల్లడించడం గమనార్హం. దీంతో ఈ కేసులోనూ కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను విచారణ కమిషన్ దోషిగా తేల్చేపనిలో వుందనితెలుస్తోంది. కేసులో విచారణ కమిషన్ మాజీ సిఎం కెసిఆర్‌ను విచారించే వీలుందని సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం ఇలావుంటే నాటి బిఆర్‌ఎస్‌హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లతో పాటు పవర్‌ప్లాంట్ల నిర్మాణంలోనూ అక్రమాలు జరిగాయనికాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుండగా ఇప్పుడు ఇందులోని నిజనిజాలను వెలికితీసే పనిలోవుంది. అప్పట్లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంనుంచి అధికధరకు అవసరం లేకున్నా విద్యుత్ కొనడంవల్ల రాష్ట్రంపై రూ.వేలకోట్ల భారంపడిందని దీనిపై విచారణ జరుపుతున్న ఉన్నతాధికారుల బృందం ఇప్పటికే నిర్ధారణకు వచ్చింది. ఈ విషయంలో అప్పట్లోకీలకంగా వ్యవహరించిన విద్యుత్ అధికారుల వాంగ్మూలాలను కూడా వారు తీసుకున్నారు. ఇక చివరగా పవర్‌ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన అక్రమాలు. యాదాద్రి మొత్తంమీద రాష్ట్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్‌పార్టీ నాటి బిఆర్‌ఎస్ పాలనలో జరిగిన అక్రమాలపై విచారణ చేస్తామని చెప్పినట్లుగానే చేయడం గమనార్హం.

# గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు విచారణ

**డి.మురళీధర్ అమర్‌నాథ్**

గత బిఆర్‌ఎస్ సర్కారు ఏలుబడిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారాలపై కాంగ్రెస్ సర్కారు ముందుగా ప్రకటించినట్లుగానే విచారణలు మొదలు పెట్టింది. ఫోన్ ట్యాపింగ్ మొదలుకొని గొర్రెల స్కాం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల వరకు అప్పట్లో జరిగిన అవకతవకలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం విచారణకు ఆదేశించగా దీనికి సంబంధించి దర్యాప్తు సంస్థలు, విచారణ కమిషన్ వేగంగా దర్యాపు చేయసాగాయి. ఇందులో ఫోన్‌ట్యాపింగ్, గొర్రెల స్కాంలో నిందితుల అరెస్టు జరగగా కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్లాంట్ల నిర్మాణాలకు సంబంధించి త్వరలో అరెస్టులు జరిగే అవకాశాలున్నాయి. ఇక నాటి సర్కారు హయాంలో జరిగిన అక్రమాలకు సంబంధించి గొర్రెల స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగడం సంచలనం రేపింది. ఈ స్కాంకు సంబంధించి కొందరు నాయకులు, ఇంకొందరు అధికారులను ఈడీ విచారించనుందని తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోలు, పవర్ ప్లాంట్ల నిర్మాణాల విషయంలోనూ ఇదే తరహాలో జరగనుందని సమాచారం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక తొలిసారి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ సర్కారు నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు సిద్ధమయ్యింది. ఇందులో మొదటగా చెప్పుకోవాల్సింది ఫోన్ ట్యాపింగ్ గురించి. అప్పట్లో పిసిసి అధ్యక్షుడుగా వున్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి ఫోన్ తమ పార్టీ అధికారంలోకి రాగానే దీనిపై కచ్చితంగా విచారణ చేస్తామని దోషులను కఠినంగా శిక్షిస్తామని చెప్పడం తెలిసిందే. రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రేవంత్ రెడ్డి సిఎం అయ్యారు. అయితే రేవంత్ రెడ్డి సిఎం కాగానే ఫోన్ ట్యాపింగ్‌పై విచారణకు ఆదేశించలేదు. ఈ వ్యవహారం యాధృచ్ఛికంగా వెలుగు చూడడం గమనార్హం. డిసెంబర్ నెలలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరగా మార్చి నెల మొదటి వారంలో అంటే నాలుగు నెలలు ఆలస్యంగా ఫోన్ ట్యాపింగ్ వెలుగు చూసింది. మార్చి నెలలో జరిగిన పోలీసు అధికారుల బదిలీలలో ఎస్‌ఐబిలో ఫోన్ ట్యాపింగ్ విభాగం డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు అక్కడినుంచి సిరిసిల్లా జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన మరో అధికారి ఈ విభాగంలో కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలన్నీ చిందర వందరగా పడివుండడం, కొన్ని వస్తువులు కాలిపోయిన స్థితిలో వుండడాన్ని గమనించి దీనిపై పై అధికారులకు సమాచారం అందించారు. నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్‌ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో గతంలో ఏనాడు ఇటువంటి పరిస్థితులు జరగలేదు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు ఇక్కడి నుంచి బదిలీ అయిన డిఎస్‌పి ప్రణీత్




రావును విచారించగా ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు రట్టయ్యాయి. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ విభాగంలోని కంప్యూటర్లు, ఇతర ఉపకరణాలు అన్నీ సవ్యంగా వుండివుంటే, ఎలాంటి వస్తువులు కాలిపోకుండా వుంటే ఫోన్ ట్యాపింగ్ విభాగంలో జరిగిన అక్రమాలు శాశ్వతంగా సమాధి అయి వుండేవని దీనిపై విచారిస్తున్న అధికారులు చెబుతున్నారు. గత బిఆర్‌ఎస్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ విభాగంలో అనేక అక్రమాలు జరిగాయని ప్రణీత్‌రావు చెప్పడంతో దీనిపై ఈ విభాగం అదనపు ఎస్‌పి రమేష్ దీనిపై వెంటనే పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అక్కడ కేసు నమోదయ్యింది. ఈ కేసులో నిందితుడుగా డిఎస్‌పి ప్రణీత్‌రావు సహా మరికొందరిని చేర్చారు. వెంటనే ఈ కేసులో ప్రణీత్‌రావును అరెస్టు చేయడం, కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. అనంతరం అతడిచ్చిన సమాచారం మేరకు భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్‌పి భుజంగరావు, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ వింగ్ అదనపు డిసిపి తిరుపతన్నలను అరెస్టు చేశారు. దీని తరువాత వారిచ్చిన వాంగ్మూలం ఆధారంగా హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. ఇలా ఈ కేసులో నలుగురిని అరెస్టు చేయడం, వారిని కస్టడీలోకి తీసుకుని విచారించడం జరిగాయి. వీరంతా ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో వున్నారు. కాగా ఈ నలుగురు ఇచ్చిన వాంగ్మూలం పోలీసు శాఖలో ప్రకంపనలు రేపాయి. నాటి ఎస్‌ఐ బి బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావుల ఆదేశాల మేరకే తాము ఈ తప్పుడు పనులకు పాల్పడినట్లు నలుగురు అధికారులు వెల్లడించారు. బిఆర్‌ఎస్ హయాంలో ప్రతిపక్షాలను టార్గెట్ చేయడంతో పాటు వారి ఫోన్‌లను విచ్చలవిడిగా ట్యాపింగ్ చేశామని, ఉప ఎన్నికలతో పాటు సాధారణ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలకు డబ్బులు చేరకుండా చూడడంతో పాటు అధికార పార్టీ అభ్యర్థులకు పోలీసు వాహనాలలోనే డబ్బులను తరలించామని వారు చెప్పడం సంచలనం రేపింది. దీంతో ఈ కేసులో నిందితులుగా వుండి అమెరికాకు పారిపోయిన ఎస్‌ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావుతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావులను అరెస్టు చేసేందుకు పోలీసు శాఖ ఇంటర్ పోల్ సహాయాన్ని అర్థించింది. వీరిపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు సంబంధించిన ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఇక గొర్రెల స్కాం విషయానికి వస్తే గత ఏడాది నవంబర్‌లో ఈ గోల్‌మాల్ వెలుగు చూసింది. ఎపిలోని కొందరు రైతుల వద్ద గొర్రెలు ఖరీదు చేసి వారికి రెండు కోట్ల పదిలక్షల రూపాయలను ఎగ్గొట్టినందుకు నమోదైన చీటింగ్ కేసు ఆ తరువాత భారీ స్కాంగా మారడంతో పాటు ఏకంగా నాటి పాలకులతో పాటు అప్పట్లో కీలకంగా వ్యవహరించిన అధికారుల మెడకు చుట్టుకునేలా వుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ పథకం వాస్తవంలో గొర్రెలు, మేకల పెంపకం దారులకు ఎంత గానో ప్రయోజనకరంగా వుంటుందని భావించగా చివరకు ఏకంగా వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి దారితీయడం గమనార్హం. ఈ స్కాంలో మొదట గచ్చిబౌలి, నాంపల్లి పోలీసు స్టేషన్‌లలో వేరు వేరుగా కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో మంచి బ్రీడ్ గొర్రెలను రైతులకు అందించేందుకు ఈ పథకం ప్రవేశపెట్టగా ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు పశు సంవర్ధక శాఖ అధికారులు వెళ్లి మేలు రకంగా వున్న గొర్రెలను కొని ఇక్కడి రైతులకు సబ్సిడీగా అందించాల్సి వుండగా దానికి విరుద్ధంగా పశు సంవర్ధక శాఖ అధికారులు మధ్యవర్తులు, దళారులతో మాట్లాడి వారిని గొర్రెల రిస్లైక్లింగ్‌కు ముందుగానే ఒప్పించి వారికి కమీషన్ ఇచ్చి, వారి ద్వారా తమకు నచ్చిన జీవాలను కొన్నట్లు ఎసిబి విచారణలో తేలింది. ఇందులో మేలురకం జీవాలు ఎన్ని? మేలు రకంకానివి ఎన్ని?అనేదానిపై లెక్కలు లేవని ఎసిబి అధికారుల విచారణలో తేలింది. దీని తరువాత వీటిని తెలంగాణలో తాము ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇచ్చి ఫోటోలు దిగిన తరువాత వాటిని మరో బృందం లబ్ధిదారులకు, ఆ తరువాత ఇంకో బృందం లబ్ధిదారులకు ఇలా పది అంతకు ఎక్కువసంఖ్యలో లబ్ధిదారులకు ఇవ్వడం ద్వారా పశుసంవర్ధక శాఖ అధికారులు స్కాంకు పాల్పడినట్లు ఎసిబి అధికారులు తేల్చారు. ఈ క్రమంలో లబ్ధిదారులకు కొంత మేర నగదు ఇచ్చి వారు ఎక్కడ ఎవరికీ చెప్పకుండా చూసినట్లు తేలింది. గొర్రెల కోసం గట్టిగా కోరిన కొందరు లబ్ధిదారులకు మాత్రమే గొర్రెలు, మేకలకు ఇచ్చారని, నగదుకు ఒకే అన్నవారికి కొంత మేర డబ్బులు ఇచ్చేసి ఎవరు మాట్లాడకుండా చేయగలిగారని, ఈ క్రమంలోనే దళారులు, మధ్యవర్తులతో పశు సంవర్ధక శాఖ అధికారులు కుమ్మక్కయ్యారని ఎసిబి గుర్తించింది. ఇందుకోసం సర్కారుకు ఇచ్చిన బిల్లులన్నీ నకిలీవని, వాహనాల నంబర్లు కూడా నకిలీవని ఎసిబి విచారణలో తేలింది. ఈ పథకం కోసం సర్కారు అప్పట్లో నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా వెచ్చించగా ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు దారి మళ్లినట్లు ఎసిబి తేల్చింది. ఈ స్కాంలో ఇప్పటి వరకు ఆరుగురు అరెస్టయ్యారు. ఇందులో తాజాగా అరెస్టయిన పశు సంవర్ధక శాఖ మాజీ సీఈఓ సభావత్ రాంచందర్ నాయక్, ఓఎస్‌డి కల్యాణ్ కుమార్‌లు ఈస్కాంలో కీలక భూమిక వహించినట్లు తేలింది. ఈ స్కాం వెయ్యి కోట్ల రూపాయల వరకు వుండడంతో దీనిపై విచారించేందుకు ఈడీ అధికారులు రంగంలో దిగి పూర్తి వివరాలు ఇవ్వాలని ఎసిబితో పాటు పశు సంవర్ధక శాఖ అధికారులకు లేఖలు రాశారు. ●

నవీన్ పట్నాయక్ పార్టీ ఓడిపోవడం ఎంత ఆశ్చర్యకరమో, ఒడిశాలో బిజెపి అధికారంలోకి రావడం కూడా అంతే ఆశ్చర్యకరం. ఐదుసార్లు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన పట్నాయక్ దేశంలోని అతిరథ రాజకీయ నాయకుల్లో ఒకరు. ఆయన పార్టీ అయిన బిజూజనతాదళ్ (బిజెడి)నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించి ఒడిశాను అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపింది. దేశంలో అత్యధికకాలం ముఖ్యమంత్రులుగా ఉన్న ముగ్గురిలో ఆయన ఒకరు. 2000 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో పొత్తు కుదుర్చుకొని అధికారంలోకి వచ్చిన నవీన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి బిజెపికే అధికారాన్ని అప్పగించారు. గత పాతికేళ్లలో ఎదురుకాని ఓటమి ఈసారి నవీన్‌ను ఇంటి బాట పట్టించింది. ఇదిచాలా ఆశ్చర్యకరమైన పరిణామమే. పోటీచేసిన రెండు నియోజకవర్గాలలో పట్నాయక్ స్వయంగా కాంటాబంజి నియోజకవర్గంలో ఓడిపోయారంటేనే ఈ ఎన్నికల్లో బిజెపి ఎటువంటి ప్రభావాన్ని చూపిందో అర్థమవుతుంది. 24 సంవత్సరాలు అప్రతిహతంగా అధికారం చెలాయించిన పట్నాయక్‌కు ఓటర్లు ఎలాంటి షాక్ ఇచ్చారంటే, కేవలం 51 సీట్ల దగ్గరే బిజెడి నిలిచిపోయింది. ముఖ్యమంత్రిగా ఆరోసారిప్రయాణం చేసి దేశంలోనే అత్యధిక కాలం సిఎంగా చేసిన నేతగా సరికొత్త రికార్డు సృష్టించడానికి పట్నాయక్ రంగం సిద్ధం చేసుకొంటుండగా, ఓటర్లు అనూహ్యమైన ఫలితాలను ఇచ్చి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. మొత్తం 147 అసెంబ్లీ సీట్లుఉండగా పట్నాయక్ పార్టీకి 51, కాంగ్రెస్‌కు 14 సీట్లు మాత్రమే లభించాయి. బిజెపి147 సీట్లతో అధికారం కైవసం చేసుకొంది. ప్రధాని మోడీ, అమిత్ షా, ఇతర బిజెపి అగ్రనేతలు ఈసారి ఒడిశాపై ప్రత్యేకంగా దృష్టినిలపడంతో విజయం వారినే వరించినట్లుగా కనిపిస్తుంది. నిజానికి మోడీ, పట్నాయక్ మంచి మిత్రులే. ఆ విషయం వారే పలు సందర్భాల్లో చెప్పారు. అయితే ఈ సారి వారిద్దరు బద్ధవిరోధుల్లా ఎన్నికల ప్రచారంలో కనిపించారు. ఒకరిని ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. పెనుసవాళ్లే విసురుకున్నారు. ఒక దశలో బిజెపి, బిజెడి మధ్యపొత్తుకు కూడా ప్రయత్నించారు కానీ సీట్ల సర్దుబాటు వద్ద బెడిసికొట్టడంతో ఎవరికి వారు ఒంటరిగానే పోటీ చేశారు.

# మారిన దారి..!

**ఎ.వి.వి ప్రసాద్**

బహుశా దానివల్లనో ఏమో! బిజెడి అధికారం కోల్పోయిందనిపిస్తుంది. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని మోడీ తరచుగా ఆందోళన వ్యక్తం చేస్తూ 'ఆయనకు రాష్ట్రాన్ని పాలించే సామర్థ్యం ఉందా' అనే అనుమానం వ్యక్తంచేశారు. బహుశా ఆ వ్యాఖ్యల ప్రభావం కూడా ప్రజలపై కనిపించి ఉంటుంది. ఒకసారి ఎన్నికల ప్రచారంలో నవీన్ చెయ్యివణికిపోతుండగా, ఆయన సహాయకుడైన పాండ్యన్ మైక్‌ను పట్టుకొని, నవీన్ చేతిని పక్కకు తోసివేసిన విడియో అప్పట్లో చాలా సంచలనం సృష్టించింది. దానిని కూడా మోడీ ప్రచారాస్త్రంగావాడుకున్నారు. నవీన్ అంత అనారోగ్యంతో ప్రచారం ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. దీంతో ఆయనకు వయసు పైబడుతోందనీ, ఎక్కువకాలం సిఎంగా కొనసాగలేరనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లిపోయాయి. ఈకారణాలన్నింటివల్ల మొత్తానికి బిజెపి ఆధిక్యత సాధించుకొన్నదన వచ్చు. అయితే అంత ఎక్కువగా సీట్లు, ఓట్లు పడిపోవడమే ఆలోచించవలసిన విషయం. 2019 ఎన్నికల్లో బిజెపికి 23సీట్లుమాత్రమే రాగా, పట్నాయక్ పార్టీకి 112సీట్లు లభించాయి. అంటే 147 సీట్లున్న అసెంబ్లీలో పట్నాయక్ పార్టీకి అత్యధిక సీట్లు రాగా బిజెపి కేవలం 23 స్థానాలతో చాలా వెనుకనే ఉండిపోయింది. అదే తాజా ఎన్నికలొచ్చేసరికి బిజెపికి78 సీట్లురాగా, బిజెడికి 51 సీట్లు మాత్రమే వచ్చాయి. అంటే బిజెడి 61సీట్లు కోల్పోగా, బిజెపికి గత ఎన్నికల కంటె అదనంగా 55 సీట్లువచ్చాయి. అదే విధంగా లోక్‌సభ ఎన్నికల్లో కూడా పట్నాయక్ పార్టీ తన ప్రాభవాన్నిపూర్తిగా కోల్పోయింది. మొత్తం సీట్లు 21 కాగా బిజెపికి 20రాగా బిజెడి ఒక్కసీటును కూడా అందుకోలేకపోయింది. పట్నాయక్ స్వయంగా ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఓడిపోగా, రెండవ నియోజకవర్గంలో బొటాబొటి ఓట్లతో విజయం సాధించగలిగారు. అలా పట్నాయక్, ఆయన పార్టీని సోదిలోకి రాకుండాచేసిన బిజెపి ముఖ్యమంత్రిగామోహన్ చరణ్ మాఝి సిఎంపీఠాన్ని అధిష్టించడంకూడా ఆశ్చర్యకరమే. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాఝిచేత గవర్నర్ రఘువీర్ బుధవారం (12, జూన్)సిఎంగా ప్రమాణంచేయించారు. ఆదివాసి గిరిజననేత అయిన మాఝి రాష్ట్ర 15వ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. ఒడిశాలో తొలిసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడడంతో ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని మోడీతోపాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా పనిచేసిన మాఝి కాకుండా మరో సీనియర్‌నేతకు సిఎంపోస్టు ఇవ్వాలనికూడా బిజెపి తొలుత భావించింది. ఎమ్మెల్యే సురేష్ పూజారి, మన్మోహన్ సమాల్, కెవిసింగ్ అనేమరో ముగ్గురు నేతలు కూడా సిఎం పోస్టుకోసం పోటీపడినా, చివరికి మాఝినే అధిష్టానం ఎంపిక చేయడం విశేషం. మూడు దశాబ్దాలక్రితం గ్రామ సర్పంచ్‌గా రాజకీయప్రస్థానం ప్రారంభించిన మాఝి ప్రమాణస్వీకారోత్సవానికి పట్నాయక్ హాజరు కావడం అన్నిటికంటె ఎక్కువ ఆశ్చర్యం కలిగించిన విషయం. సాధారణంగా ఏ ప్రతిపక్ష నేత ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారానికి హాజరు కారు. కానీ పట్నాయక్ సమావేశానికి హాజరుకావడమేగాక మాఝిని వేదికపైనే అభినందించి తన సౌహార్ధతను చాటుకొన్నారు. పట్నాయక్ సభకురావడం కూడాప్రత్యేక ఆకర్షణగానిలిచింది. వేదికపైన పట్నాయ క్ ఆశీనులుకావడం, మాఝి ప్రమాణంముగియ గానే స్వయంగా వెళ్లి అభినందించడం చూసేవారందరిని విశేషంగా ఆకట్టుకొంది. అధికారపార్టీ కార్యక్రమానికి ప్రతిపక్ష నేతవెళ్లి ఒక కొత్త సంప్రదాయాన్ని సృష్టించిన పట్నాయక్ అధికారాంతం లోకూడా ప్రజల ప్రశంసలందుకోవడం అందరిని ఎంతగానో ఆశ్చర్యపరిచింది. ఇలా ఈసారి ఒడిశా ఫలితాలు అన్నిరాష్ట్రాల కంటె ఎంతో ఆసక్తిదాయకం కావడంకూడా ఆశ్చర్యకరమే. సాంస్కృతికంగా ఎంతో పేరున్న ఒడిశాను కొత్తసిఎం మాఝి ఎటునడిపిస్తారో చూడాలి. ●



మోహన్ చరణ్ మాఝి

ప్రపంచదేశాలను శాసిస్తూ అగ్రరాజ్యంగా భాసిల్లుతున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలపై ప్రపంచదేశాలన్నీ కూడా ఎంతో ఉత్కంఠతో దృష్టిసారిస్తాయి. శత్రుదేశాలైతే అధ్యక్ష ఎన్నికల్లో జోక్యంచేసుకుని అందుకు అనువైన వాతావరణం ఏర్పాటుచేయడంలో నిఘా సంస్థలు కీలకపాత్రపోషిస్తాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తరచూ చైనా, రష్యా దేశాలు జోక్యం ఉందని అమెరికా ఆరోపణలు చేయడం కూడా రివాజే. గత ఎన్నికల్లో రష్యాజోక్యం వల్లనే బైడెన్ గెలిచాడన్న ఆరోపణలుచేయడం, అలాగే ట్రంప్ గెలుపుకోసం అమెరికాలో రష్యావేగులు పనిచేసారన్న ఆరోపణలుపరస్పరం చేసుకోవడం అదొక సాంప్రదాయంగా మారిపోయింది. ఇక రాజకీయ అవసరాలను పక్కనపెడితే ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్ల అభ్యర్థి, ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆరోగ్యం ప్రధాన అంశంగా ప్రస్తావనకు వస్తోంది. 81ఏళ్ల బైడెన్ ఆరోగ్యం క్షీణించిందని, ఆయన అధ్యక్షునిగా కొనసాగే పరిస్థితి లేదంటూ ట్రంప్‌వైపు నిలిచిన రిపబ్లికన్లు విమర్శనాస్త్రాలు ప్రారంభించారు. ఇక డొనాల్డ్‌ట్రంప్ అయితే వేదికపై బైడెన్ ఎలాచేస్తారో నటించిచూపిస్తూ వ్యక్తం చేసిన హావభావాలు అందరికీ నవ్వులు రప్పించాయి. అందరూ అనుకుంటున్నట్లుగానే బైడెన్ ఆరోగ్యం కూడా కొంత క్షీణించిందనే చెప్పాలి. అందరితో కలిసి ఉండేందుకు భిన్నంగా ఎటోపోవడం, చేసిన పనులే మళ్లీమళ్లీచేయడం వంటి వాటిని చూస్తే ఆయనకు మతిమరుపు ఎక్కువ వచ్చిందన్న భావన అమెరికా పౌరుల్లో పెరుగుతోంది. ఇటీవల ఇటలీలోని అపూలియా తీరప్రాంతంలో గుమికూడిన దేశాధినేతలను కాదని, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌వెనక్కి తిరిగి దూరంగా వెళ్లి నిలుచుని ఏదోచూస్తూ ఉండిపోయారు. అక్కడ ఎవ్వరూ లేకపోయినా ఉన్నట్లుగా ఆయన వ్యవహరించిన తీరు ఆయన ఆరోగ్యపరిస్థితిని స్పష్టం చేస్తోంది. అంతేకాకుండా కుడిచెయ్యిపైకి ఎత్తి అక్కడ లేని వారిని పలకరించడం వంటి బైడెన్ చేష్టలు అక్క డకువచ్చిన ఇతర దేశాధినేతలకు సైతం ఆశ్చర్యం కలిగించాయి. అలాగే జర్మనీ అధ్యక్షుడు ఓలాఫ్ షోల్జ్ జన్మదినం కావడంతో ఆయన బర్త్‌డే వేడు కల్లో కూడా ట్రంప్‌వింతగా ప్రవర్తించారు. అంద రూ ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ కరచా లనం చేసుకుంటున్నారు.

# ఇద్దరూ ఇద్దరే..వృద్ధనేతలే!

**గన్ని మోహన్**

బైడెన్‌కు కూడా దేశాధినేతలు కరచాలనం చేసారు. అంతా అయిపోయినా కూడా బైడెన్ తన చేతిని అలాగే చాపి ఉంచి ఎటో చూస్తున్నట్లుగా ఉండిపోయారు. ఈ వైఖరిని పసిగట్టిన ఇటలీ ప్రధాని జార్జియామెలోని బైడెన్ వెంట ఉంటూ ఆయనకు మార్గనిర్దేశనం చేయడం ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఆసక్తికరచర్చకు దారి తీస్తోంది. గతంలో కూడా బైడెన్ వేదికపై ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నపుడు ఒకవైపు వెళ్లాల్సి ఒదిపోయి మరో వైపు వెళ్లడం, కాదని నిర్వాహకులు వెంటఉండి ఆయన్ను వేదిక కిందికి దించడం వంటి సంఘటనలు జరిగాయి. ఇపుడు ఈ అంశాలనే ప్రధాన ప్రచారాస్త్రాలుగా రిపబ్లికన్లు, ట్రంప్ మలుచుకుంటున్నారు. వాస్తవానికి బైడెన్ ప్రస్తుత వయసు 81 సంవత్సరాలు. అయితే డొనాల్డ్‌ట్రంప్ వయసుకూడా తక్కువేమీ కాదు. ప్రస్తుతం 78వ పుట్టిన రోజు వేడుకలను ఈ వారంలోనే జరుపుకున్నారు. ఆయన ఆరోగ్య స్థితికూడా క్షీణిస్తున్నట్లు పరిశీలకులు చెపుతున్నారు. భౌతికంగాను, మానసికంగాను కూడా ట్రంప్ తగ్గుతున్నట్లు విశ్లేషకులఅంచనా. ఇప్పుడు అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిచినా వారికున్న మానసిక చాంచల్యంతో తీసుకునే తొందరపాటు నిర్ణయాలుప్రపంచానికి ఎలా మేలుచేయగలవన్నప్రశ్నలు కూడా ప్రచారంలోకి వస్తున్నాయి. బిలియనీర్ బిజినెస్ మ్యాన్ అయిన ట్రంప్ మాత్రం బైడెన్ ఆరోగ్యంపైనా, ఆయన నడతను కూడా అనుకరిస్తూ హావభావాలుప్రదర్శిస్తూ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాలు వేగవంతం చేసారు. బైడెన్ తడబడుతున్న తీరు, ఆయన చూపరులకు కనిపిస్తున్న తీరును కూడా లఘు విడియోలు సోషల్ మీడియాల్లో విడుదల చేస్తూ ప్రజలు ఆకర్షించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే రిపబ్లికన్లు, ఆ పార్టీ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పి కొట్టే బాధ్యతలు బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ తీసుకున్నారు. ఈ అధ్యక్ష ఎన్నికలు వయసుపై జరుగుతున్న ఎన్నికలు కాదన్నారు. తన భర్త వయసు 81 అయితే ట్రంప్ వయసు కూడా 78 వరకూ ఉంది. అంతోఇంతో ఇద్దరూసమీపంలోనే ఉన్నారు కదా. బైడెన్ సతీమణి జిల్‌బైడెన్ మాత్రం ట్రంప్ వ్యాఖ్యలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ తన భర్త ఇప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నారని, 81ఏళ్లు ఉన్నా ఎంతో వివేకవంతమైన ఆలోచనలతో ముందుకు వస్తున్నారని, అమెరికా ప్రజలకోసం నిరంతరం పనిచేసే ఆరోగ్యం ఆయనకు ఉందంటూ ప్రచారం ఉధృతంచేసారు. పరిశీలకుల్లో మాత్రం అమెరికా చరిత్రలో ఇప్పుడు నవంబరు 5న జరిగే అధ్యక్ష ఎన్నికలనంతరం ఒక వృద్ధ నేత అమెరికా అధ్యక్షుడిగా ప్రపంచానికి పరిచయం కాబోతున్నారని విశ్లేషణలు చేస్తున్నారు. ట్రంప్ అయితే ఆర్థికవ్య వస్థ, అబార్షన్, వలసలు వంటివాటిపై బహిరంగ చర్చలకు ట్రంప్ సిద్ధం అవుతారని, ఆరోగ్యంగా ఉన్న ట్రంప్ బైడెన్‌కంటే ఎంతో మేలన్న భావనను రిపబ్లికన్లు ఎన్నికల తెరపైకితెస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వయసు అనేది కీలకం కాదని, నిర్ణయాత్మకఅంశం కానేకాదని అమెరికా చరిత్రలో ఇలా చాలాసార్లు జరిగాయంటూ చరిత్రకారులు చేస్తున్న విశ్లేషణల్లో కూడా కొంత వాస్తవం లేకపోలేదు. అధ్యక్షుడికి అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా ఉందని శ్వేత సౌధం వైద్యులే తేల్చారు. సైనస్ సర్జరీ కూడా జరిగింది. వయసురీత్యా వచ్చే దోషాలే కానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత మార్చిలో శ్వేతసౌధం వైద్యులే తేల్చేసారు. డెమొక్రాట్ అభ్యర్థిగా జోబైడెన్ మళ్లీ విజయం సాధించినా, అటు రిపబ్లికన్ల పరంగా డొనాల్డ్‌ట్రంప్ విజయం సాధించినా వృద్ధనేతలే ఇప్పుడు ప్రపంచ అగ్రరాజ్యానికి శాసనకర్తలవుతారన్నది మాత్రం నిర్వివాదాంశం. ●



జోబైడెన్

# ఎన్నికల ఫలితాలపై అమెరికా పత్రికల స్పందన

**బి. లలితానంద ప్రసాద్**

ఎంతో ఆసక్తికరంగా ప్రశాంతంగా జరిగిన పార్లమెంటు ఎన్నికలు, అనంతర ఫలితాలు ఎంతో ఉత్కంఠను కలిగించాయి. అంతకుమించి దేశీయంగా అంతర్జాతీయంగా సంభ్రమాశ్చర్యానికి గురిచేశాయి. ప్రతిస్పందనలో అగ్రరాజ్యం అమెరికా పత్రికలు మరింత ముందున్నాయి. వాటన్నింటిలో మన ప్రత్యేకత, విశిష్టతలకు పలు కారణాలు గలవు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగానేకాక అంతర్జాతీయ కీలక అంశాలలో మన సూచనలు అభిప్రాయాలు పరిగణనీయం. ఇలాంటి కారణాలేకాక ఇక్కడ గత దశాబ్దంగా జరుగుతున్న అనూహ్య పరిణామాలు వారి ప్రత్యేక ఆసక్తికి కారణాలు. అమెరికాలో ప్రముఖ పత్రికలు న్యూయార్క్‌టైమ్స్, వాషింగ్టన్ పోస్ట్, వాల్‌స్ట్రీట్ జర్నల్ కూడా భారత పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను, వాటికి సంబంధించిన విషయాలను ప్రముఖంగా ప్రచురించాయి. కొన్ని అంశాలకు సంబంధించి ఎవరికివారే ఏకీకృత సమాంతర స్పందనలు రావడం గమనార్హం. న్యూయార్క్‌టైమ్స్‌లో సంపాదక పేజీ వ్యాసమే కాక ప్రపంచ వార్తల పేజీలలో మరో రెండువ్యాసాలు ప్రచురించింది. మొదటిది ఎన్నికలు, ప్రధానికి సంబంధించినవి. మిగతా రెండింలో ఒకటిరాహుల్ గాంధీకి మరొటీ మోడీకి సంబంధించినది. వీటిలో మన దేశంలోని ఆయా గతం తాలూకు పరిణామాలు ఒకింత సమగ్రంగా ఇచ్చారు. ఇక వాషింగ్టన్ పోస్టు, వాల్‌స్ట్రీట్ జర్నల్ రెండింటిలో మనలాగే మెయిన్‌పేజీలో ప్రముఖంగా ప్రారంభించి లోపలిపేజీలో వివరంగా విశ్లేషించారు. వీటన్నింటిని సంక్షిప్తంగా క్రోడీకరించి ఏకగ్రీవంగా ప్రస్తావించింది ఒక మేర, మరో విధంగా నిర్దిష్టంగా ఎండకట్టినవి. ఎన్నికల సందర్భంగా ప్రధాని ప్రచార తీరు, జోరు, హోరు పోరు గురించి. ప్రజలను పీడించే ముఖ్య సమస్యలైన నిరుద్యోగం, ఆర్థికం లాంటి పూర్తి విస్మరణ, మత విద్వేషాలు చిచ్చు రగిలించి భావోద్వేగాల ప్రకోపింపచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం, మతం పేరుతో సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడం, అందరికీ దేశమంతా ప్రాతినిధ్యం వహించాల్సిన ప్రధాని కొందరిని పూర్తిగా పక్కనపెట్టడం, వారిపై చొరబాటుదారులు, అధిక సంతానం కంటారు, లాంటి ప్రేలాపనలు, ప్రజాస్వామ్యంలో తాను ఒక దైవాంశ సంభూతుడిగా ప్రకటించడం, ప్రదర్శించడం. ఇంతఎంత జరిగినా కార్పొరేట్ చేతిలో మీడియా ఆయనకు అన్నివిధాల కొమ్ముకాయడం. కార్పొరేట్ల సాహచర్య అండదండలు ఏస్థాయిలో తెలపడం, ప్రభుత్వం, పార్టీయంత్రాంగం, సమస్తం ఏకవ్యక్తిమయం లాంటివి అనేకం. వీటి విడివిడి విహంగ వీక్షణం వారి దృష్టికోణం నుండి వారి మాటల్లోనే మరింత స్పష్టం. వీటి ద్వారా ఆయా అంశాల్లో సదవగాహన, సదాలోచన, సద్వివేకంతో మేధాసంపత్తి పెంపొందించుకుని మానవాళి అందరి శాశ్వత బహుళప్రయోజనాలపై నిజాయితీగా కృషి చేయడానికి అవకాశం అందరితోపాటు సంబంధితులకు లభిస్తుంది. న్యూయార్క్ టైమ్స్ పత్రికవ్యాస ఆరంభంలోనే ఈ జనవరిలో ప్రధాని అయోధ్య పర్యటన ప్రచారపర్వానికి తెరతీసినట్లు తెలిపిఅనంతరం 1528నాటి బాబ్రీ మసీదు విధ్వంసం తదనంతరం జరిగిన నరమేధంలో రెండువేల మంది మరణించడం, అందులో అత్యధికులు ముస్లింలు కావడం, అప్పటి విధ్వంసం శకలాలు దేశీయంగా దశాబ్దాల తరబడి పెచ్చరిల్లిన మతపర ఉద్వేగాలు ప్రస్తావించింది. అలాగే ఈ ప్రారంభోత్సవంలో మిగతా నాయకులలా కాకుండా నేను ఒక్కడినే మాట నిలబెట్టుకున్నాను అన్నారు. ఇది నూతన శకానికి నాంది అన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసంతో ప్రజానీకాన్ని దేశ పునర్నిర్మాణానికి ఎన్నికల్లో తనకు 400 సీట్లు ఇవ్వండని కోరారు. ఆయన ఇంతటి ఆత్మవిశ్వాసానికి కారణాలు వేగవంత వృద్ధితో దేశం ముందుకు వెళ్లడం. జనాభా చైనాని దాటడం, ఉక్రెయిన్ యుద్ధం, పర్యావరణ సంక్షోభం లాంటి అంతర్జాతీయ అంశాల్లో ఇండియా అభిప్రాయాల ప్రాధాన్యత లాంటివి కారణం. ప్రధానికి చెందినపార్టీకి గతం కన్నా 60కు మించితక్కువ స్థానాలు రావడమేకాకఅయోధ్య ఉన్న పార్లమెంటు స్థానాన్నికోల్పోవడం ప్రధానంగా పేర్కొంది. ఆలయం ఆనందకరం కానీ ప్రజలు బిజెపితో విసుగు




చెందారు అనిఅన్నారు స్థానిక వ్యాపారస్తుడు. ప్రజలు ఎల్లప్పుడూ కులాలు, మతాలు లేక ఆలయ రాజకీయాలకు లొంగరు. వారు కోరేది అభివృద్ధి అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి పెద్ద సంవత్సరం. ఎన్నికలు ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ లాంటిది. డజన్ల కొలదీ దేశాలలో ఎన్నికలు జరుగుతున్నాయి. దాదాపు అర్థప్రపంచం ప్రాతినిధ్యం ఇందులో. కానీ నియంతృత్వం పోగడలు నానాటికీ పెరుగుతున్నాయి. ఫ్రీడమ్ హౌస్ తాజాగా గమనించింది. అనేక విధాల ప్రపంచ పౌరుల స్వేచ్ఛకుదించుకుపోతున్నది. సూటిగా గత 18సంవత్సరాల నుండి ఇండియా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా స్థాయి కలిగింది. ప్రభుత్వం అన్నిరకాల స్వేచ్ఛను హరించే ధ్యేయంతోఉంది. ఒకప్పుడు స్వతంత్రంగా మీడియాగా ప్రసిద్ధిగాంచిన మీడియా ఆయన దాడులతో పూర్తిగా బలహీనపడింది. ఆయన విమర్శకులను, ప్రత్యర్థుల్ని జైలుపాలు గావించడం, మతపర విద్వేషాలు రెచ్చగొట్టడం, ప్రతిచోట ముస్లింల ప్రస్తావనతో వారు దేశంలో 14శాతం ఉన్నప్పటికీ వారిని చొరబాటుదారులుగా అభివర్ణించారు. వారి హిందువుల సంపద, అధికారం తిస్కరిస్తారు అన్నారు. ఇది జాతీయవాద ఇండియన్ ఎడిషన్లో ప్రపంచవ్యాప్తంగా చక్కర్లు కొడుతుంది. ఒకసారి వెనక్కి చూస్తే బిజెపి తిరిగి ఎన్నికల బలహీనతలు స్పష్టం. అవును ఇండియా ఆర్థికంగా వేగంగా వృద్ధిచెందుతుంది. కానీ మెరిసే మౌలిక సదుపాయాలు ప్రాజెక్టులు ఉన్నతసాంకేతిక తయారీకి ఎంతగా పెరిగిఉన్నా ఈవృద్ధి తగురీతిలో, స్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదు. పైగా ద్రవ్యోల్బణం స్థిరంగా ఎక్కువగానే ఉంది. పెరిగిన ఆహార పదార్థాల ధరలు పేదలను నరకయాతన పెడుతున్నాయి. సంపద అంతా కొద్దిమంది వ్యాపారవేత్తలకు పరిమితం కాగా అసమానతలు అంతకంతకు అనంతంగా పెరిగిపోతున్నాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక కూడా అనేక పై అంశాలతో పాటు కొన్ని ప్రత్యేకంగానే ప్రస్తావించింది. ప్రతిపక్షాలు ఓటమిని అంగీకరించలేదు. దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన జాతీయ కాంగ్రెస్ జనాదరణ పూర్తిగా కోల్పోయినా ఇప్పుడు తన సంఖ్యాబలాన్ని రెట్టింపు చేసుకోగలిగింది. గతంలోకన్నా ఎంతో మెరుగైన ఫలితాలను సాధించింది. రాజకీయ విశ్లేషకులు ఈ ఫలితాల కారణంగా మోడీ ప్రతిష్ట మసకబారింది అంటున్నారు. దీర్ఘకాలంగా ఈ 73యేళ్ల నేత తన జనాకర్షణతో ఓట్లు రాబట్టగలిగారు. దేశమంతా విస్తృత ప్రచారం చేశారు. ఫలితాలు మోడీ బ్రాండ్ని పలచన గావించాయి. ఉద్యోగ అవకాశాల కొరత, ఆర్థిక అభివృద్ధి లాంటివి ప్రస్తావించారు. రాజకీయ పరిశీలకుల ప్రకారం ఓటర్లు బ్యాలెట్ ద్వారా ఆర్థికవిషయాల్లో తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. అయోధ్య ఆలయం నిర్మాణంలో 80 శాతం హిందువులు ఆయన వైపుఉన్నారు. కానీ జరిగింది ఇందుకు భిన్నం. అందుకు పైన ఉదహరించిన కారణాలు పేర్కొంది. మాల్కం దర్శన్, హెడ్‌ఆఫ్ ఎమర్జింగ్ మార్కెట్స్ స్ట్రాటజీ, న్యూయార్క్‌లోని గ్లోబల్ ఎక్స్ ఈటీఎఫ్ ఫండ్ మేనేజ్మెంట్ ఫర్మ్ తయారీ రంగానికి కావలసిన మౌలిక సదుపాయాలు పునాదితో ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచే దేశీయ, విదేశీ పెట్టుబడులు ఆకర్షించగలదని ఆశిస్తున్నారు. దీనికి యాపిల్ సంస్థ చైనా నుండి ఇండియాకు రావడం ప్రస్తావించింది. అలాగే వార్షిక ఎనిమిది శాతం ఆర్థిక అభివృద్ధితో ఆశించిన లక్ష్యం 30ట్రిలియన్ డాలరు 2047నాటికి సంపన్నదేశంగా సాధించే దిశగా సాగటానికి ఈసంకీర్ణ ప్రభుత్వం ఎంతగా సానుకూలం అయ్యేది చూడాలి. ఇకముందు సంకీర్ణ భాగస్వామ్యంతో సర్దుబాటు చేసుకోకతప్పదు. వాషింగ్టన్‌పోస్ట్ పత్రిక అదనంగా కొన్నిఅభిప్రాయాలు ఇచ్చింది. ఇండియాలో ప్రజాస్వామ్యం నశించడంలేదు మనం అనుకున్నట్లు. ఇది నిజంఅన్నా దేవేష్‌కపూర్ రాజకీయ శాస్త్రవేత్త, జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్, ఇంటర్నేషనల్ స్టడీస్ కొనసాగిస్తూ ఎన్నికలు నిరూపించాయి ఓటర్లకు స్వతంత్ర ఆలోచన ఉన్నట్లు. లేకుంటే ఇలాంటి తీర్పు వచ్చేదికాదుఅన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలతీర్పు దైవశాసనం అంత ముఖ్యం. ఈ విషయం వాషింగ్టన్ పోస్టు ప్రస్ఫుటంగా ప్రచురించింది. నిజానికి ఇది అతనిదేకాదు ఈదేశంలో ప్రతిస్ఫటిక స్వచ్ఛమైన, నిర్మలమైన, నిజాయితీతో సర్వజన శ్రేయస్సు సదా కోరుకునే హిందువుల ప్రతి ఒక్కఆశ, ఆకాంక్ష. భవిష్యత్తులో అయినా అలా ఉంటుందని ఉండాలని ఆశిద్దాం. ●

## కేంద్రంలోని ఎన్డీయే సంకీర్ణం
# ఎప్పుడైనా కూలిపోవచ్చు

### కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, జూన్ 15:** కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మోడీ సర్కార్ పొరపాటుగా ఏర్పాటయిందని, ఏ క్షణమైనా కూలిపోతుందని జోస్యం చెప్పారు. మోడీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వానికి పూర్తి సంఖ్యాబలం లేదు. ఇది మైనార్టి ప్రభుత్వం. ఎన్డీయే సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు. కానీ ప్రభుత్వం కూలిపోవాలని మేం కోరుకోవడం లేదు. దేశానికి మంచి జరగాలి. అందుకోసం కలిసికట్టుగా పనిచేయాలని మేం ఆశిస్తున్నాం. కానీ ప్రధానికి మాత్రం మంచిని కొనసాగించే అలవాటు లేదు. ఏదేమైనప్పటికీ దేశాన్ని బలోపేం చేయడం కోసం మేం పూర్తి సహకారం అందిస్తాం అని ఖర్గే వ్యాఖ్యానించారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడి వ్యాఖ్యలపై ఎన్డీయే మిత్రపక్షాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాలను గుర్తు చేస్తూ ఖర్గేపై విమర్శలు గుప్పించాయి. మెజారిటీ రాకుండానే పివి నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాలను నడిపించలేదా? కాంగ్రెస్ చరిత్ర గురించి ఖర్గేకు గుర్తు లేదా? అని జెడియూ నేత ఒకరు ఎద్దేవాచేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 293 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే. గత రెండుసార్లు సొంతంగా మెజారిటీ మార్క్ దాటిన బిజెపి ఈసారి 240సీట్లకు పరిమితమవడంతో కాంగ్రెస్ ఇలాంటి విమర్శలు గుప్పిస్తోంది. అయితే 1991లో కాంగ్రెస్‌కు కూడా 244 స్థానాలు దక్కగా మిత్రపక్షాలతో కలిసి పివి నరసింహారావు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2004లో కాంగ్రెస్ 114 స్థానాల్లో గెలుపొందగా మిత్రపక్షాల అండతో మన్మోహన్ ప్రధాని అయ్యారు.



## మళ్లీ వివాదంలో కేట్‌మిడిల్టన్ ఫొటో

**లండన్, జూన్ 15:** బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్‌కు సంబంధించిన మరో ఫోటో విమర్శల్లోకి వెళ్లింది. గతంలో ఆమె మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో దిగిన ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేయగా అది నకిలీ ఫోటో అంటూ నెట్టింట విమర్శలు వెల్లువెత్తాయి. దీనితోజరిగిన పొరపాటును అధికారికంగా అంగీకరించి క్షమాపణ చెప్పారు. ఇపుడు తాజాగా మళ్లీకేట్ మిడిల్టన్‌కు చెందిన మరోఫోటో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే ఈ ఫోటో కూడా మార్ఫింగ్ ఫోటో అంటూ నెటిజన్లు విమర్శిస్తున్నారు. దీనిపై బ్రిటన్‌రాజకుటుంబం స్పందన బయటికిరాలేదు. బ్రిటన్‌రాజు ఛార్లెస్ పెద్దకోడలు, ప్రిన్స్ విలియమ్ సతీమణి, వేల్స్ యువరాణి కేట్ మిడిల్టన్ చాలారోజులు బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. దీనితో సోషల్‌మీడియా వేదికగా పెద్ద ఎత్తున ఆందోళనలు వెల్లువెత్తాయి. యువరాణి ఏమయ్యారంటూ నెటిజన్లు ప్రశ్నలు కురిపించారు. కొద్దిరోజులకు మదర్స్‌డే సందర్భంగా పిల్లలతో ఉనన కేట్ మిడిల్టన్ ఫోటో విడుదలచేసారు. ఇది నకిలీ ఫోటో అంటూ విమర్శలు రావడంతో తప్పు ఒప్పుకుని క్షమాపణలుచెప్పారు. ఇక అనంతరం ఆమె ఆరోగ్యంపై అధికారికప్రకటన వచ్చింది. కేట్ మిడిల్టన్ కేన్సర్‌తో బాధపడుతున్నారని, శస్త్రచికిత్స జరిగిందని, కోలుకుని త్వరలో వస్తారని ప్రకటన వచ్చింది. కేన్సర్‌ప్రకటన వెలువడిన ఇన్నాళ్లకు కేట్ మిడిల్టన్‌కు చెందిన మరో ఫోటో సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. అందులో ఓ చెట్టుదగ్గర నిలబడినట్లుగా ఉన్న చిత్రం విడుదలచేసారు. ఇపుడు ఇది కూడా మార్ఫింగ్ ఫోటో అంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై రాజకుటుంబం స్పందన తెలియాల్సి ఉంది.

## వారణాసిలో ప్రధాని మోడీ పిఎంకిసాన్ నిధులు విడుదల



**న్యూఢిల్లీ, జూన్ 15:** ప్రధాని నరేంద్రమోడీ పాలన బాధ్యతలుచేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈనెల 18వ తేదీ తన నియోజకవర్గం వారణాసి పర్యటనకు వెళుతున్నారు. ఈ పర్యటనకు ఒక ప్రాధాన్యత కూడా ఉంది. అదేరోజు ప్రధానమంత్రి వారణాసిలో రైతులకుఏటా అందించే పిఎంకిసాన్ 17వ వాయిదా మొత్తం 20 వేల కోట్లను విడుదలచేస్తారు. దేశంలోని 9.26 కోట్లమంది రైతులకు ఈ నిధులు ప్రయోజనకరం అవుతాయి. అంతేకాకుండా వారణాసిలో సుమారు 30 వేలమందికిపైగా స్వయం సహాయ కబ్బృందాలకు సర్టిఫికేట్లు పంపిణీచేస్తారు. వీరంతా కృషి సఖీలకింద తర్ఫీదు పొందినవారే. వీరిని పారా ఎక్స్‌టెన్షన్ వర్కర్లుగా సేవలు వినియోగించుకుంటారు. వ్యవసాయ పనుల్లో సహచర రైతులకు వీరు సేవలందిస్తారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగం సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గడచిన దశాబ్దకాలంలో వ్యవసాయం పట్ల ప్రధాని అత్యంత ప్రాధాన్యతతో శ్రద్ధ చూపించారని, అనేక కీలకమైన రైతు సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానిగా ప్రమాణం చేసిన వెంటనే మోడీజీ మొట్టమొదట పిఎం కిసాన్ 17వ విడత నిధులు విడుదలకు సంబంధించిన ఫైలుపైనే సంతకంచేసారని శివరాజ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. పిఎం కిసాన్‌కింద రైతులకు సాలీనా ఆరువేల రూపాయలు విడు వాయిదాల్లో కేంద్రం విడుదలచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ 3.04 లక్షలకోట్లరూపాయలు 11 కోట్ల మంది రైతులకు అందించిందని అన్నారు. యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇతర రాష్ట్ర,కేంద్ర మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. కృషి సఖీ స్కీంపైనా మంత్రి వివరిస్తూ 90వేల మంది మహిళలు ఎస్‌హెచ్‌జిలనుంచి పారాఎక్స్‌టెన్షన్ వ్యవసాయ కార్యకర్తలుగా శిక్షణ పొందారని, దీనివల్ల కుటుంబంలో వారికి అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఇప్పటివరకూ 34 వేలమంది కృషి సఖిలు శిక్షణపొదారని, మొత్తం 70వేలమందికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. మొత్తం 12రాష్ట్రాల్లో ఈ కృషి సఖిలను తర్ఫీదు నిస్తున్నట్లు చెప్పారు. గుజరాత్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్, కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో వీరికిశిక్షణ ఇస్తున్నట్లుచెప్పారు. వ్యవసాయరంగానికి 100 రోజులప్రణాళికను అమలుచేస్తున్నట్లు తెలిపారు.

## హామీల అమలుకోసం పెట్రోడీజిల్‌పై కర్ణాటక ట్యాక్స్ పెంపు



**బెంగళూరు, జూన్ 15:** కర్ణాటకలో పెట్రోలు డీజిల్ ధరలు ఒక్కసారిగాపెరిగాయి. లీటరుకు మూడురూపాయలు చొప్పునపన్ను విధించారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఈ కొత్తపన్ను ఈనెల 15నుంచే అమలులోకి వచ్చింది. కర్ణాటక సేల్స్‌ట్యాక్స్ పెట్రోలుపై 25.92 శాతం నుంచి 29.84 శాతానికి పెంచుతున్నట్లుప్రకటించింది. అలాగే డీజిల్‌పై లీటరుకు 14.3 శాతంనుంచి 18.4శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించింది. దీనితో పెట్రోలు డీజిల్ ధరలు కర్ణాటకలో లీటరుకు మూడు రూపాయలు, రూ.3.05 చొప్పున పెరగనున్నాయి. సంపన్నులు పెట్రోలు కొనుగోలుచేసే శక్తి ఉంటుందని మాలాంటివాళ్లు ఏంచేయాలని మధ్యతరగతి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కర్ణాటక ప్రభుత్వం ఇటీవలి ఎన్నికల్లో ప్రకటించిన హామీల అమలుకోసం ఏటా 50వేల కోట్లనుంచి 60 వేల కోట్ల వరకూ ఖర్చవుతోంది. ఫైగా ట్రెజరీపై భారం పడుతోంది. ఈభారం భర్తీకోసం ఇపుడు పెట్రోలు డీజిల్‌పై రాష్ట్రప్రభుత్వ సుంకాలను పెంచేసింది. దీనివల్ల సుమారు 2500 నుంచి 3000 కోట్లవరకూ సమకూరవచ్చని అంచనా. కర్ణాటక పెట్రోలు డీజిల్ డీలర్ల అసోసియేషన్ ప్రకారం బెంగళూరులో లీటర్ పెట్రోలు 102.86 రూపాయలు కాగా డీజిల్‌ధర 88.94రూపాయలుగా అమలవుతుందని పెరిగిన ధరలు వెంటనే అమలుకు వస్తాయని ఆర్థికశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ఇరాన్‌కు జి7 కూటమి దేశాల హెచ్చరిక



**అపూలియా(ఇటలీ),జూన్ 15:** ప్రపంచంలోని ఏడుశక్తివంతమైన సంపన్న దేశాలు ఇరాన్‌ను హెచ్చరించాయి. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సహాయం చేయడం మానేయాలని, బాలిస్టిక్ క్షిపణులు,యుద్ధసంబంధిత సాంకేతికతలను రష్యాకు బదిలీచేయవద్దని కోరుతున్నామని అగ్రరాజ్యాధినేతలు హెచ్చరించారు. ఇదినేరుగా యుద్ధాన్ని ప్రోత్సహిస్తుందని, యూరోపియన్ భద్రతకు ముప్పు కలిగిస్తుందని వెల్లడించింది. ఫిబ్రవరిలో ఇరాన్ రష్యాకు పెద్దసంఖ్యలో శక్తివంతమైన ఉపరితలంనుంచి ఉపరితలానికి ప్రయోగించే బాలిస్టిక్ క్షిపణులను అందించిందని ప్రముఖ వార్తాసంస్థ కథనం ప్రచురించింది. తర్వాత బ్రిటన్ రక్షణ కార్యదర్శి గ్రాండ్ షాప్స్ కూడా ఈ వాదనను మళ్లీ లేవనెత్తారు. ఇరాన్ రష్యా చాలా ప్రతిష్టాత్మకమైన ఒప్పందం దిశగా ముందుకు సాగుతున్నాయి. ఇది మాజీ అధ్యక్షుడు హసన్ రౌహానీహయాంలో రూపొందించారు. ఇబ్రహీం రైసీ ఈ ఒప్పందం ప్రకటించారు. 2022లో పుతిన్‌తో సమావేశమై ముసాయిదాను అందించిన తర్వాత ఈ వ్యూహాత్మక సహకారం 20ఏళ్లలో ఇరుదేశాలమధ్య సంబంధాలను నొక్కి చెపుతుందని రైసీ చెప్పారు. ఈ ఏడాది ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని భావించారు. అయితే మిత్రదేశమైన ఇరాన్‌నుంచి కొన్ని సమస్యల కారణంగా ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు రష్యా గతవారంలో వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధం వేళ ఇరాన్, రష్యా రెండుదేశాలపైనా పాశ్చాత్యదేశాలు ఆంక్షలు పెంచుతున్నాయి. ఉక్రెయిన్ యుద్ధంలో ఇరాన్ రష్యాకు వందలాది కమికేజ్‌డ్రోన్లు సరఫరా చేసింది. ఇరాన్ తన బాలిస్టిక్ క్షిపణులను రష్యాకు ఇవ్వడానికి ఆలోచిస్తున్నట్లు కూడా వార్తలందాయి. గాజాపై ఇజ్రాయిల్, రష్యా ఉక్రెయిన్‌పైయుద్ధాలపట్ల జి7 కూటమి తీవ్రంగా స్పందించింది. ఈ రెండు యుద్ధాల్లో ఇరాన్ పాత్రను విశ్లేషించారు. అందుకోసమే జి7 కూటమి ఇరాన్‌ను తీవ్రస్థాయిలో హెచ్చరించింది.

## మంత్రిపదవి ఛాన్స్‌వస్తే వదులుకోను..
# అజిత్‌పవార్ సతీమణి సునేత్ర పవార్



**ముంబయి,జూన్ 15:** కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి అవకాశం వస్తే తప్పకుండా స్వీకరించేందుకు తాను సిద్ధమేనని మహారాష్ట్ర డిప్యూటి సిఎం అజిత్‌పవార్ సతీమణి సునేత్రా పవార్ అన్నారు. ఇటీవలే లోక్‌సభ ఎన్నికల్లో ఎన్సీపీ శరద్‌పవార్ పార్టీకంచుకోట స్థానం అయిన బారామతిలో పోటీచేసి ఆ పార్టీనేత సుప్రియా సూలే చేతిలో ఓటమి పాలయ్యారు. అయితే తాజాగా సునేత్రాపవార్ రాజ్యసభ ఉప ఎన్నికలకోసం నామినేషన్ దాఖలుచేసారు. ఇక్కడ ఆమెకు ప్రత్యర్థి లేకపోవడంతో సునేత్రా గెలుపు ఖాయమని తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియా అడిగినప్రశ్నకు సునేత్ర మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా అవకాశం వస్తే కచ్చితంగా స్వీకరిస్తానని, ఆ అవకాశం వినియోగించుకుంటానని చెప్పారు. బారామతిలో మేం ఘోరంగా ఓడిపోయాం. ఓటమికి గల కారణాలపై విశ్లేషణచేస్తాం. తగిన క్షేత్రస్థాయి చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. మహారాష్ట్రలో ఎన్సీపీ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి కూటమిలో భాగంగా ఒక్కసీటు కూడా దక్కించుకోలేకపోయింది. దీనితో ఈపార్టీకి కేంద్ర కేబినెట్‌లో అవకాశం దక్కలేదు. ఈపార్టీకి చెందిన సీనియర్ నాయకుడుప్రఫుల్‌పటేల్‌కు కేంద్ర సహాయ మంత్రి ఇస్తామని బిజెపి ప్రతిపాదించింది. ఆయన గతంలోనే కేంద్ర కేబినెట్ మంత్రిగాపనిచేసి ఉండటంతో బిజెపి ఇచ్చిన సహాయ మంత్రి పదవి ఆఫర్‌ను ఆయన తిరస్కరించిన సంగతి తెలిసిందే.

## దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామ్‌ఫోసా ఎన్నిక


**దర్బన్, జూన్ 15:** దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా సిరిల్ రామాఫోసా రెండోసారి ఎన్నికయ్యారు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్సీ), ప్రతిపక్ష పార్టీల మధ్య కుదిరిన ఒప్పందం వల్ల ప్రభుత్వ ఏర్పాటు సాధ్యమైంది. రామాఫోసాకు చెందిన ఎఎన్సీ, డెమోక్రటిక్ అలియన్స్, ఇతర చిన్న పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయి. విజయం ఖరారు అయిన తర్వాత రామ్‌ఫోసా ప్రసంగించారు. కొత్త కూటమి ప్రభుత్వాన్ని ఆయన



కొనియాడారు. దేశం మంచి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఓటర్లు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగిన తాజా ఎన్నికల్లో ఎఎన్సీకి 40 శాతం, డిఎకు 22 శాతం ఓట్లు పోలయ్యాయి. కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని అసాధారణ చర్యగా ఎఎన్సీ ప్రధాన కార్యదర్శి ఫికిలే మలులా తెలిపారు. కొత్తగా ఏర్పాటు అయిన రామాఫోసా సర్కారు కేబినెట్‌లో డిఎ పార్టీ సభ్యులు కూడా ఉండనున్నారు. ఎఎన్సీ, డిఎ కూటమి మాత్రమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సౌతాఫ్రికన్లు ఒపీనియన్ పోల్స్‌లో అభిప్రాయపడ్డారు. దశాబ్దాలపాటు ప్రత్యర్థులుగా ఎఎన్సీ, డిఎ పార్టీలు ఇప్పుడు కలిసికట్టుగా పోటీచేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. దాదాపు 30 యేళ్ల తర్వాత ఎఎన్సీ పార్టీ పార్లమెంట్‌లో మెజారిటీ కోల్పోయింది.

# వాళ్లు ప్రేమలో పడి పెళ్లిచేసుకున్నారు

**బీజింగ్, జూన్ 15:** ప్రేమకు వయసుతో పనిలేదు ప్రేమ గుడ్డిదని కూడా చాలామంది చెపుతుంటారు. అది నిజమేననేందుకు నిదర్శనంగా చైనాలో ఒక వింత ప్రేమ వివాహం జరిగింది. దేశంలోనే హువేయి ప్రావిన్స్‌లో ఓ వృద్ధాశ్రమంలో ఈ ప్రేమకథ మొదలయింది. వృద్ధాశ్రమంలో ఉంటున్న 80ఏళ్ల వృద్ధుడు లీ అక్కడే పనిచేసే 23ఏళ్ల జియా ఫాంగ్‌లు ఇద్దరూ ప్రేమలో పడ్డారు. మొదట వృద్ధుడు లీ ఉద్యోగిని జియాను ప్రేమిస్తున్నట్లు చెప్పడంతో ఆ తర్వాత ఆమె కూడా ఆతడి లవ్ ప్రపోజల్‌కు ఆమోదం తెలిపింది. ఈవిషయం వినేందుకు విచిత్రంగా ఉన్నా అదే నిజం. మొదట వీరిద్దరిమధ్య మంచి స్నేహం ఏర్పడింది. అయితే వారి స్నేహం కాస్తా ప్రేమగా మారి తర్వాత పెళ్లికి దారితీసింది. ఇకపోతే యువతి ఆ వృద్ధుడిలో పరిణతి, విజ్ఞానాన్ని ఇష్టపడగా ఆ వృద్ధుడు ఆ అమ్మాయి అందానికి ఆకర్షితుడయ్యాడు. ఇకపోతే ఈ విషయం తెలుసుకున్న ఆ యువతి కుటుంబం వివాహానికి అంగీకరించకపోవడంతో ఆమె బంధువులతో సంబంధాలను తెంపుకుని వృద్ధుడిని పెళ్లిచేసుకోవాలని నిర్ణయించింది. వారిద్దరివివాహానికి కుటుంబసభ్యులు కూడా ఎవ్వరూ హాజరుకాలేదు. చిన్న కార్యక్రమం తరహాలో వీరి వివాహం జరిగింది. ఆ ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిద్దరిమధ్య



ఉన్న ప్రేమను తెలిపే ఫోటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.



## ఇందిరాగాంధీ మదర్ ఆఫ్ ఇండియా
### కేంద్ర మంత్రి సురేష్ గోపి వ్యాఖ్యలు

**తిరువనంతపురం, జూన్15:** కేరళలోని త్రిశూర్ లోక్‌సభ స్థానం నుంచి బిజెపితరఫున ఎన్నికైన సినీ నటుడు సురేశ్‌గోపి కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీని 'మదర్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించారు. కేరళకు చెందిన కాంగ్రెస్ మాజీ సిఎం కరుణాకరన్, మార్క్సిస్టు నేత ఇకె నాయనార్‌లు తన రాజకీయ గురువులుగా పేర్కొన్నారు. మోడీ కేబినెట్‌లో సహాయమంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం త్రిశూర్‌లో పర్యటించారు. కరుణాకరన్ స్మారకమైన మురళీ మందిరాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన గురు సమానులైన కరుణాకరన్‌కు నివాళులర్పించేందుకు ఇక్కడికి వచ్చానని సురేశ్ గోపి పేర్కొన్నారు. మార్క్సిస్టు నేత నాయనార్, ఆయన భార్య శారద టీచర్‌ను సైతం తల్లిదండ్రులతో సమానంగా భావిస్తానని చెప్పారు. కన్నూర్‌లోని నాయనార్ నివాసాన్ని ఇటీవలే సందర్శించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీని మదర్ ఆఫ్ ఇండియాగా అభివర్ణించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మూలపురుషుడు కరుణాకరన్ అని చెప్పారు. పాలనా విషయాల్లో ఆమె సాహసోపేత నిర్ణయాలు తీసుకునేవారని పేర్కొన్నారు. 2019 లోనే మురళీమందిరాన్ని సందర్శించాలని అనుకున్నానని, రాజకీయ కారణాల వల్ల అప్పట్లో కుదరలేదన్నారు. త్రిశూర్ స్థానం నుంచి సురేశ్‌గోపి విజయం సాధించారు.

## మరోసారి 'మెలోడీ' మూమెంట్: మోడీ, మెలోని మరో సెల్ఫీ వైరల్



**రోమ్, జూన్ 15:** ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీతో ఇటలీప్రధాని జార్జియా మెలోనీ సెల్ఫీ దిగారు. 'మెలోడీ' పేరుతో ఆ ఫొటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ అయ్యింది. తాజాగా మరోసారి వీరిద్దరూ స్వీయచిత్రం తీసుకున్నారు. దీంతో ఈ 'మెలోడీ' మూమెంట్ మళ్లీ ట్రెండింగ్‌గా మారింది. ఇటలీలోని అపులియా వేదికగా జి7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రధాని మోడీకి ఇటలీ ప్రధాని మెలోని 'నమస్తే' అంటూ సాదర స్వాగతం పలికారు. కొద్దిసేపు వీరిద్దరూ ముచ్చటించుకున్నారు. సమావేశాలు పూర్తయిన అనంతరం మోడీతో మెలోనీ సెల్ఫీ తీసుకున్నారు. ప్రస్తుతం ఈఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతోపాటు ఈ సెల్ఫీ విడియోను మెలోనీ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. 'హాయ్ ఫ్రెండ్స్, ఫ్రమ్ మెలోడీ' అని క్యాప్షన్ ఇచ్చారు. గతేడాది డిసెంబరులో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరి సెల్ఫీ వైరల్ అయిన సంగతి తెలిసిందే. మోడీతో తీసుకున్న స్వీయచిత్రాన్ని మెలోనీ ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరిపేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అప్పటి నుంచి ఈ మెలోడీ పదం ట్రెండ్ అయ్యింది. కాగా నాటి ఫొటోపై ప్రధాని మోడీ కూడా స్పందిస్తూ.. 'స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది' అని బదులిచ్చారు. ఇక, జీ7 సదస్సు లో భాగంగా ప్రధాని మోడీ శుక్రవారం వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జపాన్ సహా పలు దేశాల అధినేతలతో విడివిగా సమావేశయ్యారు. వరుసగా మూడో దఫా ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు మోడీకి పలువురు నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

## దయచేసి ఢిల్లీకి నీరు విడుదల చేయండి: మంత్రి అతిశీ

**న్యూఢిల్లీ, జూన్ 15:** హీట్‌వేవ్ కారణంగా ఢిల్లీ ప్రజలు నీటి సంక్షోభంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి అతిశీ ఆవేదన వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రం మానవతా దృక్పథంతో నీరు విడుదల చేయాలని ఆమె కోరారు. ఇటీవల దేశ రాజధానికి 137




క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేయాలని హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. హిమాచల్ ప్రదేశ్ విడుదల చేసిన నీరు ఢిల్లీకి అందేలా చూడాలని సూచించింది. ఢిల్లీలో తాగునీటి కొరత 'అస్తిత్వ సమస్య'గా మారిందని కోర్టు పేర్కొంది. హిమాచల్ నీటిని విడుదల చేసిందని, అ నీరు హర్యానా మీదుగా ప్రవహిస్తున్నందున ఢిల్లీకి కావాల్సిన నీటి వాటాను బిజెపి పాలిత రాష్ట్రం హర్యానా విడుదల చేయడం లేదని ఆప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ వంటి పొరుగు రాష్ట్రాల నుంచి అదనంగా నీరు అందించాలని కోరుతూ ఢిల్లీ ప్రభుత్వం గత వారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హర్యానా, యూపి, హిమాచల్‌తో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఒక నెల పాటు అదనంగా నీరు విడుదల చేయాలని న్యాయస్థానాన్ని కోరింది. నీటిని వృథా చేసినవారికి రూ.2,000 జరిమానా విధిస్తామని పేర్కొంది.


## ఫ్రాన్స్ అధ్యక్షుడి వైపు మెలోనీ సీరియస్ లుక్.. విడియో వైరల్



**రోమ్, జూన్ 15:** జి7 సమావేశాల్లో భాగంగా ఇటలీ ప్రపంచస్థాయి నేతలకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన డిన్నర్‌లో భాగంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ పొడిపొడిగా పలకరించుకున్నారు. ఆ సమయంలో ఆమె మెక్రాన్‌ను సీరియస్‌గా చూసిన చూపు వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే.. జూన్ 13 నుంచి శనివారం వరకు ఇటలీలో జి7 సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నేతలు బిజిబిజీగా చర్చలుజరిపారు. ఈ సందర్భంగా మెలోనీ, మెక్రాన్ మధ్య కూడా భేటీ జరిగింది. జి7 తుది ప్రకటనలో గర్భవిచ్ఛిత్తి హక్కులను ఎలా పొందుపర్చాలన్న విషయమై వీరిద్దరూ చర్చించుకున్నారు. దానిపై ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దాంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. తుది ప్రకటనలో సురక్షితమైన చట్టబద్ధ అబార్షన్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. అయితే ఆ పదాన్ని తొలగించడంపై మీడియాతో మాట్లాడుతూ మెక్రాన్ విచారం వ్యక్తం చేశారు. స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం విషయంలో ఫ్రాన్స్‌కున్న అభిప్రాయమే మిగతా దేశాలకు ఉండాలని ఏమీ లేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల కోసం ఈ జి7 సదస్సును ఫ్రాన్స్ అధ్యక్షుడు ఉపయోగించుకున్నారని మరోవైపు మెలోనీ ఆరోపించారు.

## కింది బెర్త్‌పై మూత్రంపోసిన సైనికుడు

**న్యూఢిల్లీ,జూన్ 15:** ఢిల్లీనుంచి ఛత్తీస్‌గడ్‌లోని దుర్గ్‌కు బయలుదేరిన గొండ్వానా ఎక్స్‌ప్రెస్‌లో పై బెర్త్‌లో పడుతున్న ఆర్మీ జవాన్ నిద్రిస్తూనే మూత్రం పోయడంతో కిందిబెర్త్‌పై ఉన్న మహిళపై పడింది. దీనితో ఆమె భర్తను నిద్రలేపి పరిస్థితి వివరించగా ఇద్దరూ కలిసి ఆర్పీఎఫ్‌కు ఫిర్యాదుచేసారు. తన చిన్నారి పాపతో కలిసి ఆమె కిందబెర్త్‌పై నిద్రిస్తుండగా హటాత్తుగా నీళ్లు వచ్చి పడ్డాయనుకుంది. అయితే తీరాచూస్తే ఆర్మీలో పనిచేసే వ్యక్తి నిద్రలోనే మూత్రం పోసే అలవాటు ఉందో ఏమోకానీ వెంటనే పోసేసాడు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ వద్ద ఈసంఘటన జరిగింది. ఫిర్యాదు చేయడంతో రైల్వేపోలీసులు వచ్చారు. సైనికుడు మూత్ర విసర్జన చేసిన స్థలంలో ఫోటోలు తీసారు. ఆ సైనికుడిని ఏమీ అనకుండా అక్కడనుంచి వెళ్లిపోయారు. రైలు ఝాన్సీ చేరుకున్న తర్వాత మరికొందరు అధికారులు వచ్చి లలిత్‌పూర్ చేరుకున్నాక చర్యలు తీసుకుంటామని ఆర్పీఎఫ్‌తోపాటు ప్రభుత్వరైల్వే పోలీస్, ఎంసిఎఓ అధికారులు హామీ ఇచ్చారు. ఆ సైనికుడిపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సైనికుడు మద్యం మత్తులో ఉన్నాడని అతడి ప్యాంట్‌తడిసి ఉందని ఆర్పీఎఫ్ అధికారి



సంజయ్ ఆర్య వివరించారు. ఆర్పీఎఫ్ సిబ్బంది వచ్చిన సమయంలో అక్కడ మహిళ లేరని, అందుకే సైనికుడిని రైలు దింపలేదని వివరించారు. అధికారుల తీరుతో విసుగుచెందిన మహిళ వదలకూడదని నిర్ణయించుకుంది. ఈ ఘటనకు సంబంధించి ప్రధాని కార్యాలయం, రైల్వేమంత్రికి ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసారు. ఆవ్యక్తిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ చేసింది.

## కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న వీడియోలు తొలగించండి
### సునీతా కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్15:** ఆప్ అధినేత, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. మార్చి 28న అరవింద్ కేజ్రీవాల్ కోర్టులో మాట్లాడుతున్న దృశ్యాలు, ఆడియో రికార్డులను ఆమె తన సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించాలని ఆదేశించింది. అలాగే అవి ఎక్కడున్న తీసివేయాలంటూ ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికలకు ఆదేశాలు ఇచ్చింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఆ కేసు విచారణలో భాగంగా మార్చి 28న ఆయన వ్యక్తిగతంగా హాజరై స్వయంగా వాదనలు వినిపించారు. ఆప్‌ను ఒక అవినీతి పార్టీగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆ సందర్భంగా ఆరోపించారు. ఆ వాదనకు సంబంధించిన ఆడియో, వీడియోను ఆప్‌తోపాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో పోస్టు చేశాయంటూ ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అలా విచారణలను రికార్డు చేయడం 'హైకోర్టు ఆఫ్ ఢిల్లీ రూల్స్ ఫర్ వీడియో కాన్ఫరెన్సింగ్ ఫర్ కోర్ట్స్' నిబంధనల ప్రకారం నిషిద్ధమంటూ ఆ పిటిషనర్ వాదించారు. వీటిని వైరల్ చేయడం ద్వారా న్యాయవ్యవస్థ, న్యాయమూర్తుల ప్రతిష్టకు భంగం కలిగించేందుకు యత్నించారని వెల్లడించారు. ఇదంతా ఆప్, అరవింద్ కేజ్రీవాల్ కుట్రలో భాగమని ఆరోపించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకోవాలంటూ కోరారు. ఒక ఎక్స్ యూజర్ అప్‌లోడ్ చేసిన ఆడియో రికార్డింగ్‌ను సునీత కూడా తన సోషల్ మీడియా ఖాతాల్లో రీపోస్టు చేశారు. ఈ నేపథ్యంలో సదరు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం వాటిని తొలగించాలంటూ సునీతతో పాటు సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారి చేసింది. ఇదిలా ఉంటే తన అరెస్టును సవాల్ చేస్తూ



కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై విచారణ ఆలస్యమవుతుండడంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు జూన్ 2న తిరిగి జైలు అధికారుల ముందు లొంగిపోయారు. ప్రస్తుతం ఆయన తీహార్ జైల్లో ఉన్నారు.

## భారత్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు పెంచడానికి

# జిశాట్-ఎన్2 ఉపగ్రహం

### - శ్రీహరికోట నుంచి త్వరలో ప్రయోగం
### - బరువైన ఉపగ్రహం తయారీలో శాస్త్రవేత్తలు



**శ్రీహరికోట (తడ), జూన్ 15 ప్రభాతవార్త** మన దేశంలోని బ్రాడ్‌బ్యాండ్ సేవలను మరింత మెరుగుపరచడం కోసం ఇస్రో జిశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని రూపొందిస్తోంది. అతి బరువైన ఈ ఉపగ్రహం తయారీలో ఇస్రో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి త్వరలోనే ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. జిశాట్-ఎన్2.. జిశాట్ 20 సిరీస్‌లో ప్రధానమైనది. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ వారి కమ్యూనికేషన్ శాటిలైట్ ఇది. ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ జిశాట్-ఎన్2ను రూపొందిస్తోంది. దేశమంతా బ్రాడ్‌బ్యాండ్ సేవలతో పాటు ఇన్ ఫ్లైట్ కనెక్టవిటీని మెరుగుపరచడానికి ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందని అంటున్నారు. బహుళ స్పాట్ బీమ్‌లు మరియు వైడ్ బ్యాండ్, కెఏ ట్రాన్స్‌పాండర్లను కలిగి ఉన్న ఈ ఉపగ్రహం చిన్న వినియోగదారుల టెర్మినల్స్‌తో పెద్ద సబ్‌స్క్రైబర్స్ బేస్‌కు మద్దతివ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఫ్రీక్వెన్సీ పునర్వినియోగాన్ని అనుమతించే మల్టీ బీమ్ ఆర్కిటెక్చర్ ద్వారా ఇది అంతరిక్షం నుంచి సేవలందిస్తుంది. 4700 కిలోల బరువు ఉన్న జిశాట్-ఎన్2 ఉపగ్రహం 14 సంవత్సరాల పాటు సేవలు అందిస్తుందని శాస్త్రవేత్తలు తెలిపారు. మొత్తం 32 యూజర్ బీమ్‌లను కలిగి ఉన్న ఈ ఉపగ్రహంలో 8 నారో స్పాట్ బీమ్‌లు ఈశాన్య ప్రాంతాల సేవలకు ఉపయోగపడనున్నాయి. మిగిలిన దేశంలోని ప్రధాన భూభాగంలో 24 వైడ్ స్పాట్ బీమ్‌లు ఉపయోగపడతాయి. అత్యంత ఆధునిక సామర్థ్యం కలిగిన వీటిలోని పేలోడ్లు, బీమ్‌లు వంటివి దేశానికి నిర్దిష్టమైన సేవలు అందించగలవని నమ్ముతున్నారు.

# రాజీవ్‌నగర్‌లో అక్రమ కట్టడాల తొలగింపు



**శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనుటకు పక్కా ప్లాన్ ప్రకారం కొందరు భూ బకాసురులు ముందుకు వెళుతూ ఆక్రమణల తొలగింపుకు ప్రయత్నిస్తే సమయం కోరటంతో వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ఇవి పక్కాగా రోడ్డు,కాలువ పోరంబోకులే అని రెవెన్యూ అధికారులు స్పష్టం చేసారు.శ్రీకాళహస్తి తహశీల్దార్ జనార్థన్‌రాజు, తొట్టంబేడు తహశీల్దార్ శివరామసుబ్బయ్యలు, సచివాలయ విఆర్‌ఓ ప్రేమ్,డిటి సుధీర్‌రెడ్డి, సర్వేయర్ రాఘవులు,హరినాథ్,బాల మురళి, ఆర్అండ్‌బి ఎఇఇలు కలసి శనివారం రాజీవ్‌నగర్ లోని అక్రమ కట్టడాలను తొలగించుటకు పూనుకున్నారు. రాజీవ్‌నగర్‌లో విచ్చల విడిగా గత ంరెండేళ్ళుగా నిరుపేదలకు సంబంధించిన పట్టాలను అక్రమించుకొని క్రయ విక్రయాలు సాగుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గంలోని రాజీవ్‌నగర్‌లో ఆక్రమణలకు సంబంధించి ఆర్అండ్‌బి అధికారుల ఫిర్యాదుమేరకు ఆక్రమణల తొలగింపుకు పూనుకున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో విచ్చల విడిగా ప్రభుత్వ, నిరుపేదల భూములను అక్రమణలకు గురయ్యాయి. ముఖ్యంగా రాజీవ్ నగర్‌కేంద్రంగా రూ.కోట్ల వ్యాపారం సాగింది. గత ఏడాది మున్సిపల్ కార్యాలయంలోని ఓ చిరుద్యోగి వద్ద 316 పట్టాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వదిలిపెట్టారు. అయితే ఆ విచారణ తరువాత ఏమైంది? శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో విచ్చల విడిగా అక్రమ కట్టడాలు సరే! మరి నేడు లబ్దిదారులుగా చెబుతున్న వారు చేతిలో కాగితాలు పట్టుకొని వచ్చిన వారికి ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు ఎవరు? జారి చేసారు? అవినీతి పుట్టను, అక్రమాల తుట్టెలను అధికారులు కదిలించారు. ఇక్కడ మూడేళ్ళుగా యథేచ్ఛగా అధికార పార్టీ నాయకుల పేరు చెప్పి దౌర్జన్యాలు సాగిస్తుంటే నిజమైన లబ్దిదారులు గగ్గోలు పెడుతున్నా స్పందించని అధికారులు ఒక్కసారిగా నిద్రమేల్కొనట్లు వ్యవహరించటం ప్రజలకు ఆశ్చర్యం కల్గించింది. ఏ గొడవ జరిగినా తమకు ఫిర్యాదు రాలేదని చెప్పిన అధికారులు ప్రభుత్వం మారిన వెంటనే అక్రమ నిర్మాణాలంటూ కేకలు పెడుతున్నారంటే వారి తీరు ఏమిటో అర్థమౌతుంది.రోడ్డుపక్కన టిడ్కో ఇళ్ళ కాంప్లెక్సుల పక్కన పక్కానిర్మాణాలు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మిస్తుంటే, ఫిర్యాదులు అందుతుంటే పట్టించుకోని అధికారులు ఒక్కసారిగా 'రోడ్డు పోరంబోకు, కాల్వ పోరంబోకు అంటూ' పోలికేకలు పెట్టడం గమనించదగ్గ విషయం.ఆర్అండ్‌బి రోడ్డు పక్కన నిర్మాణాలు జరుగుతుంటే ఆ శాఖ అధికారులు ఎక్కడకు పోయారు? మరి కాలువ పోరంబోకును ఆక్రమించుకుంటుంటే కనబడలేదా?ఇక్కడ అధికార పార్టీ ముసుగులో అవినీతి అనకొండలు తయారయ్యాయన్నది జగమెరిగిన సత్యం. స్థానిక వైసిపి నాయకుని అడ్డుపెట్టుకొని కొందరు రూ,కోట్లు కొల్లగొట్టారు. నిరుపేదలు ఆ నాయకునికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. అధికారులెవ్వరూ ఆ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రభుత్వం మారగానే అధికారులకు చట్టాలు, కాలువలు, రోడ్డు మార్జిన్లు గుర్తుకొచ్చాయి.ఎన్నికల సమాయంలోనూ, పోలింగ్ తరువాత విచ్చల విడిగా అమ్మకాలు జరిగాయి.కానీ ఎవ్వరూ పట్టించుకోలేదు.ఇప్పుడు లబ్దిదారులుగా ముందుకు వచ్చి కొందరు తమకు పట్టాలున్నాయని మ్యానువల్ పట్టాలను అధికారులకు చూపుతున్నారు.

కానీ అవి మాకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారు. అయితే ఆ పట్టాలపై ఎవరి సంతకం ఉందో అది అసలో నకిలినో? తేల్చాల్సి ఉంది. కాలువ పోరంబోకు అన్నపుడు అభ్యంతరం ఎందుకు? వాటిని ఎవరు నిర్మించుకున్నారో వారి పై చర్యలు తీసుకుంటే సరిపోతుంది కదా? ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోరు?



## అంతర్వేది లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న హోంమంత్రి అనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకన్నారు. నూతన ప్రభుత్వంలో హోంమంత్రిగా బాధ్యతీలు చేపట్టి ఆలయానికి వచ్చిన అనితకు అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. స్వామిని దర్శించుకుని అర్చకుల నుంచి వేద ఆశీర్వచనం అందుకున్నారు. ఆలయ ఈఓ సత్యనారాయణ మంత్రికి స్వామి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు స్వామిని దర్శించుకుని ప్రచారం ప్రారంభించామని స్వామి ఆశీస్సులతో ఎన్నికల్లో ఘన విజయం సాధించి మంత్రి పదవి పొంది తొలిసారిగా స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందడానికి వచ్చానని అనిత తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌లో సుపరిపాలన ప్రారంభమైంది

### ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్




విలేకరులతో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన గ్రహణం వీడిపోయిందని, సుపరిపాలన ప్రారంభమైందని ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించిన క్షణం నుండి రాష్ట్రంలోని అన్నిరంగాల్లో కూడా ప్రక్షాళన ఆరంభమైందన్నారు. ఇప్పటిదాకా రాష్ట్రంలో కొనసాగిన దుర్మార్గ పాలనకు సంబంధించి సమగ్ర దర్యాప్తు కూడా ప్రారంభమైందన్నారు. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ ఐదు ముఖ్యమైన ఫైళ్ళపై సంతకాలుచేసి తన వైఖరిని ప్రదర్శించారన్నారు. 2019 ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి నిరుద్యోగ యువతకు ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదలచేసి 2.30 లక్షల ఉద్యోగాలిస్తానని నమ్మబలికి చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా చేసిన నిర్లక్ష్యం గురించి చెప్పాల్సిన పనిలేదన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, అన్నక్యాంటీన్లను పునరుద్ధరించటం, పింఛన్లను లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా పెంచటం, యువతకు నైపుణ్యాలు పెంచి వారికి ఉద్యోగ ఉపాధి కల్పనలకు బాటవెయ్యటం అనే అతి ముఖ్యమైన ఫైళ్ళపై సంతకాలు చేయటం చారిత్రాత్మక అంశమన్నారు. వెళ్ళిపోయిన పరిశ్రమలను తిరిగి రాష్ట్రానికి రప్పించటం, యువతను ఆదుకోవటం, ఆదాయ ఒనరులను వృద్ధి చేయటంపై ప్రణాళికలు రూపొందించటం కూడా ఆరంభమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. ఎన్‌డిఏ కూటమి విజయం సాధించటంపట్ల సంతోషం వ్యక్తంచేస్తూ కేక్‌కట్‌చేసి పంచిపెట్టారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, నూజివీడు పార్టీ పరిశీలకులు గింజుపల్లి రమేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్, పార్టీ సీనియర్ నాయకులు, మాజీకౌన్సిలర్ రేపాల కాంతారావు, బిసి నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర గవర్నర్‌చే రాహుకేతుదోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,జూన్ 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజల్ని దేశంలోనే కాకకుండా విదేశాల నుంచి కకూడా వచ్చి జరిపించుకుంటున్నారు.ఈ నేపథ్యంలో శనివారం మహారాష్ట్ర గవర్నర్ రమేష్‌బైస్ కుటుంబసభ్యులతో వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.వారు ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్ వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులను ఏర్పాటు చేసారు. అక్కడ పూజలు జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం భాగ్యం కల్గించారు. తరువాత మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ఆశీర్వచనాలు అందించారు. ఎఇఓ స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లును పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాద్, సూపరింటెండెంట్, సిఎస్‌ఓ నాగభూషణం యాదవ్ ఆలయాధికారులు రెవెన్యూ శాఖ ప్రోటోకాల్ అధికారి కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

## తాగు నీటిలో క్రిమిసంహారక మందు తప్పిన ప్రాణ నష్టం..



వాటర్ ప్లాంట్‌ను తనిఖీ చేస్తున్న డిఎస్పీ

**కణేకల్లు, జూన్ 15 ప్రభాతవార్త:** కణేకల్లు మండలంలోని తుంబిగనూరులోని వాటర్ ప్లాంట్‌ను సందర్శించిన కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు. డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌లో క్రిమి సంహారక మందు కలిపినట్లు వైరల్ కావడాన్ని సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఐపిఎస్ ఘటనపై లోతుగా విచారణ చేపట్టి నింధితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నిన్నరాత్రి ఈ ఘటనకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. స్థానికులు గమనించకుండా త్రాగునీరు సేవించిఉంటే ప్రాణ నష్టం మరియు ఆసుపత్రిపాటు అయ్యేవారు పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు. చాగంటిలో క్రిమిసంహారక ముందు కలిపిన వైనం చూస్తుంటే ఎందుకిలా చేశారు, ఊరి ప్రజలపై ఇలా ప్రాణలపై చెలగాటమాడడం, ఎవరికి ఏం అవసరం ఉంది. రాజకీయ కోణంలో కూడా ఏమైనా దుండగులు ఈ పని చేసి ఉంటారేమోనని రాజకీయ కోణంలో కూడా పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు, కణేకల్లు ఎస్సై శ్రీనివాసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మునేరు డ్యాం గండి పూడ్చి 20 వేల ఎకరాలకు సాగునీరు అందించాలి

### : జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ వినతి



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 15, ప్రభాతవార్త :** మునేరు డ్యామ్ కిందగల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డ్యామ్‌కు పడిన గండిని పూడ్చాలని, పెండింగ్ పనులు పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావును టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయి మండలం పోలంపల్లి మునేటి డ్యామ్ ఆయకట్టును ఆదుకునేందుకు తెలంగాణా రాష్ట్రంలోని మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పెద్దమండవ గ్రామం వద్ద మునేటికి పడిన గండిని యుద్ధప్రాతిపదికన పూడ్చివేయాలని కలెక్టర్‌కు శనివారం రాజగోపాల్ వినతిపత్రం సమర్పించారు. దీంతో ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని కలెక్టర్ డిల్లీరావు రాజగోపాల్‌కు హామీ ఇచ్చారు.

**అన్నక్యాంటీన్ పునఃప్రారంభానికి శ్రీకారం**

జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో అన్నక్యాంటీన్ పునఃప్రారంభానికి ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల శ్రీకారం చుట్టారు. సిఎం చంద్రబాబు వంద రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లను ప్రారంభించాలని ఉన్నతాధికారులను ఆదేశించిన నేపథ్యంలో శనివారం రాజగోపాల్ కమలా థియేటర్ సమీపంలోని పాత అన్నక్యాంటీన్ భవనాన్ని పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్న క్యాంటీన్ తిరిగి నిర్వహించేందుకు అవసరమైన చర్యలను అధికారులు తీసుకోవాలని మార్గనిర్దేశన చేసినట్లు చెప్పారు. పూర్తిస్థాయిలో పనులు వేగవంతంగా పూర్తి చేయ్యాలని ఆదేశించినట్లు తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో టిడిపి నేతలు యలమంచిలి రాఘవేంద్రరావు (రాఘవ), కన్నెబోయిన రామలక్ష్మి, సూర్యదేవర రాంప్రసాద్, వేదులాపురి సైదానాయుడు, కటికల అనిల్ కుమార్, మున్సిపల్ డిఇఇ ఉలిసి శివకోటేశ్వర రావు పాల్గొన్నారు.

**మొక్కులు చెల్లించుకున్న టిడిపి తెలంగాణా అభిమానులు**

గత ఐదేండ్ల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరాచకాలను గమనించి, చంద్రబాబునాయుడును ఇబ్బందులు పెట్టిన తీరుకు ఆవేదన చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అభిమానులు శనివారం జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. చంద్రబాబు తిరిగి ఆంధ్రా ముఖ్యమంత్రి కావాలని తాము కోరుకున్నామని, భగవంతుడు తమ కోరిక తీర్చాడని పేర్కొంటూ 1,001 కుబ్బరికాయలను కొట్టి స్వామివారిని దర్శించుకున్నారు. టేకులపల్లి నుండి గుడిపూడి మోహన్‌రావు, అనుగోజు నటరాజ్, రాము, కృష్ణ, విజయవాడ నుండి నారాయణ, రంజిత్‌కుమార్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలకు త్వరలోనే గుడ్‌న్యూస్

# మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం వరుసగా ఎన్నికల హామీలను అమలు పరుస్తూ వెళ్తుంది. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు ఐదు కీలక ఫైళ్లపై సంతకాలు చేశారు. నిరుద్యోగ యువత కోసం మెగా డీఎస్సీ, రైతుల కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛన్ దారుల కోసం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు, పేదలకు కోసం అన్న క్యాంటీన్లు, నైపుణ్య శిక్షణ కోసం స్కిల్ సెన్సెస్ ఫైళ్లపై సంతకాలు చేశారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వరుసగా హామీలను అమలు చేస్తూ వెళ్తున్న చంద్రబాబు మరో హామీపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిసింది. మహిళల కోసం ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే హామీని కూడా త్వరలో అమలు పరచనున్నామని అధికార పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు మహిళలను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ఇచ్చారు. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇంట్లో వినియోగించే గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పేద మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చంద్రబాబు మహిళలను ఆకట్టుకునేందుకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని సూపర్‌సిక్స్‌లో ప్రకటించారు. మహిళలు ఎక్కువగా ఈ హామీకి అట్రాక్ట్ అయి అధిక సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టడమే కాకుండా గంటలు తరబడి వేచి ఉండి కూటమి అభ్యర్థుల విజయానికి కారణంలో ఒకటి ఉచిత గ్యాస్ సిలిండర్ అన్న అభిప్రాయం ఉంది. అందుకే చంద్రబాబునాయుడు ఈ హామీని అమలు చేయాలని నిర్ణయించారు. ఒక కుటుంబానికి వాడే సిలిండర్ రెండు నుంచి మూడు నెలలు వస్తుంది. అంటే ఏడాదికి మూడు సిలిండర్లు అంటే తొమ్మి నెలలు ఉచితంగా మహిళలు గ్యాస్ సిలిండర్లు పొందే అవకాశం ఉంది. గ్యాస్ సిలిండర్ ధర దాదాపు రూ.900లు ఉండటంతో ఫ్రీగా ఇచ్చేందుకు చంద్రబాబునాయుడు రెడీ అవుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. జులై మొదటి వారం నుంచి ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించినట్లు తెలిసింది. అందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. ఒక సిలిండర్ కాబట్టి పెద్దగా ఆర్థిక భారం కూడా ప్రభుత్వంపై జులైలో పడే అవకాశం లేకపోవడంతో ఈ హామీని అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ.500లకు వస్తుంది. తెలంగాణాలో తెల్లకార్డులు ఉన్న వారికే ఈ పథకాన్ని వర్తింప చేస్తుంది. తొలుత గ్యాస్ సిలిండర్‌కు డబ్బు చెల్లిస్తే వెంటనే ప్రభుత్వం వారి ఖాతాల్లో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటుందా లేదా నేరుగా గ్యాస్ కంపెనీలకు చెల్లించేలా ఒప్పందం రూపొందిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. పేదలకు మాత్రమే ఈ పథకం వర్తించేలా నిర్ణయం తీసుకునేలా అవకాశాలు ఉన్నాయి. అందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మొత్తం మీద అంత సవ్యంగా జరిగితే జులై నుంచి ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ జరుగుతుందని అధికార వర్గాలు వెల్లడించారు. మరి జులై నుంచి వంటింట్లో సూపర్ సిక్స్ కొట్టినట్లేనన్నారు.


# బిసిల బతుకులు మార్చేలా ఐదేళ్లు పనిచేస్తాం

### - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి, జూన్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రతి బిసి బిడ్డకు న్యాయం చేసేలా అనునిత్యం పనిచేద్దామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. విజయవాడలోని ఆమె నివాసంలో బిసి సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో బిసి సాధికార సమితి నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సగానికి పూగా ఉన్న జనాభా బిసిలే ఉన్నప్పటికీ అన్ని రకాలుగా బిసిలు అవస్థలు పడుతున్నారని మంత్రి చెప్పారు. వారి జీవితాల్లో వెలుగు తీసుకొచ్చే గురుతర బాధ్యతను తనకు చంద్రబాబు అందించటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిసిలకు సంక్షేమ పథకాలు అందించి, సాధికారత దిశగా నడిపించే యజ్ఞంలో అనుక్షణం అండగా ఉంటానని చెప్పారు. టిడిపికి బిసిలు తొలి నుంచి వెన్నుముకగా నిలిచారని, ఇపుడు కూడా అదేస్థాయిలో ఫలితాలిచ్చి ఆదరించారని అన్నారు. బిసిల జీవితాల్లో సమూల మార్పులు తీసుకొచ్చి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో నిలపాలనే చంద్రబాబు విజన్‌కు తగ్గట్టుగా పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో బిసిలకు దగా చేశారని, సంక్షేమ పథకాల నుంచి అన్ని రకాలుగా అన్యాయం చేశారన్నారు. మన ప్రభుత్వంలో బిసిలకు అన్యాయం జరిగిందని ఏ ఒక్కరూ ఆలోచించని విదంగా మేలు చేసి చూపిస్తామని సవిత తెలిపారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో బిసి సంక్షేమానికి గతంలో చంద్రబాబు చేపట్టిన పనులన్ని పరిశీలించాలని, బిసి భవన్స్ లాంటి మెరుగైన కార్యక్రమాలను పునరుద్ధరించాలని గురుమూర్తి విన్నవించారు. అదే సమయంలో ఎన్నికల మేనిఫెస్టో బిసి డిక్లరేషన్‌లో వచ్చిన హామీలను అమలు చేయాల్సిన గురుతర బాధనయత మనపై ఉందని గుర్తుచేశారు. బిసిలంటే టిడిపికి కంచుకోట అన్నారు. ప్రతి కులానికి , ప్రతి వర్గానికి న్యాయం చేసి బిసిలపై టిడిపికి ఉన్న చిత్తశుద్ధిని చూపిద్దామని వీరంకి వెంకట గురుమూర్తి తెలిపారు. బిసి నాయకులు బొడ్డు వేణుగోపాల్, రాష్ట్ర బిసి సోషల్ మీడియా కన్వీనర్ రాఘవేంద్ర, రాష్ట్రప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, చేనేత నాయకులు డివి సుబ్బారావు, రాష్ట్ర మేదర కన్వీనర్ ఏసుబాబు, రాష్ట్ర దాసరి సాధికార్ల సమితి కన్వీనర్ తుపాకుల అప్పారావు, రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్, రాష్ట్ర బట్రాజ్ సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయులు తదితరులు మంత్రి సవితను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జి7 కూటమి సదస్సు నుంచి భారత్ చేరుకున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 15:** ఇటలీలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరయిన భారతప్రధాని నరేంద్రమోడీ తన పర్యటన ముగించుకుని ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీపర్యటనలో జి7 దేశాల ఔట్‌రీచ్ సదస్సుకు హాజరయిన మోడీ వివిధ దేశాధినేతలతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ తదితరులతో అనేక అంశాలపై చర్చలు జరిపారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి ప్రధానిమోడీని ఆహ్వానించడం వేగంగా ఎదుగుతున్న చైనాను ఎదుర్కొనడానికి పశ్చిమదేశాల ప్రణాళికల్లో భారత్‌కు ప్రముఖ స్థానం లభిస్తున్నదనడానికి సూచనగా ఉంది. భారత్‌తోపాటు 11 అభివృద్ధిచెందుతున్న దేశాధి నేతలను కూడా జీ7 కూటమి సదస్సుకు ఆహ్వానిం చారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానిమోడీచేపట్టిన మొదటి విదేశీ పర్యటనకాగా ఇటలీమూడోసారి ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన మొదటి విదేశీ పర్యటన కావడంతో ప్రపంచ దేశాల అధినేతలు అభినందించారు. అపులియాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశం చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రపంచ నేతలతో కలిసి మాట్లాడి చాలా అంశాలపై చర్చలు జరిపాం. గ్లోబల్ కమ్యూనిటీకిప్రయోజనం చేకూర్చే ప్రభావవం తమైన పనరిష్కారాలు రూపొందించు కోవడం, భవిష్యత్తు తరాలకు మెరుగైన ప్రపం చాన్ని నిర్మించడం మా లక్ష్యం అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతో పేదల జీవితాల్లో వెలుగులు



## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## భట్టికి వెల్లువెత్తిన పుట్టినరోజు శుభాకాంక్షలు

## ముఖ్యమంత్రి రేవంత్ 'ఎక్స్' వేదికపై గ్రీటింగ్స్

## ప్రజాభవన్, గాంధీభవన్‌లో జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం అనంతరం భట్టితో కలిసి దిగిన ఫొటోను శనివారం 'ఎక్స్' వేదికపై జతపరిచి శుభాకాంక్షలతో అభినందించారు. ఉపముఖ్య మంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి భట్టికి హృదపూర్వక శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించి ప్రజలకు మరింత సేవ చేసే శక్తినికి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన ట్వీట్ చేశారు. గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ నాయకులు సిందం శశికాంత్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ నరసింహయాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, రాకేష్ కృష్ణన్, రెడ్డిమల్ల భాను, ఆవునూరి రాజ్ కుమార్, గుడిసె ప్రభాకర్, సంగారెడ్డి, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్నేషనల్ స్కూళ్లకు ధీటుగా రెసిడెన్షియల్ పాఠశాలు : భట్టి విక్రమార్క**

పీపుల్స్ మార్చ్ రథసారధి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు అంగరంగవైభంగా ప్రజాభవన్‌లో జరిగాయి. డిప్యూటీ సిఎంకు పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎఐసిసి కార్యదర్శి గిడుగు రుద్రరాజు, రోహిత్‌చౌదరి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. ఎఐసిసి సెక్రటరీ సంపత్‌కుమార్ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్, తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, రాంచందర్ నాయక్, బాలు నాయక్, మాలోతు రాందాస్, వీర్లపల్లి శంకర్ స్టేట్ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజయ్య, ఎంపి బలరామ్ నాయక్ ఉన్నత విద్యాశాఖ చైర్మన్ లింబాద్రి తదితరులు అభినందనలు తెలిపారు. ప్రజా భవన్‌లో 50కిలోల కేక్‌ను కట్‌చేశారు. అక్కడున్న పోచమ్మ ఆలయంలో పూజలు చేసి 200 మంది పూజారులకు కానుకలు పంపిణీ చేశారు. యాదగిరిగుట్ట నుంచి వేద పండితులు వచ్చి స్వామి వారి చిత్రపటం శ్వేతవస్త్రం, ప్రసా దం బహూకరించారు. గజమాలతో సత్కరిం చారు. సెక్రటేరియట్ కూడా అభిమానులతో కిక్కిరిసి పోయింది. గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ప్రతిభ కేంద్రం బాలికల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఇందిరమ్మ రాజ్యంతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు ఉండేలా రెసిడెన్షియల్ స్కూల్‌లను తీర్చిదిద్దుతామని ఆయన ప్రకటించారు. ప్రతి మండలంలో ఇంటర్‌నేషనల్ స్కూళ్లకు దీటుగా 20నుంచి 25 ఎకరాల్లో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే బడ్జెట్‌లో నిధులు కేటాయించామని తెలిపారు. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్‌లో జన్మదిన వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆడంబ రాలకు వెళ్ళే రాజకీయ నాయకులకు భిన్నంగా సాదాసీదాగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారన పొన్నం కితాబు ఇచ్చారు.

# రూ. కోటి 83 లక్షల విలువైన అక్రమ మద్యం ధ్వంసం

## సుంకం చెల్లించకుండా మద్యం కొనుగోలు చేయొద్దు

## ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ దశరథ్



మద్యాన్ని ధ్వంసం చేస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్), జూన్ 15, ప్రభాతవార్త :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇతర రాష్ట్రల నుంచి ప్రయాణి కులు తీసుకువచ్చిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను భారీ మొత్తంలో ఎక్సైజ్ పోలిసులు ధ్వంసం చేశారు. శనివారం రాజేంద్రనగర్ పరిధిలోని ఉప్పర్ పల్లి ఎక్సైజ్ కార్యాలయంలో 686 కేసులో పట్టు బడిన కోటి 83 లక్షలు విలువ చేసే మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేశారు. ఈ సందర్భం గా ఎక్సైజ్ డిప్యూటి సూపరింటెండెంట్ దశరథ్ మాట్లాడుతూ....గత సంవత్సరం మార్చి నుండి డిసెంబర్ వరకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల నుంచి 10,వేల 222 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిలో కొందరు వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి ఖరీదైన మద్యాన్ని సుంకం చెల్లించకుండా తీసుకొచ్చినట్లు తెలిపారు. వారి నుంచి స్వాధీనం చేసుకొని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. తక్కువ ధరకు వస్తుందని సుంకం చెల్లించని మద్యాన్ని ఎవరు కొనుగోలు చేయొద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ దేవేందర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్‌కు ఏజెంట్‌గా పనిచేసిన కలెక్టర్ క్రాంతి

## టిపిసిసి అధికార ప్రతినిధి కెఎస్‌వి చారి

**హైదరాబాద్, జూన్15,ప్రభావార్త:** బిఆర్ఎస్ ఏజెంటుగా పనిచేస్తూ కలెక్టర్ వల్లూరి క్రాంతి గద్వాల జిల్లాలలో ధరణి పేరుతో వచ్చిన అప్లికేషన్ల మీద లక్షల కోట్లు అవినతి అక్రమాలకు పాల్పడినందని టిపిసిసి అధికార ప్రతినిధి కెఎస్‌వి చారి ఆరోపించారు. శనివారం కలెక్టర్ వల్లూరి క్రాంతిపై చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శి శాంతి కుమారికి ఫిర్యాదు చేసిన అనంతరం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ 12 మండలాలలో క్రాంతి తనచేతివాటం చూపిం దని వక్ఫ్‌బోర్డు భూములకు కూడా పట్టాలు చేశారని ఆరోపించారు. తన తండ్రితో డీల్ కుదిరితే డేటాను ఎంట్రీ చేశారని కెఎస్‌వి చారీ వివరించారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వెన్నుదన్నుగా ఉంటూ ఆమె ప్రభుత్వంకు ఎజెంటుగా వ్యవహరించారని ఆరోపించారు. రాజోలి మండలంలో సర్వేనెంబర్ 156/39లో పివోబి భూమిని కూడా తండ్రి ద్వారా డీల్ చేసుకొని తొలగించారు. అలం పూర్‌లో గట్టు మండలంలో భూదాన్ భూములు పివోబి నుంచి తొలగించారు. గట్టు ఇరిగేషన్ స్కీమ్‌లో రికార్డులో లేనటువంటి భూములను రికార్డులో ఉన్నట్లు చూపి ఆర్డీవో రాములు కలెక్టర్ క్రాంతి 400 బినామి రైతులను సృష్ఠించి దోచుకున్నారని ఆరోపించారు. అలంపూర్ క్రాస్ రోడ్‌లో 268 సర్వేనెంబర్‌లో భూమిని అసలు వ్యక్తిని కాదని వేరొక రెండో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారని సిఎస్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు.

# విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలు వెలుగుచూడాలి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలు బయటకు రావలి కెసిఆర్ విచారణకు సహకరించాలని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కెసిఆర్‌కు భయం మొదలైంది అందుకే 12 పేజిల ఉత్తరం రాసి తాను విచారణకు రానని ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. తప్పులు చేయకపోతే అదే విషయం కమిషన్ ముందుకు వెళ్ళి చెప్పుకోవచ్చుకదా అని మహేశ్‌కుమార్ సలహా ఇచ్చారు. విద్యుత్ కొనుగోళ్ళలో భారీ కుంభకోణం జరిగింది. ఇది ప్రజలకు తెలియాల్సినఅవసరం ఉందని ఆయన అన్నారు. కమిషన్ ముందు హాజరైతే చేసిన తప్పులు ముందుకు వస్తాయని ఆయనలోభయం మొదలైందని అన్నారు.

**అన్ని మీరే కదా చేసింది.. కెసిఆర్‌పై అద్దంకి దయాకర్ వ్యాఖ్యలు**

కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పేరును బదనాం చేస్తుందనడంలో ఏలాంటి అర్థం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అద్దంకి దయాకర్ అన్నారు. అన్ని చేసింది మీరేకదా అని అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఇప్పుడు విచారణలో పేరు రాగానే కెసిఆర్ ఇబ్బంది పడుతున్నారని దయాకర్ ఎద్దేవా చేశారు. కెసిఆర్ బెదిరించే ధోరణి సరికదాదని విచారణ ముందుకు సాగకుండా చేసే పనిచేయొద్దు అని హితవు చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియచేయడానికి విచారణ ఆదేశించామని ఎవరినో నిందితులుగా చేయడానికి కాదు అని దయాకర్ స్పష్టం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న రూ. 2 కోట్ల బంగారు, వజ్రాలు, వెండి నగల జప్తు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న రెండు కోట్ల రూపా యల విలువ చేసే బంగారు, వజ్రాలు, వెండి నగలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. సికింద్రాబాద్‌లోని మెట్టుగూడకు చెందిన బజ్జూరి పూర్ణచందర్ (49) ఓ వ్యాపారి. ఇతనికి పరిచయం వున్న వరంగల్‌కు చెందిన డ్రైవర్ సయ్యద్ బాబా షరీఫ్ (25)తో కలిసి కారులో శుక్రవారం రాత్రి రెండున్నర కిలోల బంగారు, వజ్రాల నగలతో పాటు ఒక కిలో వెండి నగలను తీసుకు పోతుండగా మెట్టుగూడలోని అపర్ణా ఉస్మాన్స్ ఎవరెస్ట్ అపార్ట్‌మెంట్స్ వద్ద ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలో దొరికి పోయారు. కారులో ఎలాంటి పత్రాలు లేని బంగారు, వజ్రాల నగలతోపాటు కిలో వెండినగలు వుండడం పోలీసులు గమనించారు. దీని గురించి పూర్ణచందర్ కానీ డ్రైవర్ బాబా షరీఫ్ కానీ సరైన సమాధానం ఇవ్వలేక పోయారు. దీంతో పోలీసులు ఆ నగలను జప్తు చేసి ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. కారుతోపాటు మూడు సెల్‌ఫోన్లను కూడా జప్తు చేశారు.

# ఐఎఎస్ శిక్షణలో ఉన్న కూతురుకు అకాడెమీ డిప్యూటీ డైరెక్టర్ శాల్యూట్



ఐఎఎస్ అధికారి అయిన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేస్తున్న టిఎస్‌పిఎ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు

## టిఎస్‌పిఎలో అరుదైన ఘటన

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** నగర శివార్లలోని హిమాయత్‌సాగర్‌లోని రాష్ట్ర పోలీసు అకాడమి (టిఎస్‌పిఎ) శనివారం అరుదైన ఘటనకు వేదికగా మారింది. రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో శిక్షణలో వున్న ఏడుగురు ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారులు అకాడమిలో జరిగే శిక్షణ నిమిత్తం వచ్చారు. అకాడమిలో డిప్యూటీ డైరెక్టర్‌గా వున్న వెంకటేశ్వర్లు ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారిగా అకాడమికి వచ్చిన తన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేశారు. కాగా వెంకటేశ్వర్లు కూతురు ఉమాహారతి రెండేళ్ల క్రితం సివిల్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి ఐఎఎస్‌కు ఎంపికవడంతోపాటు తెలంగాణ క్యాడర్ అందుకున్నారు. ఆమె ప్రస్తుతం వికారాబాద్ జిల్లాలో శిక్షణలో వున్నారు. శనివారం తోటి ప్రొబేషనరీ ఐఎఎస్ అధికారులతో కలిసి పోలీసు అకాడమికి రాగా అక్కడి అధికారులు వారికి స్వాగతం పలికి అక్కడ జరుగుతున్న శిక్షణల గురించి తెలిపారు. ఇదే సమయంలో డిప్యూటీ డైరక్టర్ వెంకటేశ్వర్లు అకాడమికి వచ్చిన ఐఎఎస్ అధికారి అయిన తన కూతురు ఉమా హారతికి శాల్యూట్ చేయడం అక్కడి అధికారులను ఆనంద పరిచింది.

# బాలికపై అత్యాచారం, హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. తల్లి ఒడిలో నిద్రిస్తున్న ఆరేళ్ల బాలికను మిల్లులో పనిచేస్తున్న కార్మికుడు ఎత్తుకుపోయి అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన తీవ్రంగా కలచి వేసిందని కూనంనేని అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సమీపంలో మిల్లులో నిద్రిస్తున్న బాలికను నిందితుడు ఎత్తుకెళ్లడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందన్నారు. అతనిని కఠినంగా శిక్షించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరించాలని కూనంనేని కోరారు. బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించి ఆదుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

# గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ కనబడుట లేదు!

## పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నేతల ఫిర్యాదు

**గజ్వేల్, జూన్ 15, ప్రభాతవార్త:** గజ్వేల్ ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కనబడుటలేదని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ నియోజకవర్గ నేతలు శనివారం గజ్వేల్ పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కెసిఆర్ కనబడుటలేదని ముద్రించిన ఫ్లెక్సీలను, పోస్టర్లను గోడలకు అతికించారు.

ఈ సందర్భంగా బిజెపి నాయకుడు బండారు మహేష్ మా ట్లా డుతూ గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కెసిఆర్‌ను మూడుసార్లు గజ్వేల్ నుండి ఎమ్మె ల్యేగా గెలిపిస్తే రెండుసార్లు ముఖ్య మంత్రి పదవి అనుభవించారని, మూడోసారి అహం కారమే తనను అంతం చేసిందని, పదవి పోయి నప్పటి నుండి గజ్వేల్ ప్రజలకు కనబడటం లేద న్నారు. డబుల్ బెడ్ ఇళ్లు గజ్వేల్ పట్టణ కేంద్రంలో 5వేల మంది దరఖాస్తు పెట్టుకుంటే కట్టించిన ఇళ్లు 1100 కాగా 1100 మందికి టోకెన్లు ఇచ్చి 2 సంవత్సరాలు కావస్తున్నా లబ్ధి దారులకు కేటాయించలేదన్నారు.

కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగు ముదిరాజ్, పెంద్యాల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, మేక ఉమ, వంజరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి

## టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌కు బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వినతి

**హైదరాబాద్, జూన్15,ప్రభావార్త:** టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో పారదర్శకంగా నిర్వహించాలని బిజెపి యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుల మహేందర్ టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ మహేందర్‌రెడ్డిని కోరారు. శనివారం టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యువమోర్చా అధ్యక్షుల మహేందర్ మాట్లాడుతూ గ్రూప్ 1 మెయిన్స్ అభ్యర్థులు ఎంపిక విషయంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిని ఏద్దైతే 1:100 ప్రకారం మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గ్రూప్ 2, గ్రూప్ 3 సంబంధించిన పోస్టులను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల పవన్‌రెడ్డి, కుండే గణేష్, బొంగేని సురేష్, తరున్‌రెడ్డి, కుమార్‌యాదవ్, చిత్తరంజన్‌రెడ్డి, అశోక్, అరవింద్, దయాకర్, శ్రీనాత్, సుధీంద్రశర్మ, గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ పనితీరుపై సీనియర్ నేత విహెచ్ అసహనం

**హైదరాబాద్, జూన్ 15,ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని ఏం ప్రభుత్వం ఇది అంటూ సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఓ పని కోసం తాను కోదండరెడ్డి స్వయంగా రెవెన్యూ కార్యాలయంకు వెళ్ళిన సిబ్బంది సరిగా స్పందించలేదని ఆవేదన చెందారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవహారశైలిపై కూడా ఆయన అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూశాఖ పనితీరు మరింత దారుణంగా మారిందని ఆయన అన్నారు. కోర్టులో కేసు ఉన్న భూములకు హెచ్ఎండిఏ పర్మిషన్ ఇచ్చారని ఆరోపించారు. ఖమ్మం బహిరంగ సభలో రాహుల్‌గాంధీ ఇందిరమ్మ ఇచ్చిన భూము లను లబ్దిదారులకు ఇస్తామని ప్రకటిం చారని కానీ రెవెన్యూశాఖ మంత్రికి నివేదకి ఇచ్చినా ఇంత వరకు స్పందనలేదని ఆవేదన చెందారు.

# బిసి కులగణన తక్షణమే చేపట్టాలి



ధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, ఆర్.ఎస్.ప్రవీణ్ తదితరులు

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

## కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసే దాకా పోరాటం

## బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తక్షణమే సమగ్ర కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీలో కులగణన బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్నో యేళ్లుగా పాలకులు బీసీలను బిక్షగాళ్లను చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కుల కోసం రక్తం చిమ్మిన తెలంగాణ నేలపై బీసీలకు అన్యాయం చేస్తే పాలకులు తగిన మూల్యం చెల్లిం చక తప్పదని హెచ్చరిం చారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాలుగు నెలల్లో బీసీ కుల గణన చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ఆ మాటే మర్చిపోయారని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ఆరునెలలు అయినప్పటికీ ఆ డిక్లరేషన్‌లో ఏ ఒక్క అంశంపై కనీసం కదలిక లేదంటే కాంగ్రెస్‌కు ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతోందని అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లా డుతూ కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వానికి ఓటమి భయాన్ని చూపించి, చెమటలు పట్టించిన శక్తి బీసీలదని అన్నారు. పంచాయతీల్లో సర్పం చ్‌లు లేకుంటే కేంద్ర నిధులు రాకపోవచ్చని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు అధ్యక్షతన వహించిన బీసీ జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, అధికారం కోసం బీసీలు మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ధర్నా కార్యాక్రమంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం, బీసీ కమీషన్ మాజీ సభ్యులు గౌరీశంకర్, బీఆర్ఎస్ యువ నాయకులు ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

# విమానాల్లో తిరుగుతూ చోరీలు చేస్తాడు

## నిందితుడిని అరెస్ట్ చేసిన శంషాబాద్ పోలీసులు

## కిలో బంగారు ఆభరణాలు స్వాధీనం

**శంషాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** విమానాలలో దర్జాగా తిరుగుతూ మహిళా ప్రయాణికులను టార్గెట్ చేసి బంగారు గొలుసులను చోరీ చేస్తున్న ఓ వ్యక్తిని శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన పాతనేరస్తుడు రాజేష కపూర్ వద్ద కిలో బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. అతనికి సహకరిస్తున్న మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు శంషాబాద్ డిసిపి నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి మాట్లా డుతూ నిందితుడు రాజేష్‌కపూర్‌పై గతంలో కూడా పలు కేసులు నమోదై ఉన్నాయని తెలిపారు. ఢిల్లీకి చెందిన రాజేష్‌కపూర్‌తోపాటు మరో నిందితుడు కలిసి విమానాలలో ప్రయాణం చేస్తూ మహిళలకు, వృద్ధులకు లగేజి చేరవేయడంలో సహకరిస్తున్నట్లు నటిస్తుంటారు. వారికి అవసరం లేకున్నా వీరు జోక్యం చేసుకుని పరిచయం చేసుకుని సహకరిస్తున్నట్లు వ్యవహరిస్తూ ఉంటారు. ప్రయాణ సమయాల్లో అదును చూసి వారి బ్యాగులలో ఉన్న విలువైన వస్తు వులను బంగారు నగలను కొట్టేస్తుంటారు. ఇతనిపై గతంలో కూడా పలు కేసులు నమోదయ్యాయని నారాయణరెడ్డి వివరించారు. ఎయిర్ పోర్టులో అనుమా నాస్పద స్థితిలో సంచరిస్తుండగా వలపన్నీ పట్టుకున్నారు. నిందితుడిని విచా రించి అతని వద్ద కిలో బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. చోరీ చేసిన నగలను విక్రయించి జల్సాలు చేయడం బెట్టింగులు చేస్తుంటారని తెలి పారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నట్లు వివరిం చారు. ఈ సమావేశంలో శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ బాలరాజు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

# ప్రమాదాల బాధితులు, దివ్యాంగులకు ఉచిత వైద్యం



ఉచిత వైద్యశిబిరంలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. చిత్రంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిసిపి కవిత తదితరులు

## ఆశా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

## నిర్వాహకుల సేవలకు కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి ప్రసంశలు

**హైదరాబాద్, జూన్ 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ పోలీసు విభాగంలోని మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) కూకట్‌పల్లిలోని ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహ కులు నగరంలోని మురికివాడల్లో వుంటూ రోడ్డు, అగ్ని ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వారు, పుట్టుకతో అంగ వైకల్యం కలిగి వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో వున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందిం చేందుకుగానూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పబ్లిక్ గార్డెన్స్ లోని భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంలో వుంటూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడి ట్రామా దశకు చేరిన వారు, అగ్నిప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వారు, పుట్టుకతో అంగ వైకల్యం వున్న వారికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు మహిళా భద్రతా విభాగం పోలీసులు, ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహకులు ముందుకు రావడం శుభ సూచకమని అన్నారు. ఈ క్రమంలో మురికివాడల్లో వుండే రోగులను ఎంపిక చేసేందుకు మ హిళా భద్రతా విభాగం, ఆకార్, ఆశా ఆసుపత్రి చేసిన కృషిని ఆయన కొని యాడారు. ఎంపిక చేసిన రోగుల్లో కొందరికి ఆపరేషన్లు చేయనున్నారని, దీని తరువాత వారు సాధారణ జీవితం గడిపే వీలుందని ఆయన తెలిపారు. ట్రోమా దశలో వున్న కొందరు రోగులతో ఈ సందర్భంగా కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడి వారికి ధైర్యం చెపా ్పరు. మహిళా భద్రతా విభాగం డిసిపి ధార కవిత మాట్లాడుతూ తమ విభాగం చేబట్టిన ఈ కార్యక్రమంలో మురికివాడల్లో వుండే పేదలే కాకుండా కొందరు పోలీసులు కూడా వున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 197 మంది రోగులు హాజరవగా ఇందులో 150 మంది పుట్టుకతోనే పలురకాల వైకల్యం ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. ఇందులో 60 మందికి శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయనున్నారని ఆమె అన్నారు. బీద వారికి ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఆకార్ ఆశా ఆసుపత్రి నిర్వాహకుల సేవలను డిసిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిసిపి శ్వేత, ఆకార్ ఆశా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శాలిని సంప్రీతి, డాక్టర్ తేజస్వీ దాస్, షీ బృం దాలు, భరోసా కేంద్రం అధికారులు పలువురు పాల్గొన్నారు.

# 'శ్వాగ్' నుంచి ఎంటర్‌టైనింగ్ 'రేజర్' టీజర్

వెరైటీ సబ్జెక్ట్‌లతో అలరిస్తున్న శ్రీవిష్ణు కింగ్ ఆఫ్ కంటెంట్ అని ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రతి సినిమాలోనూ కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేలా చూసుకుంటూ డిఫరెంట్ స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నారు. హసిత్ గోలీ దర్శకత్వంలో చేస్తున్న తన అప్‌కమింగ్ యూనిక్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'లో హిలేరియస్ రోల్‌లో కనిపించనున్నారు. శ్వాగ్ శ్రీ విష్ణు, హసిత్ గోలీల నుండి మరొక యూనిక్ అటెంప్ట్. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సినిమాలోని అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన తర్వాత మేకర్స్ రేజర్ టీజర్‌ని రిలీజ్ చేశారు. శ్రీవిష్ణు మగవారి గురించి స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇవ్వడంతో వీడియో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణు భవభూతి అనే మగ చావినిస్టిక్ క్యారెక్టర్ పోషించారు. అతని లుక్స్, టెర్రిఫిక్ మేక్‌ఓవర్స్ ని సర్‌ప్రైజ్ చేసింది. శ్రీ విష్ణు అద్భుతమైన చరిష్మాతో అందరిదృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. అతని క్యారెక్టర్ ప్రేక్షకులను రెండుగా చేస్తుంది. అతన్ని ప్రేమించినా, ద్వేషించినా, మీరు భవభూతిని ఎక్కువ కాలం గుర్తుంచుకుంటారు.



టీజర్ హైలీ ఎంటర్టైనింగ్‌గా ఉంది హసిత్ గోలీరైటింగ్ హిస్టీరికల్‌గా ఉంది. అతని డైరెక్షన్ అద్భుతంగా ఆకట్టుకుంటుంది. వింజమరవంశలో క్వీన్‌రుక్మిణిదేవిగా రీతూ వర్మ నటిస్తోంది. ఈ చిత్రానికి వేదరామన్ శంకరన్ డీవోపీగా పని చేస్తుండగా, వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. విప్లవ్ నిషాదం ఎడిటర్. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్. మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. వివేక్‌కూచిభొట్ల సహ నిర్మాత. త్వరలోనే ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయనున్నారు. శ్వాగ్ విడుదలకు సిద్ధమవుతోంది.

నటీనటులు: శ్రీతవిష్ణు, రీతూవర్మ, మీరాజాస్మిన్, దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్‌శ్రీను, గోపరాజురమణ.

సాంకేతిక సిబ్బంది:
నిర్మాత: టి.జి.విశ్వప్రసాద్
రచన అండ్ దర్శకత్వం: హసిత్‌గోలీ.

# 'రాజధాని రౌడీ' సక్సెస్ మీట్

'కేజీఎఫ్' రెండు సినిమాల తర్వాత పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నారు. కన్నడ స్టార్‌హీరో యుష్. ఆయన తాజాగా 'రాజధాని రౌడీ' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చి మరో సక్సెస్ అందుకున్నారు. ఈ చిత్రాన్ని సంతోష్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నిర్మాత సంతోష్‌కుమార్ నిర్మించారు. షీనా హీరోయిన్‌గా నటించింది. కేవీ రాజు దర్శకత్వం వహించారు 'రాజధాని రౌడీ' సినిమా ఇటీవలే రిలీజై అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్‌తో ప్రదర్శింపబడుతోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు టి.ప్రసన్న కుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నైజాం డిస్ట్రిబ్యూటర్ సంజీవి,పీఆర్ఓ చందు రమేష్ పాల్గొన్నారు.




నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ, మా 'రాజధాని రౌడీ' సినిమాకు అన్ని థియేటర్స్ నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. నైజాంలో 94 థియేటర్స్‌లో రిలీజ్ చేశాం. హైదరాబాద్‌తో పాటు బీ, సీసెంటర్స్‌లో కలెక్షన్స్ బాగున్నాయి. మా 'రాజధాని రౌడీ' సినిమా మేము పెట్టిన పెట్టుబడికి వచ్చే కలెక్షన్స్‌తో చూస్తే హ్యాపీగా ఉన్నాం. సినిమా రిలీజ్ టైమ్‌లో క్యూబ్,యూఎఫ్‌ఓల నుంచి కొన్ని ఇబ్బందులు వచ్చినప్పుడు నిర్మాతలు టి. ప్రసన్నకుమార్, రామసత్యనారాయణ గారు హెల్ప్ చేశారు. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ జర్నీలో పీఆర్ఓ చందు రమేష్ బాగా సపోర్ట్ చేశారు. 'రాజధాని రౌడీ' సినిమా ప్రేక్షకుల ఆదరణ మరింత దక్కుతుందని ఆశిస్తున్నామని అన్నారు. నైజా డిస్ట్రిబ్యూటర్స్ సంజీవి మాట్లాడుతూ, గత కొద్ది రోజులుగా బీ,సీ సెంటర్స్‌లో సినిమాలు ఆదరణ పొందటం లేదు. 'రాజధాని రౌడీ' సినిమా రిలీజ్ చేశాక బీ,సీసెంటర్స్‌లో మా మూవీ రిలీజ్ చేసిన థియేటర్స్‌లో కలెక్షన్స్ బాగున్నాయి. ఎగ్జిబిటర్స్ ఫోన్ చేసి కలెక్షన్స్ బాగున్నాయని చెబుతుండటం హ్యాపీగా ఉంది అన్నారు.


శోభితా ధూళిపాళ నయా లుక్

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమ కథా చిత్రం 'అలనాటి రామచంద్రుడు' చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్ష హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా బ్లాక్ బస్టర్‌డైరెక్టర్ హనురాఘవపూడి ఈ సినిమా నుంచి నాన్న సాంగ్‌ని లాంచ్ చేశారు. కంపోజర్ శశాంక్ తిరుపతి ఈ పాటని హార్ట్ టచ్చింగ్ బ్యూటీఫుల్ మెలోడీగా కంపోజర్ చేశారు. చిలుకూరి ఆకాష్ రెడ్డి లిరిక్స్ ఆకట్టుకునేలా వున్నాయి. అంజనా బాలకృష్ణన్, శ్రాగ్వి ప్లజంట్ వోకల్స్ ఫీల్

# హైనివా క్రియేషన్స్ 'అలనాటి రామచంద్రుడు' సాంగ్

గుడ్ వైబ్‌ని క్రియేట్ చేశాయి. ఈ మూవీలో సీనియర్ నటుడు బ్రహ్మాజీ, సీనియర్ నటి సుధ, ప్రమోదిన, వెంకటేష్ కాకమును, చైతన్యగరికపాటి ఇతర ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. ప్రేమ సాగర్ కెమెరామెన్‌గా పని చేస్తున్నఈ చిత్రానికి జేసి శ్రీకర్ ఎడిటర్. నటీనటులు: కృష్ణ వంశీ, మోక్ష, బ్రహ్మాజీ, సుధ, ప్రమోదిని, కేశవ్‌దీపక్, వెంకటేష్ కాకుమాను, చైతన్యగరిపాటి,



దివ్యశ్రీగురుగుబెల్లి, స్నేహమాధురి శర్మ తదితరులు. టెక్నికల్ విభాగం: రచన అండ్ దర్శకత్వం: చిలుకూరి ఆకాష్‌రెడ్డి, నిర్మాత: హైమవతి, శ్రీరామ్ జడపోలు. బ్యానర్: హైనివాక్రియేషన్స్ అసిసియేట్ నిర్మాత: విక్రమ్ జమ్ముల. డీవీపీ: ప్రేమ్‌సాగర్, సంగీత: శశాంక్ తిరుపతి, ఎడిటర్: జే సిశ్రీకర్, లైన్ ప్రొడ్యూసర్ అండ్: గద్దల అన్వేష్, సాహిత్యం: చంద్రబోస్, రాకేందు మౌళి, శ్రేష్ట, భరద్వాజ్ గాలి, డా.జి. సుమతి, సహ రచయిత: శ్రీకాంత్ మందుముల, ఆర్ట్ డైరెక్టర్: రవిందర్.పి కాస్ట్యూమ్స్ డిజైనర్: జాగృతిరెడ్డి ఆగుమామిడి, శ్వేతామురళీ కృష్ణ అసోసియేట్ సినిమాటోగ్రాఫర్: మణి కంఠ.పి, స్టంట్ మాస్టర్: వింగ్ చున్ అంజి, సౌండ్ డిజైనర్లు: సాయి మనీంధర్‌రెడ్డి.

# మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోంహర'

హీరో సుధీర్‌బాబు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'హరోంహర' శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమా బ్యానర్‌పై సుమంత్ జి.నాయుడు గ్రాండ్‌గా నిర్మించిన ఈ ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌కి సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారాక దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. టీజర్, ట్రైలర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో హ్యూజ్ హైప్ క్రియేట్ చేశాయి. జూన్ 14న హరోం హర గ్రాండ్‌గా విడుదలైంది. ఈ నేపథ్యంలో హీరో సుధీర్‌బాబు విలేకరుల సమావేశంలో మూవీ విశేషాలని పంచుకున్నారు. డైరెక్టర్ జ్ఞానసాగర్ సెహరి లాంటి రొమాంటిక్ కామెడీ తీశారు.



**రెండో సినిమాగా హరోంహర లాంటి యాక్షన్ కథ చెప్పినప్పుడు మీకు ఎలా అనిపించింది?**

నేను ముందు సెహరి చూడలేదు. తను నాకు కథ చెప్పడానికి వచ్చినప్పుడు కూడా ఏదైనా లవ్‌స్టోరీ చెప్తారేమో అనుకున్నాను. హరోం హర కథ చెప్పిన తర్వాత చిన్న షాక్‌కి గురయ్యాను. తర్వాత సెహరి చూశాను. తన కథ కాకపోయినా తను ఫుల్ చేసిన విధానం నాకు నచ్చింది.

**గన్ స్మిత్ క్యారెక్టర్ చాలా కొత్తగా వుంది.. దీని గురించి?**

కమర్షియల్ సినిమా చేసిన కథ నుంచి ఓ హీరో పుట్టడమే నా ప్రయారిటీ. ఇందులో కథ నుంచే ఒక కమర్షియాలిటీ వుంటుంది. బ్యాక్ డ్రాప్ చాలా ఫ్రెష్‌గా వుంటుంది. ఇలాంటి బ్యాక్ డ్రాప్‌తో తెలుగులో ఏ సినిమా రాలేదని నా ఫీలింగ్. ఇది బిగ్గర్ యూఎస్పీ. జేమ్స్‌బాండ్ లాంటి క్యారెక్టర్ చాలా హెవీ వెపన్స్, గాడ్జెట్స్ తయారు చేస్తుంటారు.

**ఈ సినిమాని 80 బ్యాక్ డ్రాప్ తీసుకోవడానికి కారణం?**

దర్శకుడు ఈ కథని రాసుకున్నప్పుడు ఆ పిరియడ్ నుంచి కొన్ని ఇన్సిడెంట్స్‌ని స్ఫూర్తిగా తీసుకున్నాడు. ఇందులో హీరో ల్యాబ్ అసిస్టెంట్. ఈ ట్రైలర్ చూసిన తర్వాత ఖచ్చితంగా హిట్ అవుతుందనే ఫీలింగ్ ఆడియన్స్‌లో వచ్చింది.

**మీకు ఎలాంటి గట్ ఫీలింగ్ వుంది?**

ఇప్పటివరకూ కొన్ని తప్పులు చేశాం. కానీ ఇందులో అలాంటి తప్పు ఒక్కటీ వుండదు. ఇది బిగ్‌స్క్రీన్‌ఎక్స్‌పీరియన్స్ సినిమా. ఆడియన్స్ ఒక డిఫరెంట్ వరల్డ్‌లోకి వెళ్లారు.

**ప్రతి సినిమాకి ఫిజిక్, లుక్‌ని చేంజ్ చేయడానికి, లుక్‌ని మెంటైన్ చేయడానికి ఎలాంటి హార్డ్ వర్క్ చేస్తారు?**

ఫిజిక్ వైజ్ ఈ సినిమాలో చూపించడం లేదు. క్యారెక్టర్ స్టైంత్ కథ నుంచే వస్తుంది. ప్రతి సినిమాకి ఫిజిక్ విషయంలో తీసుకునే కేర్ గురించి చెప్పాలంటే. చిన్నప్పుడు హీరో అంటే ఇలా ఉండాలనే ఓ అభిప్రాయం వుండేది.

**హరోం హర టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

ఇందులో ఒక గాడ్ లేయర్ కూడా వుంటుంది. ఒక ఊరులో ఓ సమస్య వుంటుంది. ఆ సమస్యని ఓ వ్యక్తి తీరుస్తాడు. షూటింగ్ కోసం కుప్పంతో పాటు అలా కనిపించ లోకేషన్స్‌కి వెళ్లాం. మంగులూరు, ఉడిపి, రాజమండ్రిలో షూట్ చేశాం.

**చంద్రబాబుని కలిసినప్పుడు ఏం మాట్లాడారు?**

చంద్రబాబుకి కంగ్రాజులేషన్స్ చెప్పాను. కుప్పం బ్యాక్ డ్రాప్‌లో ఓ సినిమా చేస్తున్నానని చెప్పాను.

# కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'లో డాజ్లింగ్ దివా శ్రీలీల ఫిమేల్ రోల్ పోషిస్తుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. శ్రీలీలాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఆమె పాత్రను లేడీ బాస్ నీరావాసుదేవ్‌గా పరిచయం చేశారు. శ్రీలీల తన చుట్టూ లైట్ సెక్యూరిటీలో ప్రైవేట్ జెట్‌లో దిగినట్లు ఈ వీడియో ప్రజెంట్ చేస్తోంది. ఆమె వెయిట్ తెలియక పోయినా హెడ్ వెయిట్ ఇన్ఫినిటీ ఆమె యారోగెంట్ క్యారెక్టర్‌లో కనిపిస్తుంది. టీజర్‌లో 'జ్యోతి.సునామీలోనటీ సైలెంట్ ఉండాలి' నా ముందు నందు నువ్వు సైలెంట్‌గా ఉండాలి' అని శ్రీలీల చెప్పిన డైలాగ్ అలరిం చింది. మూవీలో శ్రీలీల పాత్ర, నితిన్‌పాత్రకు పూర్తి భిన్నంగా వుంటుంది. నితిన్, శ్రీలీల పాత్రలు రాయడంలో వెంకీ కుడుముల స్పెషల్ కేర్ తీసుకున్నారు. విజువల్స్‌గా అనిపించారు. ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్లాస్‌గా వున్నాయి. నట కిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెలకిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయి ప్రొడక్షన్స్, టెక్నికల్ వాల్యూస్‌తో భారీ బడ్జెట్ నిర్మిస్తోంది. నవీన్ యెర్నెని, వై.రవిశంకర్ ఈ చిత్రానికి నిర్మాతలు, సాయి శ్రీరామ్‌డీవోపీగా పనిచేస్తున్నారు. జివిప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సంద్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది.



నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది:
రచన, దర్శకత్వం: వెంకీ కుడుముల
బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్
నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్
సీఈవో: చెర్రి, సంగీతం: జివి ప్రకాష్‌కుమార్
డీవోపీ: సాయిశ్రీరామ్
ఆర్ట్ డైరెక్టర్: రామ్‌కుమార్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల
లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ బళ్లపల్లి
ఫైట్స్: రామ్ - లక్ష్మణ్
పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న
పీఆర్వో: వంశీ - శేఖర్
మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# పరమేశ్వరుడి ఆజ్ఞతోనే 'కన్నప్ప'..

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప'ను భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు నిర్మించిన ఈ మూవీకి సింగ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ మేరకు టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.మోహన్ బాబు మాట్లాడుతూ, కన్నప్ప ఏ తరానికైనా కొత్తగా ఉంటుంది. భక్తిభావం, ధూర్జటి మహాకవి ఎలా రాశారు? శ్రీకాళహస్తి మహాత్యం ఏంటి? అన్నది ఈ చిత్రంలో చూపించాం. ఎంతో వ్యయప్రయాసతో నిర్మించాం. భారతదేశంలోని నాలుగు మూలల ఉన్న మహానటుల్ని ఈ చిత్రంలో తీసుకున్నాం. ఇది కేవలం భక్తి చిత్రమే కాదు. అన్ని రాకాల అంశాలుంటాయి. పరమేశ్వరుడు ఇచ్చిన ఆజ్ఞతోనే ఈ సినిమా తీశాం. ముందుగా కన్నప్ప కోసం కృష్ణరాజుతో మాట్లాడాం. విష్ణుకోసం కన్నప్ప తీయాలని అనుకుంటున్నానని చెబితే ప్రభాస్ కోసం రాసుకున్న కథను కూడా కృష్ణరాజు ఇచ్చేశారు. మేం మున్ముందు ఇంకా ఎన్నో ఈవెంట్‌లు నిర్వహిస్తాం. నిర్మాతగా నాకు మాత్రమే కాకుండా కన్నప్ప టీంకు ప్రజలందరి ఆశీస్సులు కావాలి. అని అన్నారు. విష్ణుమంచు మాట్లాడుతూ, 'కన్నప్ప'ను ప్రతీ ఒక్క ఆడియెన్ భుజానికి ఎత్తుకుని ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా అభిమానుల నుంచి వస్తున్న సపోర్ట్‌ని చూస్తూనే ఉన్నాను. అందుకే వాళ్లలోంచి కొంతమందిని ఇక్కడకు పిలిచాను. 2014 కన్నప్ప జర్నీ ప్రారంభమైంది. 2015లో నేను కన్నప్పని డెవలప్ చేస్తూ వెళ్తుంటే, తనికెళ్ల భరణి పూర్తిగా నాకే అప్పగించారు. నా దైవం, నాతండ్రి మోహన్‌బాబు, విన్ని, వినయ్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే కన్నప్పను తెరపైకి తీసుకురాగలిగాను. టీం సెట్ కాలేదు. కానీ, లొకేషన్ల కోసం వేట ప్రారంభించాను. శివుడు పర్మిషన్ ఇస్తే తీయడానికి రెడీగా ఉండాలనే అంతా సెట్ చేసి పెట్టుకున్నాను. గత ఏడాది ఆ శివుడు పర్మిషన్ ఇచ్చారు. మేం సినిమా తీశం. ఆయన ఆశీస్సుల వల్లే ఈ సినిమా తీయగలిగాం. కన్నప్ప మైథాలజీ కాదు. కన్నప్ప మనచరిత్ర. కట్టుకథఅంటే నమ్మకండి. రెండో శతాబ్దంలో జరిగిన కథ. చోళ రాజుల టైంలో జరిగింది. ఏడో శతాబ్దంలోనూ కన్నప్ప గురించి శంకరాచార్యుల వారు చెప్పారు.



# 'తుఫాన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'తుఫాన్‌లా'

వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ 'తుఫాన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్‌పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్‌ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మిం చింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో'తుఫాన్' సినిమాను రూపొందిస్తున్నారు. దర్శకుడు విజయ్ మిల్టన్. 'తుఫాన్' సినిమాను త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకున్నారు. ఈ రోజు 'తుఫాన్' ఫస్ట్ సింగిల్ 'తూఫాన్‌లా' రిలీజ్ చేశారు.'తుఫాన్‌లా' పాటకు బాష్యశ్రీ లిరిక్స్ అందించారు. హైమత్ మహమ్మద్ పాడారు. విజయ్ ఆంటోనీ, అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు. 'ఈ వాన నీలో ఈ క్షణం ఓ హోరై కురిసెనా.. పదే పదే ఆవేదనే నిన్నే వేదించెనా.. నువ్వు నువ్వుగానే ఉన్న నీలో యుద్ధమా .. మాటలాడుకున్న గుండెలోన ఇంత శబ్దమా.. ఈ నిప్పు వానలే మరింత రాలేనురా, ఆ నొప్పే రేగుతూ ప్రళయాన్ని దాటేనురా, నిన్ను కాల్చుతున్న జ్వాలలన్నీ ఆర్పివేసిరా, తుఫానులా' అంటూ సాగుతుంది పాట. హీరో క్యారెక్టరైజేషన్‌లోని సంఘర్షణను వివరిస్తూ ఈ పాటను రూపకల్పన చేశారు. నటీనటులు: విజయ్‌ఆంటోనీ, శరత్‌కుమార్, సత్యరాజ్, డాలీధనుంజయ, మేఘాఆకాష్, మురళీశర్మ, పృథ్వీఅంబర్, శరణ్యపొన్వన్నల్, తలైవాసల్, విజయ్ తదితరులు.



టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్స్: షీమోనాస్టాలిన్, డిజైనర్: తండోరాచంద్రు. యాక్షన్ కొరియోగ్రాఫర్: సుప్రీమ్‌సుందర్, ఆర్ట్ డైరెక్టర్: అరుముగస్వామి ఎడిటింగ్: ప్రవీణ్‌కేఎల్ మ్యూజిక్ - అచ్చురాజమణి, విజయ్‌ఆంటోనీ డైలాగ్ రైటర్: బాష్యశ్రీ పీఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్) నిర్మాతలు: కమల్‌బోరా, డి.లలితా, బి.ప్రదాప్, పంకజ్ బోరా రచన, సినిమాటోగ్రఫీ, డైరెక్షన్ - విజయ్‌మిల్టన్ తదితరులు.

# ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం..

## దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ

ప్రతిభావంతులను ప్రోత్సహించడమే, వారి ప్రతిభను మా సంస్థ ఉపయోగించుకోవటమే యువర్‌ఫిల్మ్ కాంటెస్ట్ లక్ష్యం దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ చిత్ర పరిశ్రమలోకి రావాలనుకునే యువ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే తమ ఆర్జీవీ యువర్ పిల్మ్ కాంటెస్ట్ లక్ష్యమని అన్నారు. దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ.




ఆర్జీవీ యువర్ ఫిల్మ్ కాంటెస్ట్ వివరాలను ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో రామ్‌గోపాల్ వర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో పోటీకి ఎంపికైన షార్ట్‌ఫిలింస్ మేకర్స్, ఆర్జీవీ డెన్ ప్రొడ్యూసర్ రవి పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి ఈ కాంటెస్ట్‌కు ఎంట్రీలు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో..

దర్శక నిర్మాత రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ, మొదటి సినిమా శివ సమయంలో నా గురించి ఎవరికీ తెలియదు. శివ సినిమా ప్రేక్షకాదరణ పొందింది. కాబట్టి రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో అందరికీ తెలిసింది. కానీ ప్రతిభ ఉండి నాలా ఇంకా ప్రపంచానికి తెలియాల్సిన వారు ఎంతో మంది ఉన్నారు. మా నాన్న అన్నపూర్ణ స్టూడియోలో సౌండ్ ఇంజినీర్ కాబట్టి సినిమా ఇండస్ట్రీలోకి వచ్చేందుకు వీలు దొరికింది. వచ్చాక నేను ఏం చేశాను అనేది తర్వాత విషయం. ముందు మన కాన్సెప్ట్ చెప్పేందుకు ఎవరో ఒకరు అవకాశం ఇవ్వాలి కదా. వివిధ ప్రాంతాల్లో సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉంటూ తమలో ఎంతో ప్రతిభ ఉండి కూడా అవకాశాలు పొందలేకపోతున్న వారు ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారికి ఇండస్ట్రీలో ఒక యాక్సెస్ ఇచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న కాంటెస్ట్ ఆర్జీవీ యువర్ ఫిల్మ్. ఈ కాంటెస్ట్ అనౌన్స్ చేసిన తర్వాత దాదాపు 400 ఎంట్రీలు వచ్చాయి. ఇవి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ఉన్నాయి. వీటిలో 11 షార్ట్ ఫిలింస్ షార్ట్ లిస్ట్ చేసి ఎంపిక చేశాం అన్నారు.

# నాన్నా ! ఓ నాన్నా !!



ఆ వేలు పట్టి నడిపిన
నా తొలి అడుగు
తన గుండెలే
నా తొలి అడుగుల నేల
నా ఊయల జోల
శిలువైనా బాధ్యతల విలువగానే
కొలిచే ప్రేమమయుడు
స్వార్థమెరుగని
దయా సంపన్నుడు
కరుణా హృదయుడు
నా రోల్ మెడల్
నా వ్యక్తిత్వ గోల్డ్‌మెడల్
నా దారి దీపం నిత్యనూతన
శ్రమ సౌందర్యపు చైతన్య రూపం
బాధలు పంచని
సంతోషా పూల తోట
యువతరాల నవీనబాట
నా ఊపిరి ప్రదాత
అనంత భావాల నిశ్చబద్ద కావ్యం
తనకంటూ ఏమి మిగిల్చుకోని
తన నిరాడంబర ప్రేమ
నవ్యాతి నవ్యం
ఆర్థిక సంబంధాలే
మాన సంబంధాలైన చోట
మానవ సంబంధాల
చిలక్కొయ్యకు వేలాడుతున్న
చిరుగుల చొక్కా ?

నాన్న! ఓ నాన్న !!
ఏమిచ్చినీ రుణం తీర్చుకోగలను?
ఏ డాలర్ కలలతో
నీ త్యాగం కొలవగలను ?
ఈ నీ బంగారు కొండ కోసం
కనపడని కన్నీటి కొండవైనావు.
బాధ్యతల బరువులు మోసి మోసి
అనుబంధాల పరువు కోసం
ఎన్ని అవమానాలను
దిగమింగావో కదా!
నాన్న! ఓ నాన్న !
నా బాల్యపు ఆనవాలా !
నా గుండె గుడిలో
దివ్య రూపం నీవు
నా ప్రతి కదలికలో
చైతన్య రూపం నీవు
నీవే లేకుంటే
ఆ ఉనికికి అర్థమేది
నా ఆస్తిత్వ సంగీతమా
నా అనుబంధాల సంతకమా
నాన్నా ! ఓ నాన్నా
నీ మమకారమే
నిలువెత్తు మానవత్వం
నీ బాధ్యతల ప్రేమానురాగమే
నన్ను నిలబెట్టు చలన సూత్రం.

ఆర్.ఎన్




# ప్రియమైన నాన్నకు ప్రేమతో..

తండ్రులు తమ పిల్లల జీవితాలకు చేసేత్యాగాలను, సహకారాన్ని గుర్తించడానికి ప్రపంచవ్యాప్తంగా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ఈ రోజు పితృత్వాన్ని మరియు దాని మహత్తును స్మరించుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ తేదీలలో దీనిని జరుపుకుంటారు. అయినప్పటికీ, అనేక దేశాలు జూన్ మూడవ ఆదివారం ఈ రోజును పాటిస్తాయి. ఫార్స్ డే అనేది తమ పిల్లలు మరియు కుటుంబాల జీవితాల్లో తండ్రులు పోషించే అనివార్యమైన పాత్రను గుర్తుచేస్తుంది కాబట్టి ఇది చాలా ప్రాముఖ్యతను కలిగి ఉంది. పిల్లల్ని కనిపెంచి ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో తల్లిదండ్రులిద్దరికీ సమాన పానరత ఉన్నపనపటికీ తల్లికి లభించిన గుర్తింపు తండ్రికి లభించడం లేదని భావించి.. తండ్రి పాత్రకు తగిన గుర్తింపుకోసం ఒక కూతరు పడిన తపన నుంచి పుట్టిందే ఈ ఫాదర్స్‌డే.

ఈ సంవత్సరం జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా మరియు యుఎస్‌లో ఫాదర్స్ డే జరుపుకుంటారు. పిల్లల భవిష్యత్తుల మరియు శ్రేయస్సు పట్ల తండ్రి యొక్క నిరంతర ప్రేమ మరియు మద్దతు పట్ల మీకు ఉన్న అపారమైన కృతజ్ఞతలను పిల్లలు ప్రదర్శించే రోజు ఇది ఫాదర్స్‌డే అనేది భారతదేశపు సాంప్రదాయం కాదు. కానీ పాశ్చాత్య ప్రపంచం యొక్క ప్రభావంతో దీనిని భారతీయులు కూడా పాటిస్తున్నారు. ఇది జూన్ మూడవ ఆదివారం నాడు పాటిస్తారు. ఈ ఈవెంట్ పబ్లిక్ హాలిడే కాదు. ఈ రోజును సాధారణంగా ముంబై, న్యూఢిల్లీ, చెన్నై బెంగళూరు, పూణే, కోల్‌కతా, జైపూర్, లక్నో మరియు ఇతర పెద్ద నగరాల్లో మాత్రమే జరుపుకుంటారు. ఈశాన్య రాష్ట్రమైన నాగాలాండ్ మరియు కేరళలో ఇది భారీ సెలవుదినం, ఇక్కడ ఆదివారం సేవలలో, చర్చిలో ప్రార్థనలు జరుగుతాయి. ఈ రోజును 1908లో మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్‌లో పాటించారు. క్రమంగా జనాదరణ పొందింది. భారతీయ మెట్రోపాలిటన్ నగరాలు, చాలా కాలం తరువాత ఈ సంఘటనను గుర్తించడం ద్వారా దానిని అనుసరించాయి. భారతదేశంలో పిల్లలు తమ తండ్రులకు గ్రీటింగ్ కార్డ్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, చొక్కాలు, బంగారు హారాలు, కాఫీ మగ్‌లు లేదా పుస్తకాలు వంటి బహుమతులు ఇవ్వడంతో సాధారణంగా ఈ రోజును సంతోషంగా జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నాయి. తల్లులు గౌరవార్థంగా మాతృ వందన దినోత్సవం ఉండగా బాధ్యతకు మారు పేరుగా నిలిచే ఫాదర్స్‌డే జరుపుకుంటాం. దీని వెనుక కథ గురించి చూస్తే వాషింగ్టన్‌లోని స్పోకేన్‌లో సోనోరా స్మార్ట్ డాడ్ గురించి తెలుసుకోవాలినసందే. సోనోరాకి ఐదుగురు తోబుట్టువులు. ఆమె తల్లి ప్రసవంలో మరణించింది. అప్పట్నుంచి ఆమె తండ్రి సోనోరా, ఆమె తోబుట్టువులని ఎంతో ప్రేమతో పెంచారు. 1909లో, సోనోరా మదర్స్ సందర్భంగా ఓస్పీచ్ వింది. అప్పుడే ఆమెకు తండ్రి కూడా ఆమెకి తల్లిలా అన్ని సేవలు చేయడం గుర్తొచ్చి.. అతని నిస్వార్థ ప్రేమకి చిహ్నంగా ఫాదర్స డే జరుపుకోవాలనే ఆలోచన వచ్చింది. దీంతో స్థానిక మత పెద్దలని కలిసి మాట్లాడడంతోవారి మద్దతు కారణంగా 1910లో జూన్ 19వ తేదీన ప్రపంచంలో మొదటిసారిగా ఫాదర్స్ డే జరుపుకున్నారు. జూన్‌లో సోనోరా తండ్రి పుట్టిన రోజు. ఇదంతా చూస్తూ పెరిగిన సొనారాకి 27 ఏళ్ల వయసులో ఒక ఆలోచన వచ్చింది. తండ్రులందరిలో తన తండ్రే అత్యుత్తముడని భావించి ఆయన పుట్టిన రోజునే తండ్రులందని జన్మదినంగా జరపాలని ఆమె భావించింది. అయితే తన తండ్రి జన్మించింది జూన్‌లో అని తెలుసుగానీ ఏ రోజునో సోనారాకి తెలియదు. దీంతో తన తండ్రి జన్మించిన జూన్‌లో ఏదో ఒక రోజు ఈ వేడుకలను జరపాలని భావించింది. అనుకున్నట్టు ఆ నెలలో ఒక రోజు ఆ ఊరిలో వారందరినీ ఆహ్వానించింది. ఇది కేవలం తన తండ్రి పుట్టనరోజు కాదనీ, తండ్రులు పోషించే పాత్రను మొత్తం సమాజానికి ఇతర పిల్లలకు తెలియచెప్పే రోజని అందుకే ఈ రోజు ఫాదర్స్ డేగా జరుపుకొందామని సొనారా ప్రకటించింది. ఆ ఆలోచన గ్రామస్తులకు కూడా నచ్చడంతో అప్పటి నుంచి వారు ఆ గ్రామంలో ఈ వేడుకలు జరుపుకోవడం ప్రారంభించారు. తర్వాత ఇది పక్క గ్రామాలకు కూడా పాకింది. నెమ్మదిగా ఇది విస్తరించి 1972లో అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ఫాదర్స్‌డేని జాతీయ సెలవు దినంగా చేస్తూ జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా పేర్కొంటూ చట్టంపై సంతకం చేయడం జరిగింది. ఆ తరువాత అలా అలా ఈ నాన్నల వందన దినోత్సవమునకు ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రపంచ దేశాలు 1972 నుంచి ప్రతి సంవత్సరం జూన్‌లో వచ్చే మూడో ఆదివారాన్ని పితృవందన దినోత్సవముగా ప్రకటించుకొని జరుపుకుంటున్నాయి. ఇది మొదట మతపరమైన సెలవుదినం అయినప్పటికీ, ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డులు పంపడం మరియు బహుమతులు ఇవ్వడం సాంప్రదాయం అయింది.

ఒకరి తండ్రి జీవించి ఉన్నారని సూచించడానికి ఎరుపు గులాబీని లేదా అతను మరణించాడని సూచించడానికి తెల్ల గులాబీని ధరించే ఆచారాన్ని కొందరు పాటిస్తారు. ఇతర మగవారు. ఉదాహరణకు, తల్లిదండ్రుల పాత్రలను పోషించిన తాతలు లేదా మేనమామలు తరచుగా కూడా ఈ రోజున



గౌరవించబడతారు. ఫాదర్స్ డే, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఇది మన జీవితాల్లోని తండ్రి తరపు వ్యక్తులను గౌరవించడం మరియు ప్రశంసించడం కోసం అంకితం చేయబడిన రోజు. ఈ సంవత్సరం ఫాదర్స్ డే జూన్ 19 ఆదివారంనాడు వస్తుంది. పిల్లలు, చిన్నవారు మరియు పెద్దలు తమ తండ్రులు మరియు తండ్రి తరపు వ్యక్తు పట్ల తమ ప్రేమ అభిమానం కృతజ్ఞత మరయు గౌరవాన్ని మనఃపూర్వకంగా వ్యక్తం చేయడానికి కుటుంబాలు మరియు సమాజాన్ని రూపొందించడంలో వారు ఎదుర్కొనే సమస్యలు, వాటిని అధిగమించే క్రమంలో వారు పోసిస్తున్న కీలక పాత్రను గుర్తించే సమయం ఇది.

ఈ ప్రపంచంలో తండ్రి తన సంతానానికి ఇచ్చినంత మద్దతు ఎవరి దగ్గర నుంచి అందదనటంలో అతిశయోక్తి లేదు. బాల్యం నుంచి మీరు జీవితంలో స్థిరపడి ఉద్యోగం చేసే వరకూ ఆయన మీకు ప్రతిచోట, ప్రతి విషయంలోనూ సపోర్ట్ చేస్తూనే వుంటారు మీ ప్రతి అడుగులో బాసటగా నిలుస్తారు. ఎల్లప్పుడూ మనకు వెన్నుదన్నుగా ఉంటారు. మనకు రెక్కలు వచ్చిఎగిరిపోతున్నా.. కింద పడిపోతామేమోనని.. మన లక్ష్యాల సాధిం చేందుకు వెనకాలే ఉంటారు. అమ్మపడే కష్టాలను మనం చూడగలం, కానీ, నాన్న పడే కష్టాలను మనకి కనపడనీయకుండానే పెంచుతాడు. నాన్న, చిన్న వయసు నుంచే బెత్తం పట్టుకుని ఉండే సరికి అతడ్ని చూడగానే స్కూల్లో మాస్టార్ని చూసినట్టుగా నాన్నేంటి అమ్మ అలా ఉంటారని అమ్మకి కంప్లైంట్ చేస్తాం. కానీ అతని వయసు వచ్చే వరకూ తెలియదు నాన్న అలా ఎందుకు ఉంటున్నారనేది. అమ్మ గారం చేసి నేను గారం చేస్తే ఎలా.. పిల్లల ఎదగాలంటే భయం ఉండాలి. భయపెట్టాలనే విషయాన్ని కనిపెట్టినట్టుగానే ఆయన లేని కోపమనే ముసుగుని వేసి మన ముందు ఓ చిన్న హిట్లర్‌లా మారతాడు. అంతలా బెదిరించే నాన్న మనం ఒక్క క్షణం ఇంట్లో లేకపోయేసరికి చిన్నపిల్లాడిలా మారి ఎక్కడికి వెళ్ళారు. మళ్లీ రారే? అన్నట్లు గుమ్మం దగ్గరే పచార్లు చేస్తూ ఎదురు చూస్తారు. ఇంతటి ప్రేమ, వాత్సల్యం చూపించే నాన్న కోసం ఒక్కరోజు అంకితం చేయలేమా? ఆయన అలా కఠినంగా ఉంటారు కాబట్టే చాలా మంది నాన్న భయంతో ఎదిగి జీవితంలో ఎలాంటి భయాలు లేకుండా జీవిస్తున్నారు. మరి. అందుకే, నాన్న చేసిన త్యాగాలకి ప్రతీకగానే ఆయనికి ఓ రోజుని అంకితం చేద్దాం. అమ్మ చూపించినట్టుగా తండ్రి తన ప్రేమను చూపించలేదు. ఎక్కడో చీకట్లో నీ కోసం కన్నీరు కారుస్తూ ఉంటాడు తండ్రి. వెలుతురులో మాత్రం నీతో గంభీరగా ఉంటారు. ఎందుకంటే నువ్వు తప్పు దారిలో వెళ్తేవేమో అని ఆయనకుభయం, మనకు కావలసినవన్నీ తండ్రి సమకూర్చి మన కలలను నిజం చేయడానికి ఎంతో త్యాగానికైనా సిద్ధమవుతాడు. ఇది కావాలి అని అడిగితే కొన్నిసార్లు నేరుగా ఇవ్వకుండా అమ్మ ద్వారా మీకు అందిస్తాడు. మీపై ప్రేమను తనలోనే దాచి పెట్టుకుని ప్రతీ విషయంలో మీకు తోడు నీడగా ఉంటారు. అలాంటి తండ్రులకు ఫాదర్స్‌డే రోజున మీరు ఇచ్చే బహుమతి చాలా చాలా ప్రత్యేకత కలిగినదై ఉండాలి. ఫాదర్స్ డే జూన్ 16న జరుపు కొంటారు. ఈ సమయంలో వారికి నచ్చిన బహుమతులు ఇవ్వండి. వారిని ఆనంద పెట్టండి. ఈ ప్రత్యేకమైన రోజును జరుపుకొనేందుకు చాలా మంది సిద్ధమవుతున్నారు. కానీ ఎలాంటి బహుమతి తండ్రికి ఇవ్వాలని అనే విషయంలో మాత్రం క్లారిటీ ఉండదు. వారిని అనందపరిచే, ఆహ్లాద కరమైన వాతావరణంలో వాటిని ఇవ్వడం మర్చిపోవద్దు. ఇప్పటికీ చాలా మంది నాన్నని చూసి ఆయన ఎదురుగా నిలబడి మాట్లాడటానికి భయం పడుతుంటారు. నోటి నుంచి మాట పెగలదు. ఎందుకంటే ఆయనని ఎదిరించడం తపని మనకి తెలుసుకాబట్టి ఆయన చేసేది తప్పు కాదు కాబట్టి మరి అలాంటి నాన్నలందరికీ హ్యాపీ ఫాదర్స్ డే. పుస్తకాలు, పువ్వులు, దుస్తులు, ఇష్టమైన తినుబండారాలు, దేవాలయ దర్శనం, టూర్, ఇలా ఏది ఇష్టమో మనసెరిగి అందిస్తే తండ్రి సంతోషానికి అవధులు ఉండవు. పిల్లలుగా అది మీ కర్తవ్యం. చిరస్మరణీయమైన జ్ఞాపకాలు వారికి కానుకగా ఇచ్చి పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందండి.

- రూపాక రఘునందన్

# అందాన్ని లాక్‌చేద్దాం..

స్కిన్‌కేర్.. ప్రస్తుతం చాలామంది అమ్మాయిల రొటీన్‌లో ఇది భాగం. ఈ క్రమంలో అనేక రకాల క్రీములు వాడుతుంటాం కదా! అయితే, ( పస్తుతం నడుస్తోంది మాత్రం గ్లూటాథయోన్ ఉత్పత్తుల ట్రెండే.. చర్మాన్ని కాంతిమంతంగా చేయడంలో ఇదే కీలకం మరి.. శరీరం సహజంగా ఉత్పత్తిచేసే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథయోన్. ఇందులోని అమైనో ఆమ్లాలు, శరీరానికి హానిచేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను తటస్థపరిచి, వృద్ధాప్య ఛాయలు రాకుండా చూస్తాయి. అంతేకాదు, చర్మానికి మంచి ఛాయ వచ్చేలానూ చేస్తాయి.

**ట్యాన్ తగ్గించి...** ఎన్ని సంరక్షణ పద్ధతులు పాటించినా సూర్యరశ్మి దాడి నుంచి తప్పించుకోవడం కష్టమే కదా! కాసేపు ఎండలో ఉన్నా సరే అతినీల లోహిత కిరణాలు చర్మ కణాలను దెబ్బతీసి, ట్యాన్ ఏర్పరుస్తాయి.



ఇలాంటప్పుడు గ్లూటాథయోన్ ఉండే క్రీముల్ని మనం ఎంపిక చేసుకుంటే, శరీరంలో టాక్సిన్లను తొలగించి, క్లియర్ చర్మాన్ని అందిస్తుంది. చర్మంపై రక్షణ కవచంలా ఏర్పడి యూవీ కిరణాల నుంచి రక్షిస్తుంది.

**రిపేర్ చేసి...** వయసుపైబడే కొద్దీ చర్మం సాగే గుణాన్ని కోల్పోతుంది. అప్పుడూ మనకు ఉపయోగపడే మ్యాజిక్ క్రర్మీ ఇదే. ఎందుకంటే చర్మం ఎలాస్టిసిటీని కాపాడడంలో కొలాజెన్ పాత్ర కీలకం. శరీరంలో కొలాజెన్ తయారీకి గ్లూటాథయోన్ తోడ్పడుతుంది. చర్మాన్ని మృదువుగా, యవ్వనంగా మారుస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మొటిమలు, ముడతలు, గీతలను తగ్గిస్తాయి.

**. పిగ్మెంటేషన్‌ను దూరంచేసి...** నల్లమచ్చలు, పిగ్మెంటేషన్ అమ్మాయిల అందానికి గొడ్డలిపెట్టే కదా! ఇలాంటివి తొలగించడమే దీని ప్రత్యేక కోణం మరి. మెలనిన్ ఉత్పత్తిని అంతరాయం కలిగించి, చర్మపు రంగు సమానంగా ఉండేలా చేస్తుంది. నల్ల మచ్చలను రూపుమాపుతుంది. ఇంకేం.. అందాన్ని లాక్ చేసే ఈ ట్రిక్‌ని మనమూ పాటిద్దామా. □

# ప్రభువే మన తండ్రి..

'నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడువాడెక్కడ ఉన్నాడు? అని సైన్యములకధిపతియగు యెహోవా మిమ్మునడుగగా..' (మలాకీ 1:6). నేడు తండ్రుల దినోత్సవం (ఫాదర్స్‌డే). ఇంటికి పెద్ద నాన్నే. నాన్న ఉంటే చాలు కుటుంబంలోని సభ్యులందరికీ తెలియని ధైర్యం, ధీమా ఉంటుంది. ఇక పిల్లలకు చెప్పలేనంత భరోసా. ఏ కష్టమైనా, అవసరమైనా నాన్న ఉంటే చాలు ఇట్టే అన్ని పరిష్కారమవుతాయని అనుకోని పిల్లలు ఉండరు. సరే మన తండ్రి అయిన దేవుడు కూడా మనకు నిజమైన తండ్రి. ఇంకా చెప్పాలంటే భూలోక తండ్రుల కంటే అమితమైన ప్రేమగల దేవుడు. ఎందుకంటే మనందరి దోషాలను ఆయనపై వేసుకుని, మరణించాడు. ఆయన చావు మామూలుగా లేదు. అవమానించారు, ఉమ్మివేసారు, అపహసించారు, దూషించారు, కొరడాలతో కొట్టారు, ముళ్లకిరీటాన్ని ధరింపచేశారు, వస్త్రాలను తీసివేసారు. ఎన్నివిధాలుగా హింసించి, అవమానించాలో అన్నిరకాలుగా బాధించి, హతమార్చారు. వీటన్నింటినీ ఆయన మౌనంగా భరించి, మరణించారు. ప్రభువు మరణం ద్వారా మనకు 'రక్షణ' లభించింది. అంతేకాదు, క్రీస్తును సొంతరక్షకుడిగా అంగీకరించిన వారికి ఆయన నిజంగా తండ్రిగా ఉంటూ ప్రతి అవసరాలను తీరుస్తూ, ఎన్నో ఆధ్యాత్మిక పాఠాలను నేర్పిస్తాడు. మన జీవితాన్ని అన్నివిధాలుగా సరిచేస్తూ, తోడునీడగా ఉంటాడు. కానీ మనం ఆయనను తండ్రిగా భావిస్తున్నా, అలాంటి భావంతో మనం ఆరాధించలేకపోతున్నాం. తండ్రితో మనం సరైన అనుబంధాన్ని కొనసాగించలేకపోతున్నాం. అందుకే దేవుడు మలాకీ గ్రంథం ద్వారా మనల్ని అడుగుతున్నాడు. 'నేను తండ్రిని అయితే నాకు రావాల్సిన ఘనత ఏమాయను?' అని ప్రశ్నిస్తున్నాడు. తండ్రిని ఘనపరిచే విషయంలో చాలామంది తప్పి పోతున్నారు. ప్రతిదినం వేకువనే దేవుడిని ఘనపరచాలి. ఆదివారం చర్చికి వెళ్లి, ఆరాధనతో ఘనపరచాలి. ఆయనపై ఆధారపడి, జీవించాలి. దేవుడికి మహిమకరంగా జీవించాలి. ఇదే కదా మననుంచి కోరేది. మన పిల్లల్ని దేవుడికి ఉపయోగపడేలా పెంచాలి. మనల్ని తల్లులుగా, తండ్రులుగా చేసిన దేవుడికే మన పిల్లలు చెందాలి. లోకం కోసం కాదు, నిత్యనరకానికి వెళ్లేందుకు దేవుడు మనకు పిల్లల్ని ఇవ్వలేదు. కాబట్టి పిల్లలు కూడా తమ తల్లిదండ్రులకు విధేయులుగా జీవిస్తూ, దేవుడికి మహిమకరంగా జీవించాలి. అట్టి కృప దేవుడు అనుగ్రహించునుగాక..



-పి.వాణిపుష్ప

అంతర్వాణి



## చైనీస్ చికెన్ నూడుల్స్ ..

**కావలిసినవి :** బోన్‌లెస్ చికెన్: ముప్పావు కిలో, కార్న్‌ఫక్లర్: ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, ఉప్పు: ముపానపవుటీస్పూను, నూనె: 4 టేబుల్ స్పూన్లు, నూడుల్స్ పావుకిలో, వెల్లుల్లితురుము: టేబుల్ స్పూను, ఎండుమిర్చి: మూడు, కాలీఫ్లవర్ రెమ్మలు, కప్పు: క్యాప్సికమ్ ముక్కలు, అరకప్పు, జీడిపప్పు: అరకప్పు, సాస్‌కోసం: వినెగర్ : 2 టేబుల్‌స్పూన్లు, సోయాసాస్: టేబుల్‌స్పూను, చిల్లీసాస్: 3 టేబుల్‌స్పూన్లు, ఉప్పు: తగినంత.

**తయారు చేసే విధానం :** ○. జీడిపప్పుని వేయించి ఉంచాలి. తరవాత నీళ్ల వంపేసి చల్లని నీళ్లతో కడిగి పక్కన ఉంచాలి.

○. చికెన్ ముక్కల్ని కాసేపు ఆరనిచ్చాక వాటిమీద ఉప్పు,కార్న్‌ఫ్లోర్ చల్లాలి. బాణలిలో నూనె పోసి కాగాక కొంచెంకొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి. తరవాత మిగిలిన నూనె వంపేసి మూడు టేబుల్ స్పూన్లు మాత్రం ఉంచాలి. ఇప్పుడు అందులో వెల్లుల్లి తురుము, ఎండుమిర్చి వేసి వేగాక కాలీఫ్లవర్ రెమ్మలు, క్యాప్సికమ్ ముక్కలు వేసి వేయించాలి. తరవాత చికెన్ ముక్కలు వేసి, మూడు నాలుగు నిమిషాలు వేయించాక సాస్‌కోసం తీసుకున్నవన్నీ వేసి కలపాలి. ఇప్పుడు ఉడికించిన నూడుల్స్ వేసి బాగా కలపాలి. చివరగా వేయించిన జీడిపప్పు వేసి, ఇష్టమైతే కాస్త ఉల్లికాడల తురుము, నువ్వులు చల్లి దించాలి.

## పెప్పర్ చికెన్..



**కావలసినవి :** చికెన్ : అరకిలో, అల్లంఎవెల్లుల్లి: 3 టేబుల్‌స్పూన్లు, పసుపు: టీస్పూను, ఉప్పు: సరిపడా, ఉల్లిపాయ ముక్కలు: కప్పు, మిరియాల పొడి, ఒకటిన్నర టీస్పూన్లు, కారం- 4. టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, కరివేపాకు: కట్ట, జీలకర్ర: అరటీస్పూను, యాలకులు: మూడు, దాల్చినచెక్క: అంగుళం ముక్క, లవంగాలు: నాలుగు, నూనె: 3 టేబుల్‌స్పూన్లు.

**తయారు చేసే విధానం :** చికెన్ ముక్కలకి కాస్త ఉప్పు, టేబుల్‌స్పూను అల్లంవెల్లుల్లి, పసుపు పట్టించి పక్కన ఉంచాలి. 2. నాన్‌స్టిక్ పాన్‌లో జీలకర్ర, దాల్చినచెక్క, లవంగాలు, యాలకులు వేసి వేయించాలి. తరవాత మిగిలిన అల్లంవెల్లుల్లి వేసి వేగాక ఉల్లిముక్కలు, ఉప్పు వేసి వేయించాలి. కారం, గరంమసాలా, కచ్చాపచ్చాగా దంచిన మిరియాలపొడి వేసి నూనె బయటకు వచ్చేవరకూ వేయించాలి. ఇప్పుడు చికెన్ ముక్కలు కూడా మరో నాలుగు నిమిషాలు వేయించి, మూతపెట్టి ముక్క పూర్తిగా ఉడికేవరకూ ఉంచి దించాలి.

# పిల్లలు మెచ్చే చికెన్ స్నాక్స్ !

## చికెన్ పాప్‌కార్న్...



**కావలసినవి :** చికెన్‌ముక్కలు: పావుకిలో, కార్న్‌ఫ్లోర్: 2 టేబుల్‌స్పూన్లు, గుడ్డు: ఒకటి, బ్రెడ్ పొడి: కప్పు, ఉప్పు: తగినంత, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, మిరియాలపొడి: పావుటీస్పూను, కారం: 2 టీస్పూన్లు, గరంమసాలా: టీస్పూను, నూనె : వేయించడానికి సరిపడా.

**తయారుచేసే విధానం :** ..○ ఓ గిన్నెలో కారం, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి, మసాలా పొడి, ఉప్పు వేసి కలపాలి. ○ చికెన్‌ని చిన్న చిన్న ముక్కలుగా కోయాలి. వీటిమీద కారం మిశ్రమం చల్లి ముక్కలకి పట్టేలా బాగా కలపాలి. తరవాత కార్న్‌ఫ్లోర్ కూడా వేసి కలపాలి. ఇప్పుడూ విడిగా ఓ గిన్నెలో గుడ్డు తెల్లసొన, మరో గిన్నెలో బ్రెడ్ పొడి వేయాలి. ఒక్కోముక్కనీ తెల్లసొనలో ముంచి బ్రెడ్‌పొడిలో దొర్లించి తీయాలి. ఇలాగే అన్నీ చేయాలి. ముక్కలు బాగాకరకరలాడాలంటే మరోసారి గుడ్డుసొనలో ముంచి బ్రెడ్ పొడి అద్దాలి. వీటిని ఓ పావుగంటసేపు పక్కన ఉంచాలి. ○ బాణలిలో నూనె వేసికాగాక కొంచెం కొంచెంగా చికెన్ ముక్కలు వేసి వేయించి తీయాలి.

## చికెన్ 65..



**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్: పావుకిలో, అల్లం తురుము : టీస్పూను, వెల్లుల్లితురుము : టీస్పూను, నిమ్మరసం : టేబుల్‌స్పూను, పెరుగు: టేబుల్‌స్పూను, గుడ్డు: ఒకటి, కరివేపాకు: 4, రెబ్బలు, పసుపు : చిటికెడు, మిరియాలపొడి: అరటీస్పూను, ఉప్పు: తగినంత, బియ్యప్పిండి : 2, టేబుల్‌స్పూన్లు, జీలకర్ర: టీస్పూను, వెల్లుల్లి: టీస్పూను, పచ్చిమిర్చి : రెండు, కారం : టీస్పూను, పెరగు: 2, టేబుల్‌స్పూన్లు: నూనె : వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం :** ○. గిన్నెలో అల్లం వెల్లుల్లి తురుము, నిమ్మరసం, పెరుగు, గుడ్డసొన పసుపు, మిరియాలపొడి, ఉప్పు: బియ్యపినపండి అనీనన వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని చికెన్ ముక్కలకు పట్టించి కనీసం ఓ గంట సేపు నాననివ్వాలి. ○. బాణలిలో నూనె వేసి కాగాక, చికెన్ ముక్కల్ని వేయించి తీయాలి. తరవాత అందులోని నూనెని వంపేసి ఓ రెండు టేబుల్‌స్పూన్లు మాత్రం ఉంచి, జీలకర్ర, వెల్లుల్లి తురుము, సన్నగా తరిగిన పచ్చిమర్చి కరివేపాకు వేసి వేయించాలి. ఇప్పుడు కారం, పెరుగు కూడా వేసి కలిపి ఓ నిమిషం తరవాత వేయించిన చికెన్ ముక్కల్ని వేసి మీడియం వంట మీద ఓ రెండు నిమిషాలు ఉంచి తీయాలి. □

# ఆకుతో వైద్యం



పుదీనా ఆకులను మెత్తగా నూరి ప్రతీరోజు రాత్రిపూట ముఖానికి రాసి ప్రొద్దుటే గోరువెచ్చని నీటితో కడిగివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల మొటిమలు మచ్చలు తగ్గుతాయి. □

# హోరా హోరీ పోరులో దక్షిణాఫ్రికా హ్యాట్రిక్



## ఆఖరి బంతితో నేపాల్‌పై గెలుపు

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ లీగ్ మ్యాచ్‌లో నేపాల్ జట్టు దక్షిణాఫ్రికాకు చెమటలు పట్టించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ రేపి చివరకు ఒక్క పరుగు తేడాతో దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి పాలైంది. అయితే నువ్వా నేనా అన్నట్లుగా పటిష్ట ప్రొటీస్ జట్టుతో విజయం కోసం నేపాల్ జట్టు పోరాటంచేయడం క్రికెట్‌అభిమానుల మనసు గెలుచుకోవడం విశేషం. సెయింట్ విన్సెంట్ వేదికగా శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన నేపాల్ తొలుత బౌలింగ్ చేసింది. స్పిన్నర్ కుశాల్ భుర్తేల్ (4/19), పేసర్ దీపేంద్ర సింగ్ (3/21) సంచలన ప్రదర్శన కనపరిచారు. అద్భుత స్పెల్స్‌తో దక్షిణాఫ్రికాను 115 పరుగులకు కట్టడి చేశారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ రీజా హెండ్రిక్స్ 49 బంతుల్లో 43 పరులు, 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలవగా, ట్రిస్టన్ స్టబ్స్ 18 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా రాణించాడు. వీరితో పాటు, క్వింటెన్ డి కాక్ 11 బంతుల్లో 10 పరుగులు, అడెమ్ మక్రమ్ 22 బంతుల్లో 15 పరుగులు చేయగా, హెన్రిచ్ క్లాసిన్ 3 పరుగులు, డివిడ్ మిల్లర్ 7 పరుగులు చేయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన నేపాల్‌ను దక్షిణాఫ్రికా స్పిన్నరన తబ్రేజ్ షంసీ ఆదిలోనే దెబ్బకొట్టినా, ఓపెనర్ ఆసిఫ్ షేక్ 49 బంతుల్లో 42 పరుగులతో పట్టుదలగా నిలబడ్డాడు. అతడికి తోడుగా అనిల్ సా 27 పరుగులతో జట్టు స్కోర్‌ను పెంచాడు. అయితే మిగిలిన బ్యాటర్ల నుండి వీరికి సహకారం అంద లేదు.

కుశాల్ భుర్తేల్ 21 బంతుల్లో 13 పరుగులు, ధీపేంద్ర సింగ్ 11 బంతుల్లోన 6 పరుగులు, గుల్షన్ జా 6బంతుల్లో 6పరుగులు, సోంపెల్ కామి 4 బంతుల్లో 8 పరుగులకే పరిమితం కావడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి నేపాల్ 114పరుగులు మాత్రమే చేయగలిగి విజయా నికి ఒక్క పరుగుదూరంలో నిలిచిపోయింది. ఇక నేపాల్ టాపార్డర్‌ను కుప్పకూల్చిన తబ్రేజ్ షంసీ (4/19) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ ఒకవికెట్ తనఖాతాలో వేసుకున్నాడు.



## టి 20లో తొలిసారి న్యూజిలాండ్ గెలుపు

### 40 పరుగులకే ఉగాండా ఆలౌట్

**న్యూఢిల్లీ:** టి 20 వరల్డ్ కప్-2024, షెడ్యూల్ 9 టోర్నీలో ఎట్టకేలకు న్యూజిలాండ్ బోణీ కొట్టింది. ఉగండాను ఓడించి తొలి గెలుపు నమోదు చేసింది. టి20 హిస్టరీలోనే తొలి సారి కేవలం 40 పరుగులు చేసిన టీమ్‌గా ఉగండా నిలిచింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం టాస్ గెలిచిన న్యూజిలాండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. పేసర్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టీమ్ సౌతీ (3/4), ట్రెంట్ బౌల్డ్ (2/7), లాకీ ఫెర్గూసన్ (1/9), స్పిన్నర్లు మిచెల్ సాంట్నర్ (2/8), రచిన్ రవీంద్ర (2/9) ఆకాశమే హద్దుగా చెలరేగారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఉగండా ఇన్నింగ్‌లో టాప్ స్కోర్ 11గా నమోదైంది. ఉగండా జట్టులో కెన్నెత్ వైశ్వా 18 బంతుల్లో 11 పరుగులు, 2 ఫోర్లు కొట్టగా, రోనాక్ పటేల్ 20 బంతుల్లో కేవలం 2 పరుగులు, రియాజెత్ అలీ షా 13 బంతుల్లో 2 పరుగులు, బ్రియాన్ మాసాబ 20 బంతుల్లో 3 పరుగులు, ఫ్రెడ్ అచెలమ్ 13 బంతుల్లో 9 పరుగులు, కాస్మస్ క్యావుటా 6 బంతుల్లో 1 పరుగు చేసి స్కోరు పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారు. దీంతో ఉగండా 18.4 ఓవర్లలో కేవలం 40 పరుగులే చేసి ఆలౌట్ అయింది. ఇక అత్యంత స్వల్ప లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 5.2 ఓవర్లలో పని పూర్తి చేసింది. ఓపెనర్ ఫిన్ అలెన్ 17 బంతుల్లో కేవలం 9 పరుగులే చేసి అవుట్ అయ్యాడు.

మరో ఓపెనర్ డెవాన్ కాన్వే 15 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు చేయగా, రచిన్ రవీంద్ర 1 పరుగుతో కలిసి ఇరువురూ నాటౌట్‌తో అజేయంగా నిలిచి న్యూజిలాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. ఫలితంగా వికెట్ నష్టానికి 41 పరుగులు చేసిన న్యూజిలాండ్ వరల్డ్ కప్-2024లో పాయింట్ల ఖాతాను తెరచింది. తదుపరి ఈ నెల 17వ తేదీన పపువా న్యూగినియాతో న్యూజిలాండ్ జట్టు తలపడనుంది. కాగా ఈ మెగా టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, ఉగండా, పపువా న్యూగినియాతో కలిసి గ్రూప్ సిలో ఉన్న న్యూజిలాండ్ తొలి రెండు మ్యాచ్‌లలో పరాజయం పాలైంది. మొదట ఆఫ్ఘనిస్థాన్ చేతిలో 84 పరుగుల తేడాతో చిత్తుగా ఓడిన కేన్ విలియమ్సన్ నేతృత్వంలోని కివీస్ జట్టు, తదుపరి వెస్టిండీస్ చేతిలో 13 పరుగుల తేడాతోనూ పరాజయం పాలైంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌కు సూపర్-8 అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. ఇదే సమయంలో ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్ వరుస విజయాలతో రాణించి సూపర్-8కు బెర్తును ఖరారు చేసుకోవడంతో న్యూజిలాండ్ కథ ముగిసి పోయింది. ఈక్రమంలో మిగిలిన రెండునామమాత్రపు మ్యాచ్‌లో విజయం సాధించాలనే పట్టుదలగాఉన్న న్యూజిలాండ్ తాజాగా శనివారంనాటి మ్యాచ్‌లో పసికూన ఉగండాపై ప్రతాపం చూపించింది.

## న్యూజిలాండ్‌కు షాక్ ఇచ్చిన

# స్టార్ పేసర్ ట్రెంట్



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ స్టార్ పేసర్ ట్రెంట్ బోల్ట్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టి20 వరల్డ్ కప్ తన కెరీర్‌లో చివరిదని ప్రకటించాడు. ఉగండాపై అద్భుత బౌలింగ్‌తో ఆకట్టుకున్న ఈ లెఫ్టార్మ్ పేసర్ శని వారం జరిగిన మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన నిర్ణయాన్ని అధికారికంగా తెలియచేశాడు. ఈ వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌కు ఒక మ్యాచ్ మిగిలిఉంది. జూన్ 17న పపువా న్యూగునియాతో జరగనున్న ఈ మ్యాచ్‌లో బోల్ట్ ప్రపంచ కప్ కెరీర్‌లో చివరిదని స్పష్టం చేశాడు. కాగా వరల్డ్ కప్-2024లో కివీస్ జట్టు వరుసగా ఓడిపోతున్నా బోల్ట్ మాత్రం అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఉగండాపై శనివారం జరిగిన మ్యాచ్‌లోనూ తొలి ఓవర్లోనే 2 వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టు పతనాన్ని శాసించాడు. మొత్తం నాలుగు ఓవర్ల స్పెల్ వేసిన అతడు 7 పరుగులిచ్చి 2 వికెట్లు తీసుకున్నాడు. అంతకు ముందు వెస్టిండీస్‌పై జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లలో 16 పరుగులిచ్చి 3 వికెట్లు తీసుకున్నాడు. ఇక 2011లో బోల్ట్ న్యూజిలాండ్ తరఫున అరగేట్రం చేశాడు. దశాబ్ద కాలంగా కివీస్ జట్టులో కీలక బౌలర్‌గా రాణించాడు. కివీస్ తరఫున తొలిసారి 2014లో 34 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ వరల్డ్ కప్ ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటి వరకూ 5 టీ 20 వరల్డ్ కప్‌లో బోల్ట్ కివీస్ తరఫున ఆడాడు. తన కెరీర్‌లో 60 టి 20 మ్యాచ్‌ల్లో 81 వికెట్లు పడగొట్టాడు.

## ఆస్ట్రేలియా ఓపెన్‌లో ముగిసిన

# భారత్ షట్లర్ల పోరాటం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో ఇండియన్ షట్లర్ల పోరాటం ముగిసింది. సిడ్నీలో జరిగిన మెన్స్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ హెచ్‌ఎస్ ప్రణయ్ 19-21, 13-21తో రెండో సీడ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకా చేతిలో ఓడాడు. మరో మ్యాచ్‌లో సమీర్ వర్మ 12-21, 13-21తో చైనీస్ తైపీకి చెందిన లిన్ చున్ యి చేతిలో పరాజయం చెందాడు. ఇక విమెన్స్ సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 17-21, 12-21తో చైనీస్ తైపీకి చెందిన పాయ్ యు పో చేతిలో కంగుతిన్నది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమిత్-సిక్కిరెడ్డి 12-21, 14-21తో చైనాకు చెందిన జెన్ బాంగ్-వీ యా జిన్ చేతిలో ఓడారు.

## వాణిజ్యం సెంట్రల్ బ్యాంకుకు

# రూ.1.45 కోట్ల జరిమానా



**న్యూఢిల్లీ, జూన్ 15:** దేశంలోని బ్యాంకింగ్ సంస్థల పనితీరులోని లోపాలను రిజర్వ్ బ్యాంకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉంది. తదనుగుణంగా క్రమశిక్షణా చర్యల్లో భాగంగా తాజాగా సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సోనాలీ బ్యాంకులకు పెద్ద ఎదురు దెబ్బ తిన్నాయి. సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠిన చర్యలు తీసుకుంది. 'అప్పులు అండ్ అడ్వాన్సులు', 'కస్టమర్ ప్రొటెక్షన్'కు సంబంధించిన నిబంధనలు పాటించడంలో వైఫల్యం చెందినందుకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియాపై ఆర్‌బిఐ ఏకంగా రూ.1.45 కోట్లను జరిమానాగా విధించింది. చట్టపరమైన ఆర్‌బిఐ తనిఖీల్లో గుర్తించిన తప్పిదాలు నిజమేనిన రుజువయ్యాయి. ప్రభుత్వ రంగానికి చెందిన సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా సూచ నలను పాటించడంలో విఫల మైనందుకు దానిపై ఎందుకు జరిమానా విధించకూడదో వివ రించాలని కోరుతూ ఆర్‌బిఐ నోటీసు జారీచేసింది. బ్యాంకు ఇచ్చిన సమాధానాన్ని పరిశీ లించిన ఆర్‌బిఐ బ్యాంకుపై వచ్చిన ఆరోపణలు నిజమేనని తేల్చింది. ప్రభుత్వం నుంచి సబ్సిడీగా పొందిన మొత్తానికి బదులుగా బ్యాంకు ఒక కంపెనీకి వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాన్ని మంజూరు చేసింది. దీనితో పాటు, కొన్ని అనధికార ఎలక్ట్రానిక్ లావాదేవీల్లో బ్యాంకు ఖాతాదారుల ఖాతా ల్లోకి చేరిన మొత్తాన్ని నిర్ణీత గడువులోగా జమ చేయలేకపోయినట్లు సెంట్రల్ బ్యాంకు గుర్తిం చింది. మరో ప్రకటనలో కెవైసి ఆదేశాలు, 2016 తో సహా కొన్ని నిబంధ నలను పాటించనందుకు సోనాలి బ్యాంకు పిఎన్‌సిపై రూ.96.4 లక్షల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. రెండు కేసుల్లో విధించిన జరిమానాలు రెగ్యులేటరీ సమ్మతి లోపాలపై ఆధారపడి ఉన్నాయని, సంస్థలు తమ కస్టమర్లతో కుదుర్చుకున్నది ఏదైనా లావాదేవీ లేదా ఒప్పందం చెల్లుబాటుపై తీర్పు ఇవ్వడానికి ఉద్దేశించినవి కాదని రిజర్వ్ బ్యాంకు పేర్కొంది.

## సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 15:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవితవ బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదిం చింది. పాలసీని సరెండర్ చేయ డం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవ డం లేదా రద్దుచేయడం, సరెం డర్ చేసిన తర్వాత చెల్లించే సరెం డర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనా సరెండర్ చేయవచ్చు. రెండు సంవత్స రాల పూర్తి ప్రీమియంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుం డా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కిం చబడిన ఎస్ఎస్‌వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీ దారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు- భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై, ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరి గణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్ఎస్‌వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి.

## 'అప్పులు మేమే తీరుస్తాం':అంబుజా సిమెంట్స్

**ముంబై, జూన్ 15:** తెలుగురాష్ట్రాలకు చెందిన పెన్నా సిమెంట్‌కు ఉన్న రూ.3 వేల కోట్ల అప్పును తామే తీరుస్తా మని అదానీ గ్రూప్ ఆధ్వర్యంలోని అంబుజా సిమెంట్స్ తెలిపింది. ఇటీవల పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లతో కొనుగోలు చేయనున్నట్లు అంబుజా ప్రకటిం చింది. దాంతో కంపెనీ ఇతర సంస్థలకు బకాయిపడిన రుణాలను కూడా తీరుస్తామని అంబుజా సిమెంట్స్ హామీ ఇచ్చింది. పెన్నా సిమెంట్స్‌లోని 100 శాతం వాటా ను అదానీగ్రూప్‌లో భాగంగా ఉన్న అంబుజా సిమెంట్స్ రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఇటీ వల స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియ చేసింది. మరో3-4నెలల్లో ఈ డీల్ పూర్త వుతుందని, ఆ తర్వాత పెన్నాకు ఉన్న రుణాన్ని చెల్లించనున్నట్లు సంబం ధిత వర్గాలు తెలిపాయి. అంబుజా వద్ద ఇప్పటికే రూ.15,676 కోట్ల మిగులు నిల్వలున్నాయి. పెన్నా అప్పులను ఈ మిగులు నుంచి చెల్లించే అవకాశంఉందని మార్కెట్ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. పెన్నా రుణంపై వడ్డీ వ్యయాలను తగ్గించడంతో పాటు, క్రెడిట్ రేటింగ్‌ను 'బిబిబి' నుంచి 'ఎఎ'గా మార్చేందుకు ఇది సహాయపడు తుందని అంబుజా అంచనా వేస్తుంది. సిమెంట్‌తో పాటు క్లింకర్, గ్రైండింగ్, ప్యాకేజింగ్, విద్యుత్ రంగాల్లో అదానీ గ్రూప్ విస్తరించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్‌లో ఉన్న అయిదు సిమెంట్‌యూనిట్లతో కలిపి యేడాది కి 14 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.